అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :183 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 05 - జనవరి - 2026


## అమరావతి ల్యాండ్ పూలింగ్ రైతులకు మంత్రి నారాయణ భరోసా



రాజధాని పరిధిలోని గ్రామాల్లో రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్న మంత్రి నారాయణ

ల్యాండ్ పూలింగ్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వెల్లడి

ఐనవోలు గ్రామంలో గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్న మంత్రి నారాయణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీప గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. మిగతా..2లో

## లొంగిపోతున్న మావోయిస్టులు - కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందాలు



రాజిరెడ్డి లొంగుబాటుతో ఆనందంలో కుటుంబం

ఫలించిన చిన్న కుమారుడి కోసం తల్లి ఎదురుచూపులు

నిత్యావసరాలు వంటి సరైన సౌకర్యాలు లేకపోవడంతో లొంగిపోతున్న మావోయిస్టులు

ఢిల్లీ : తండ్రి చనిపోయినా పోలీసుల నిఘా వలన ఆఖరి చూపునకు కూడా నోచుకోలేకపోయాడు. కనీసం తను పోయేముందైనా చిన్న కుమారుడిని ఃఒక్కసారైనా చూస్తానాః అని బాధ పడిన ఆ తల్లి హృదయం ఇప్పటికి కుదుటపడింది. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి డీజీపీ ఎదుట లొంగిపోయిన సమాచారం తెలియడంతో కిష్టంపేటలోని మిగతా..2లో

## మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు




- ఒక్క మాటకే అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని వ్యాఖ్య
- హరీశ్ పార్టీలో సొంతంగా గ్రూపు తయారు చేస్తున్నారని ఆరోపణ
- కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శ
- కర్ణాటక ప్రాజెక్టులపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్

## మళ్లీ తెలంగాణ సెంటిమెంట్

# రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు

- తెలంగాణలో నీటి వాటాపై అధికార కాంగ్రెస్ , ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.
- ఈ రెండు పార్టీల ముఖ్య నేతల మధ్య విమర్శ, ప్రతి విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.
- అలాంటి వేళ.. బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతల వ్యవహారశైలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఎండగట్టారు.




హైదరాబాద్, జనవరి 04: ఆంధ్రప్రదేశ్ నీళ్ల దోపిడి చేస్తుందంటూ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ నీళ్ల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాతే తెలంగాణకు నీళ్లు వచ్చినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారంటూ వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం వల్లే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని ప్రచారం చేశారని బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం

## బచావో సంగ్రామ్‌కు


# 9 మందితో సమన్వయ కమిటీ..

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం చేపట్టిన బచావో సంగ్రామ్ణ కార్యక్రమం అమలును పర్యవేక్షించడం,
- మార్గనిర్దేశం చేయడం కోసం కాంగ్రెస్ అధిష్ఠానం సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది.




హైదరాబాద్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం చేపట్టిన బచావో సంగ్రామ్ణ కార్యక్రమం అమలును పర్యవేక్షించడం, మార్గనిర్దేశం చేయడం కోసం కాంగ్రెస్ అధిష్టానం 9 మందితో కూడిన సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీకి అజయ్ మాకెన్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. మిగతా..2లో

## సంక్రాంతి బంపర్ ఆఫర్- ప్రజల ఖాతాల్లో రూ.3000 జమ చేయనున్న ప్రభుత్వం




- పొంగల్ పండుగ సందర్భంగా ప్రజలకు కానుకగా ప్రకటించిన ముఖ్యమంత్రి స్టాలిన్
- జనవరి 8 నుంచి టోకెన్ల పంపిణీ!
- ప్రభుత్వం ప్రకటించిన ఈ కానుకతో దాదాపు 2.22 కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది.

## వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం

# ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు

- వెనెజువెలాలో నెలకొన్న పరిణామాలపై స్పందించిన భారత్
- నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగ శాఖ వెల్లడి



ఢిల్లీ : వెనెజువెలాలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత్ తెలిపింది. అమెరికా దాడులు, తదితర పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. వెనెజువెలా ప్రజల శ్రేయస్సు, భద్రతకు భారత్ తన మద్దతు కొనసాగిస్తుందని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. వెనిజువెలాలో ఇటీవల జరిగిన పరిణామాలు తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. పరిస్థితి ఎలా మారుతుందో మేం దగ్గరగా గమనిస్తున్నాం. వెనిజువెలా సంక్షభంలో భాగమైన అన్ని పక్షలు చర్చలు, దౌత్య మార్గాలను ఆశ్రయించాలి. వెనిజువెలా ప్రజల భద్రత, సంక్షమానికి భారత్ మద్దతు ఇస్తోంది. ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనేలా సమస్యలను సంభాషణల ద్వారా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అన్ని పక్షలను కోరుతున్నాంః అని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. కారకాస్?లోని భారత రాయబార కార్యాలయం ప్రవాస భారతీయులతో సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ శాఖ పేర్కొంది. సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు రాయబార కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపింది.

### అనవసర ప్రయాణాలు వద్దు

భారతీయులకు విదేశాంగ శాఖ హెచ్చరిక జారీ చేసింది. వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో, శనివారం కీలక సూచనలు జారీ చేసింది. మిగతా..2లో

## అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం!

# కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి ప్రియాంక గాంధీ సారథ్యం

- అసోం అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ సన్నద్ధం
- ప్రియాంక గాంధీ సారథ్యంలో అభ్యర్థుల ఎంపిక




ఢిల్లీ : అసోం అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటి నుంచే సన్నద్ధం అవుతోంది. తాజాగా అభ్యర్థుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ కమిటికీ కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీని ఛైంపర్సన్‌గా నియమించింది. ఈ ఏడాది ప్రథమార్ధంలో ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కోసం స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్? శనివారం రాత్రి ప్రకటించారు. అందులో భాగంగా అసోం, బంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి కోసం కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో కమిటీలో నలుగురు సభ్యులు చొప్పున ఉంటారని పేర్కొన్నారు. అందులో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అయిన ప్రియాంక గాంధీని అసోం కమిటీకి ఛైర్?పర్సన్?గా నియమించినట్లు పేర్కొన్నారు.

### గెలుపే లక్ష్యంగా!

కాగా, ఈసారి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో పొత్తు పెట్టుకొని అసోంలో బీజేపీ నుంచి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే చాలా పకడ్బందీగా స్క్రీనింగ్ కమిటీలో ప్రియాంక గాంధీతోపాటు, ఆమె సన్నిహితులైన లోక్ సభ ఎంపీలైన ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్? ఉలక, సిరివెల్ల ప్రసాద్‌లను సభ్యులుగా నియమించింది. కేరళ స్క్రీనింగ్ కమిటీకి కాంగ్రెస్ సీనియర్ నేత మధుసూదన్ మిస్త్రీని ఛైర్మన్?గా నియమించారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...

# మంత్రి నారా లోకేశ్ స్పందన




- భోగాపురం ఎయిర్‌పోర్టులో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్
- ఢిల్లీ నుంచి వచ్చిన విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అధికారులు
- రన్‌వే, సిగ్నలింగ్ వ్యవస్థలను పరీక్షించేందుకు ట్రయల్ రన్ నిర్వహణ
- 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్న మంత్రి లోకేశ్
- వచ్చే 4-5 నెలల్లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు

## నల్లమల సాగర్‌పై

# సుప్రీంకోర్టులో 5న విచారణ..



హైదరాబాద్: పోలవరం - నల్లమలసాగర్ లింక్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ముంబయిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. ఈ అంశాల్లో కేంద్ర జలసంఘం, కేంద్ర జలశక్తిశాఖ, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ప్రస్తావించింది.

## మత్తుపదార్థాలపై దండయాత్ర

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పోలీస్‌స్టేషన్ వద్ద కేంద్ర, రాష్ట్ర మంత్రులు డ్రగ్స్ వద్దు బ్రో ఫైలాన్ ఆవిష్కరణ

వైఎస్సార్?సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాలకు రాజధానిగా మార్చిందని ఆరోపించిన కేంద్ర మంత్రి



అమరావతి : డ్రగ్స్ వద్దు బ్రోః అంటూ 25 మంది పోలీసులు నాలుగు జిల్లాలు, 75 మండలాలు, 508 గ్రామాల్లో 51 రోజులపాటు 1,300 కి.మీ దూరం సాగించిన ఃఅభ్యుదయం సైకిల్ యాత్రః శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో శనివారం పూర్తయింది. ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, ఈగల్ టీం ఐజీ రవికృష్ణ, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్పీలు, వేల మంది విద్యార్థులు, పోలీసులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొని ఃడ్రగ్స్ వద్దు బ్రోః అని నినదించారు. ఃడ్రగ్స్ వద్దు బ్రోః: మొదట ఇచ్ఛాపురంలో పోలీస్‌స్టేషన్ వద్ద కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఃడ్రగ్స్ వద్దు బ్రోః పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి సాంస్కృతిక ప్రదర్శనలతో రాజావారి మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రితో పాటు ప్రముఖులు సైకిల్ తొక్కగా, హోంమంత్రి ద్విచక్ర వాహనం నడుపుతూ వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, నరసన్నపేట, పలాస ఎమ్మెల్యేలు ఎన్.ఈశ్వరరావు, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మత్తుపదార్థాలపై దండయాత్ర

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

అభ్యుదయం సైకిల్ యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్: ఉక్కు సంకల్పంతో పోలీసులు గంజాయి, ఇతర మత్తుపదార్థాలపై సాగిస్తున్న దండయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆయన సంకల్పానికి దీటుగా గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్?ను మార్చేందుకు పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాలకు రాజధానిగా మార్చిందన్నారు. దీనికి అప్పట్లో ఎంపీగా ఉన్న తను సిగ్గుపడేవాడినని తెలిపారు. మాదకద్రవ్యాల నుంచి బయటపడకపోతే ఏపీ కూడా పంజాబ్‌లా మారే ప్రమాదం ఉందని అందుకే ఈ మాదక ద్రవ్యాల సమస్యను గుర్తించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నామని కేంద్ర మంత్రి వివరించారు. ముగింపు కార్యక్రమంలో లక్ష 14 వేల మంది విద్యార్థులు 36 వేల మంది ప్రజలు భాగస్వాములయ్యారు. ఃమత్తు వీడండి - ప్రాణాలు కాపాడుకోండిః అంటూ ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలతో, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కూటమి ప్రభుత్వం డ్రగ్స్?పై ఉక్కు పాదం మోపుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్? మంచిగా ఉందని యువత అన్నారు. రాబోయే తరాల కోసమే పోలీసుల యాత్ర: గంజాయి, మాదకద్రవ్యాల మత్తులో పిల్లలు తల్లిదండ్రుల పట్ల క్రూరంగా ప్రవర్తిస్తుండటంతో రక్షణ కల్పించాలని వారు పోలీసులను ఆశ్రయిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పోలీసులు సామాజిక బాధ్యతతో పనిచేస్తున్నారని తెలిపారు. రాబోయే తరాల కోసం పోలీసులు సాగించిన సైకిల్‌యాత్ర విద్యార్థులు, యువతలో చైతన్యం నింపిందని తెలిపారు. ఇప్పటివరకు మాదకద్రవ్యాల కేసుల్లో 95 మందికి శిక్షలు పడ్డాయని, 53 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని హోంమంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పులి వేషగాళ్ల ఆటలు, కోలాటం, కోయనృత్యాలు, యముడు, హనుమంతుడి వేషధారణలు, వేదిక వద్ద విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. 30 మండలాలను కలుపుతూ సాగిన ఈ అభ్యుదయం సైకిల్? యాత్రకి విశేష స్పందన లభించింది. ఈ యాత్రలో పోలీసులతో పాటు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. డిసెంబరు 31న యాత్ర ముగించాల్సి ఉన్నా ప్రజల అభ్యర్థన మేరకు మరికొన్ని రోజులు పొడిగించారు. డ్రగ్స్?కు వ్యతిరేకంగా గతేడాది నవంబర్ 21న అనకాపల్లి జిల్లా పాయకరావు పేటలో అభ్యుదయం సైకిల్ యాత్ర ప్రారంభమైంది.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...

# మంత్రి నారా లోకేశ్ స్పందన

అమరావతి : ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు. విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బచావో సంగ్రామ్‌కు 9 మందితో సమన్వయ కమిటీ..

కమిటీ సభ్యులుగా జైరాం రమేశ్, సందీప్ దీక్షత్, డా. ఉదిత్ రాజ్, ప్రియాంక్ ఖర్గే, దీపికా పాండే సింగ్, డా. సునిల్ పాన్‌వార్, మణీష్ శర్మ ఉన్నారు.

### క్లైమాక్స్‌కు చేరిన ఫోన్ ట్యాపింగ్ కేసు

### కమిటీలో సీతక్కకు చోటు

అదేవిధంగా కమిటీలో అధిష్టానం తెలంగాణ మంత్రి డి. అనసూయ సీతక్కకు చోటు కల్పించారు. అలాగే, కాంగ్రెస్‌కు చెందిన అన్ని ఫ్రెంట్ ఆర్గనైజేషన్ల అధ్యక్షులు, ఏఐసీసీ ాదీజ, ాజ, మైనారిటీ, ఆదివాసీ కాంగ్రెస్ విభాగాలు, కిసాన్ కాంగ్రెస్ చైర్‌పర్సన్లు కూడా ఈ సమన్వయ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు.. అమలులో ఎదురవుతున్న సమస్యలు, హక్కుల పరిరక్షణకు దిశానిర్దేశం చేయడం, కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కమిటీ ముఖ్య లక్ష్యమని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మళ్లీ తెలంగాణ సెంటిమెంట్

# రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు

వ్యక్తం చేశారు. మీ పాలనలో అసలు ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. కృష్ణా జలాలపై సీఎం రేవంత్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ హయాంలో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్‌లు నిర్మాణం జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఇక సింగూరు, మంజీరా డ్యామ్‌లు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని వివరించారు. హైదరాబాద్ మహానగర ప్రజలకు సింగూరు, మంజీరా డ్యామ్‌ల ద్వారా తాగునీరు అందుతుందని జగ్గారెడ్డి తెలిపారు. సింగూరు, మంజీరా డ్యామ్ నీళ్లు తాగలేదని చెప్పగలరా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. 2014లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు పూర్తి చేయాలని.. నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కోరితే వారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. కృష్ణానదిపై పెండింగ్ ప్రాజెక్టులు నిర్మించాలని ఈ పదేళ్లలో మీకు గుర్తు రాలేదా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతల్లో ఒకరైన హరీశ్ రావును టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి బల్ల గుద్ది మరి ప్రశ్నించారు.

## మాజీ మంత్రి హరీశ్ రావుపై

# ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకున్నారు. వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు. ఛఆ అంశంపై వాకౌట్ చేసి, మళ్లీ సభకు రావొచ్చు కదా? బీఆర్ఎస్‌లో హరీశ్ ఓ గ్రూపును తయారు చేస్తున్నారు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని వదులుకోవడం సరైంది కాదుఛ అని ఆమె వ్యాఖ్యానించారు. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని, ఆయన నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేని సభలో కృష్ణా జలాలపై ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. గత ప్రభుత్వాన్ని నిందించడంపై ఉన్న శ్రద్ధ, కృష్ణా నీటి వాటాలపై చర్చ జరపడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక చేపడుతున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను రద్దు చేయాలని, ఆల్మట్టి డ్యాం ఎత్తు తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.

## అమరావతి ల్యాండ్ పూలింగ్

# రైతులకు మంత్రి నారాయణ భరోసా

రాజధాని పరిధిలోని గ్రామాల్లో సుమారు రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రాజధాని నిర్మాణంతో పాటు గ్రామాల అభివృద్ధికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలల్లోగా రాజధాని పరిధిలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ల్యాండ్ పూలింగ్ సమయంలో రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ తప్పకుండా నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రాజధాని గ్రామం ఐనవోలులో మంత్రి నారాయణ పర్యటించారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి గ్రామసభలో పాల్గొని గ్రామస్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల పురోగతిని గ్రామస్థులకు మంత్రి వివరించారు. గ్రామాల్లో ఉన్న ఇతర అవసరాలను కూడా అడిగి తెలుసుకుంటున్నామని, ప్రజలు కోరుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఒక్కో గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తున్నామనేది మంత్రి నారాయణ వివరించారు.

# వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం- ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు

మొదటి పేజి తరువాయి



వెనెజువెలాకు అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని భారతీయ పౌరులను కోరింది. అలాగే ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని సూచించింది. కారాకాస్‌లోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులో ఉండాలి తెలిపింది

### సహాయం కోసం సంప్రదించవలసిన వివరాలు :

### మదురో వెంటనే విడుదల చేయాలి : చైనా

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను వెంటనే విడుదల చేయాలని అమెరికాను చైనా కోరింది. వెనెజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రక్రియను ఆపాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అమెరికాకు బీజింగ్ సూచించింది. అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలు, ప్రాథమిక నిబంధనలను, ఐరాస చార్టర్ సూత్రాల్ని స్పష్టంగా ఉల్లంఘించడమేనని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. లాటిన్ అమెరికా, కరేబియన్ లలో శాంతి, భద్రతలకు ముప్పు కలిగించే అమెరికా ఆధిపత్య ప్రవర్తనను చైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని పేర్కొంది. అమెరికా నిర్ణయాన్ని ప్రమాదకర ఉదాహరణగా అభివర్ణించిన ఐరాస సోమవారం భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది. మదురోను బంధించిన అమెరికా ఇప్పటికే ఆయనను న్యూయార్క్?ను తరలించింది. న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి (డీఈఏ) మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లతో ఉన్న దృశ్యాలను అమెరికా విడుదల చేసింది. అందులో మదురోను ఇద్దరు అధికారులు డీఈఏ తరలిస్తున్నట్లుగా ఉంది. తర్వాత మదురోను న్యూయార్క్?లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీం కోర్టు ప్రకటించింది. ప్రభుత్వ పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్. ఆమె 1969లో వెనెజువెలా రాజధాని కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షురాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు. వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాల విధించిన వేళ దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా పేరు తెచ్చుకున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం! కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి ప్రియాంక గాంధీ సారథ్యం

మొదటి పేజి తరువాయి

ఈ కమిటీలో రాజ్యసభ ఎంపీలు సయ్యద్ నసీర్ హుస్సేన్, నీరజ్ డాంగి, అభిషేక్ దత సభ్యులుగా ఉన్నారు.తమిళనాడు, పుదుచ్చేరి కమిటీలకు ఛత్తీస్‌గఢ్ మాజీ ఉపముఖ్యమంత్రి టీఎస్ సింగ్ డియో ఛైర్మన్?గా ఉన్నారు. ఇందులో యశోమతి ఠాకూర్, జి.సి. చంద్రశేఖర్, అనిల్ కుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు.బంగాల్ అసెంబ్లీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీకి బి.కె. హరిప్రసాద్? నేతృత్వం వహిస్తారు. ఆ కమిటీలో మహమ్మద్ జావేద్, మమతా దేవి, బి.పి.సింగ్ లు సభ్యులుగా ఉన్నారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు/ ఇన్?ఛార్జ్?లు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్?పీ నాయకులు, ఏఐసీసీ కార్యదర్శులు పదవి రీత్యా తమ తమ రాష్ట్రాల స్క్రీనింగ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు.

### త్వరలోనే ఎన్నికలు

కేరళ, బంగాల్?, తమిళనాడు, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది నెలల్లో జరగనున్నాయి. అయితే 126 మంది సభ్యులున్న అసోం అసెంబ్లీకి ఈ ఏడాది మార్చి - ఏప్రిల్?లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

### చేతులు కలిపిన విపక్ష పార్టీలు

ప్రస్తుతం అసోంలో బీజేపీ అధికారంలో ఉంది. దాని నుంచి అధికారం చేజిక్కించుకోవడానికి, కాంగ్రెస్?, సీపీఐ(ఎం), రైజోర్ దళ్, అసోం జాతీయ పరిషత్ (ఏజేపీ), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, జాతీయ దళ్-అసోం (జేడీఏ), కర్బీ ఆంగ్లాంగ్‌కు చెందిన ఆల్? పార్టీ హిల్ లీడర్స్? కాన్ఫరెన్స్? (ఏపీహెచ్?ఎల్?సీ) పార్టీలు చేతులు కలిపాయి. ఆ పార్టీలన్నీ కలిసి ఒకే వేదిక నుంచి అసోం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాయి. అసోం అసెంబ్లీలో మొత్తం 126 స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం బీజేపీకి 64 మంది సభ్యులు ఉండగా, దాని మిత్రపక్షలపై ఏజీపీకి 9, యూపీపీఎల్?కు 7, బీపీఎఫ్?కు 3 సభ్యులు ఉన్నారు. ఇక, విపక్ష శిబిరంలో కాంగ్రెస్?కు 26, ఏఐయూడీఎఫ్?కు 15, సీపీఐ(ఎం)కు 1 ఎమ్మెల్యే ఉన్నారు. వీరితోపాటు ఒక స్వతంత్ర శాసన సభ్యుడు కూడా అసోం అసెంబ్లీలో ఉన్నాడు. తమిళనాడులో ప్రస్తుతం స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే అధికారంలో ఉంది. అక్కడ పాగా వేయడానికి ఓ పక్క బీజేపీ గట్టి ప్రయత్నాలే చేస్తోంది. అయితే ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధినేత అయిన విజయ్ మాత్రం, కాంగ్రెస్?తో పొత్తుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే కాంగ్రెస్‌కు అది చాలా ప్లస్ పాయింట్ అయ్యే అవకాశం ఉంది. కేరళలో పినరయి విజయన్? నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది. అయితే ఇటీవల జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్స్?లో బీజేపీ కీలక స్థానాల్లో విజయం సాధించి, మంచి ఊపుమీద ఉంది. అందువల్ల కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఇప్పటి నుంచే రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం



సన్నద్ధం అవుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరిలో ఎన్.రంగస్వామికి చెందిన ఎన్ఆర్ కాంగ్రెస్?, బీజేపీల సంకీర్ణ ప్రభుత్వం ఉంది. అయితే డీఎంకే, కాంగ్రెస్?ల కూటమి ఇక్కడ చాలా బలమైన ప్రతిపక్షంగా ఉంది. అందుకే ఈసారి అధికారం చేజిక్కించుకోవాలని ముందు నుంచే వ్యూహాలు రచిస్తోంది. బంగాల్?లో ప్రస్తుతం మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్? పార్టీ అధికారంలో ఉంది. బీజేపీ ఇక్కడ చాలా బలంగా ప్రజల్లో దూసుకుపోతోంది. మరి కాంగ్రెస్ అక్కడ తన ప్రభావం చూపగలుగుతుందో, లేదో చూడాలి.

# సంక్రాంతి బంఫర్ ఆఫర్- ప్రజల ఖాతాల్లో రూ.3000 జమ చేయనున్న ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: పొంగల్ కానుకగా తమిళనాడు ప్రభుత్వం బంఫర్? ఆఫర్?ను ప్రకటించింది. రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.3000 నగదు జమచేయనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వం ప్రకటించిన ఈ కానుకతో దాదాపు 2.22 కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. సాధారణంగా తమిళనాడులో ప్రతి సంవత్సరం పొంగల్ పండగ సందర్భంగా ఆడవాళ్లకు చీరలు, మగవారికి దోవతులు, రూ.2000 నుంచి రూ.2500 వరకు నగదు అందిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కొన్ని సంవత్సరాల నుంచి అందించడం లేదు.

ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకోవాలి: సీఎం

తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, అక్కడి ప్రభుత్వం ప్రజలకు పొంగల్? కానుకతో పాటు నగదు కూడా అందించనుందని ఇదివరకు ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వం ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకోవాలని తమిళనాడు ప్రభత్వం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అయితే శ్రీలంక తమిళ పునరావాస శిబిరాల్లో నివసిస్తున్న కుటుంబాలకు కూడా ఈ ప్యాకేజీ వర్తించనుంది. దీని ద్వారా కిలో బియ్యం, కిలో చక్కెర, చెరకు గడలను ప్రభుత్వం అందించనుంది.

### జనవరి 8 నుంచి టోకెన్ల పంపిణీ

కాగా, పొంగల్? కానుకగా ప్రజలకు అందించే చీరలు, దోవతీలు అన్ని జిల్లాలకు ఇప్పటికే చేరుకున్నాయి. పొంగల్?కు ముందే రేషన్? షాపుల ద్వారా ప్రజలకు వీటిని అందజేయాలని ముఖ్యమంత్రి




అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన టోకెన్లు జనవరి 8వ తేదీ నుంచి అందించనున్నట్లు సమాచారం. అయితే ఈ పథకం కోసం తమిళనాడు ప్రభుత్వం రూ.6936కోట్ల నిధులను కేటాయించింది.

### ప్రజలకు ఈ కానుకలు సరిపోవు!

మరోవైపు తమిళనాడు ప్రభుత్వం సంక్రాంతి కానుకను ప్రకటించడంపై బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందర?రాజన్ స్పందించారు. ఃడీఎంకే రూ.3000 ప్రకటించింది. త్వరలో ఎన్నికలు జరగనుండగా ఇంకా ఎక్కువ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. అయితే ప్రజల చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారి ఇవి సరిపోవుః అని పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం

మరోవైపు తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), టీవీకే పార్టీల మధ్య గట్టిపోటీ ఉండనుంది. డీఎంకే కూటమిని వీడి టీవీకే కూటమిలో భాగస్వామ్యం వహించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అది కాంగ్రెస్‌లో అంతర్యుద్ధానికి దారి తీసింది. టీవీకేతో కూటమి ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందంటూ జరుగుతున్న ప్రచారానికి ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్, డేటా అనలిటిక్స్ ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి ఆజ్యం పోశారు. ఈ వ్యవహారం రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్యుద్ధానికి దారి తీసింది. టీవీకే కూటమిలో భాగస్వామ్యం వహించడానికే కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు మొగ్గు చూపుతున్నారని, ఇందుకోసం రాష్ట్ర నిర్వాహకులు, జిల్లా అధ్యక్షుల మద్దతు కూడగట్టడం కోసం ప్రయత్నిస్తున్నారని సమాచారం. వారి సూచనల మేరకే విజయ్‌ను ప్రవీణ్ చక్రవర్తి రహస్యంగా కలిసినట్లు సమాచారం. మరోవైపు, కొత్త పార్టీని నమ్ముకుని రాష్ట్రంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఘనచరిత్ర కలిగిన డీఎంకే మైత్రిని వదులుకోవడం సరికాదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం, టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై గట్టిగా తమ అభిప్రాయాన్ని వినిపిస్తున్నారని తెలిసింది. విజయ్ ప్రభంజనం ఉండటంతో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి గెలుపు అనుమానమేనని, అలాంటప్పుడు అదే కూటమిలో కొనసాగితే నష్టం తప్పదని, విజయ్‌తో పొత్తు పెట్టుకుంటే అత్యధిక సీట్లు పొందవచ్చని, అధికారంలో భాగస్వామ్యం కూడా దక్కుతుందని రాహుల్ వర్గం అభిప్రాయపడుతోందని సమాచారం.

# లొంగిపోతున్న మావోయిస్టులు - కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందాలు

మొదటి పేజి తరువాయి

ఆయన కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొంది. కరీంనగర్ జిల్లాలోని కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కంకణాల బాల్‌రెడ్డి, వీరమ్మ దంపతుల చివరి సంతానం రాజిరెడ్డికి ముగ్గురు అన్నలు, ఇద్దరు అక్కలున్నారు. వీరిలో పెద్దన్న మల్లారెడ్డి చనిపోగా, మరో ఇద్దరు సోదరులు గ్రామంలో వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. తల్లి వీరమ్మ ప్రస్తుతం కుమారులు, కూతుళ్ల వద్ద ఉంటుంది. కాల్వశ్రీరాంపూర్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రాజిరెడ్డి 1985లో పదో తరగతి పూర్తి చేశారు.

### పార్టీతో ప్రయాణం ఇలా :

పీపుల్స్‌వార్ సిద్ధాంతాలు, జననాట్య మండలి పాటలకు ఆకర్షితుడైన రాజిరెడ్డి 1992 నుంచి 1994 వరకు మిలిటెంట్‌గా పని చేశారు. పోలీసుల నిర్బంధం పెరగడంతో 1995లో పూర్తి స్థాయిలో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 1996 నుంచి 2001 వరకు పెద్దపల్లి, జమ్మికుంట, కాల్వశ్రీరాంపూర్ ఏరియా కమిటీ సభ్యుడిగా పని చేశారు. 2002-03 వరకు పెద్దపల్లి ఏరియా కార్యదర్శిగా 2004-06 వరకు మంథని ఏరియా కార్యదర్శిగా పని చేశారు. 2006లో జిల్లా కమిటీ సభ్యుడిగా కొనసాగుతూనే ఏటూరునాగారం, మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా వ్యవహరించారు. 2021 నుంచి జేఎంఎండబ్ల్యూపీ (జయశంకర్, మహబూబాబాద్, ములుగు, వరంగల్, పెద్దపల్లి) ఏరియా కమిటీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. విశాఖపట్నం జిల్లా అరిలోవా ప్రాంతానికి చెందిన అద్లూరి ఈశ్వరి అలియాస్ రాంకోను వివాహం చేసుకున్నారు. ఛసాంకేతిక పరిజ్ఞానం వినియోగం భారీగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు పోరాటం చేయడం అసాధ్యం. లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం మంచి పునరావాసం కల్పిస్తోంది. అనారోగ్యం కారణంగా నేను లొంగిపోయా. మిగతా వారూ లొంగిపోయి ఎవరి బతుకు వారు బతకాలిఛ - రాజిరెడ్డి, మావోయిస్ట్? మిగిలింది ఒక్కరే : మావోయిస్టు పార్టీలో పేరొందిన నేతలు లొంగిపోవడం, మరికొందరు ఎన్‌కౌంటర్‌లలో మృత్యువాత పడటంతో ఇన్నాళ్లు పెద్దపల్లి జిల్లా నుంచి ఇద్దరే మిగిలారు. అందులో తాజాగా కంకణాల రాజిరెడ్డి లొంగుబాటుతో మంథని మండలం శాస్త్రులపల్లికి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు మల్ల రాజిరెడ్డి మాత్రమే ఉన్నారు. రాజిరెడ్డి తల్లి, వీరమ్మ మాట్లాడుతూ, ఛనేను వృద్ధాప్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాను. ఇన్నాళ్లు బతికున్న నాకు చిన్న కుమారుడిని చూడనుండటం ఆనందంగా ఉంది.ఛ అని అన్నారు. ఇకపై కుటుంబంతో హాయిగా : మావోయిస్ట్?లు అంతా ఇలా లొంగిపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషిస్తున్నారు. ఉద్యమ బాట పట్టిన తమ పిల్లలు ఇన్నాళ్లకు జనజీవన స్రవంతిలో కలిసినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఇప్పటి వరకు లొంగిపోయిన మావోయిస్టులకు కొత్త జీవితం ప్రారంభించేందుకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది. అంతేకాకుండా కొంత డబ్బు ఇచ్చి వారి మనుగడకు సాయపడుతుంది.



అందుకే లొంగిపోతున్నారు : ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పోలీసుల అమరవీరుల దినోత్సవం రోజున ఇచ్చిన పిలుపు మేరకు వీళ్లంతా వచ్చి లొంగిపోయారు. 2025 నుంచి ఇప్పటి వరకు 509 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోవడానికి ప్రధాన కారణం 2026 మార్చి 31 వరకు కొత్త ప్రాంతాలకు వెళ్లాలని మావోయిస్టు పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయి. తెలియని ప్రాంతాలకు వెళ్లడం, నిత్యావసర వస్తువులు సరైన సమయంలో అందకపోవడం, కీలక నాయకులే లొంగిపోతున్న నేపథ్యంలో కిందిస్థాయి మావోయిస్టులు లొంగిపోయేందుకు ముందుకు వచ్చారు.

# కాంగ్రెస్ నాయకులకు తీపి కబురు.. జనవరి 15 లోపు అధ్యక్షుల నియామకం

కాంగ్రెస్?లో పార్టీ పదవుల విషయంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీపి కబురు చెప్పారు. 4 రోజుల్లో డీసీసీ (ఐజజ) కార్యవర్గ కూర్పుపై నివేదిక ఇవ్వాలని టీపీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించారు. ఈనెల 15వ తేదీలోపు మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలు అవ్వాలన్నారు. ఇవాళ డీసీసీ, టీపీసీసీ ఉపాధ్యక్షులతో జూమ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్ష నటరాజన్ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యవర్గం కూర్పువిషయంలో మహేశ్ కుమార్ గౌడ్ కీలక ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఈ నెల 8వ తేదీన గాంధీ భవన్ లో టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడంపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

### డిండి ప్రాజెక్టుకు నీళ్లు తరలించే ప్రతిపాదన

### సరికాదు.. ఎంపీ డీకే అరుణ

### పదవులు ఎవరికి దక్కేనో?:

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యవర్గం కోసం అధికార పార్టీలో కసరత్తు మొదలైంది. ఇటీవల పార్టీ జిల్లా అధ్యక్షులను అధిష్టానం ప్రకటించినా కార్యవర్గం ఏర్పాటు చేయలేదు. ఈ నేపథ్యంలో డీసీసీ కార్యవర్గం కూర్పులో తమకు అవకాశాలు దక్కుతాయని ఆశిస్తున్న వారు పార్టీ నిర్ణయంపై ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అయితే కాంగ్రెస్ జిల్లా కార్యవర్గం ఏర్పాటు విషయంలో గతంలోనే టీపీసీసీ మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. వీటికి అనుగుణంగా మీనాక్ష నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పార్టీ నేతలు జిల్లాల్లో పర్యటించి ఆశావహుల నుంచి దరఖాస్తులు సైతం స్వీకరించారు. దీంతో జనవరి 1 తర్వాత ఎప్పుడైనా జాబితా వెలువడవచ్చని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో మరో నాలుగు రోజుల్లో డీసీసీ కార్యవర్గం కూర్పుపై నివేదిక ఇవ్వాలని మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించడంతో పార్టీ పదవులు ఎవరికి దక్కబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

## 5న యస్ఐ,కానిస్టేబుల్ పై ఉచిత అవగాహనా సదస్సు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణ కేంద్రం లోని గురు రాఘవేంద్ర స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం డిసెంబర్ 5న 9: 30న ఉచిత అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ కోటయ్య తెలిపారు. ఈ ఉచిత సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని అగ్రశ్రేణి అధ్యాపకులైన సయ్యద్ వహీద్ (రీజనింగ్), గోపి సార్ (అర్థమాటిక్) లింగస్వామి (తెలంగాణ ఉద్యమం) సుధాకర్ (జియోగ్రఫీ) తదితర అంశాలపై అవగాహనా కల్పిస్తారని తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న ఉచిత అవగాహనా సదస్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9849773134,7989630081 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.


## వికారాబాద్‌లో ఘనంగా లూయి బ్రెయిన్ జయంతి వేడుకలు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయి బ్రెయిన్ అని, ఆయన అందించిన బ్రెయిలీ లిపి ప్రపంచవ్యాప్తంగా అంధులకు విద్యా ప్రదాతగా నిలిచిందని వి హెచ్ పి ఎస్ (వికలాంగుల హక్కుల పోరాట సమితి) వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్ కొనియాడారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో లూయి బ్రెయిన్ పుట్టినరోజు వేడుకలను శ్యామ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయి బ్రెయిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్నతనంలోనే చూపు కోల్పోయినా అధైర్యపడకుండా, తనలాంటి వారి కోసం లూయి బ్రెయిన్ కనిపెట్టిన ఆరు చుక్కల ః బ్రెయిలీః లిపి అంధుల పాలిట వరమని అన్నారు. వికలాంగుల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షమం కోసం వి హెచ్ పి ఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. జిల్లాలోని వికలాంగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన పెన్షన్లు, ఇతర రాయితీలు సకాలంలో అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ ప్రతినిధులు, వికలాంగుల సంఘం నాయకులు పాల్గొని, లూయి బ్రెయిన్ సేవలను స్మరించుకున్నారు.

## ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

**అక్షర విజేత ఖమ్మం:** ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 4న జరుపుకుంటారు లిపిని కనుగొన్న లూయిస్ బ్రెయిలీ పుట్టినరోజును పురస్కరించుకొని అందులో మరియు దృష్టిలోపం ఉన్నవారికి విద్యా సమాచారా సాధనంగా బ్రెయిలీ ప్రాముఖ్యతను తెలియజేయడమే ఈరోజు ముఖ్య ఉద్దేశం అని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళిత రత్న తెలంగాణ మాదిగ కులదండోరా రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ లొ 2018లొ దీనిని ప్రకటించగా 2019 నుండి మొదటిసారిగాజరుపుకుంటున్నారులూయిస్ బ్రెయిలీ చిన్నతనంలో చూపు కోల్పోవడంతో 1 నుండి 6 అంకెల గణితాన్ని స్పర్శతో కనుగొనిచదవడం చేతి వేళ్ల స్పర్శతో రాయడం వంటి విద్యను ఫ్రాన్స్ కు చెందిన లూయిస్ బ్రెయిలీ 1824లో విప్లవాత్మకమైన వ్యవస్థను కనుగొన్నాడు.




## పరకాలలో రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు..!



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణంలోని మయూరి గార్డెన్లో ఆదివారం రోజు క్రియేటివ్ కరాటే డో వారి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభించారు. ఈ 34వ వార్షికోత్సవ కార్యక్రమానికి సోదా రామకృష్ణ విచ్చేసి ప్రారంభోత్సవం చేసి బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, డాక్టర్ అభిరామ్, సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ,మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ బండి సదానందం గౌడ్,మార్క రఘుపతి గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఆర్ సి చైర్మన్ పాపయ్య, మాస్టర్ మాడ సంపత్, కరాటే మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు



**అక్షర విజేత కృష్ణ :** మక్తల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు ఈరోజు మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు నరేష్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పేదలకు మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు









రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఆర్థిక ఇబ్బందులు ఉన్న అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తున్నాం.

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.

**అక్షర విజేత ఖమ్మం:** పేదలకు మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గత రెండు సంవత్సరాలలో 56 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి టెంపుల్ సిటీలో 33 లక్షల 90 వేల రూపాయలతో, చిన్న తండాలో 20 లక్షల 33 వేల రూపాయలతో, సూర్యనగర్ లో 24 లక్షల 87 వేల రూపాయలతో, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో 24 లక్షల 87 వేల రూపాయిలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

**ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

ఏదులాపురం పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాల కాలంలో 14 కోట్ల రూపాయలతో వివిధ మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన, సంక్షమ కార్యక్రమాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పెద్దతండాలో నూతనంగా నివాసం ఉంటున్న ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని, ఇండ్లపై నుంచి విద్యుత్ తీగల తరలింపు పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఏదులాపురం పాత గ్రామ పంచాయతీలో అభివృద్ధి కోసం 56 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో గతంలో వచ్చిన వరదలు దృష్ట్యా ప్రభుత్వం నష్టపోయిన కుటుంబాలకు కొంత సహాయం చేశామని భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 580 కోట్ల రూపాయలతో మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన రాబోయే వర్షాకాలం నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం రాబోయే 10 రోజులలో కాలనీలో అవసరమైన మరమ్మత్తు పనులు కూడా చేపడతామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పేదల గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, గురుకులాల్లో విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కమీషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని, సీసీ రోడ్లు, డ్రైయిన్ ప్రతి వార్డులో కల్పించేందుకు చర్యలు చేపడుతూ పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుర్రాలపాడు తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు నునావత్ భారతి నిర్మించుకున్న ఇంటి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి డబ్బులు జమ అయినది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరుచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కమిటీల అబ్జర్వర్ గాలి అనిల్ కుమార్ కు ఘన స్వాగతం







**అక్షర విజేత :** జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం : ఖమ్మం జిల్లా కమిటీల అబ్జర్వర్ గాలి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ కు విచ్చేసిన సందర్భంగా వారికి సాదర స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావులు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు విచ్చేసిన అబ్జర్వర్ గాలి అనిల్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరి లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈనెల 08 వ తేదీన గాంధీ భవన్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఉన్నదని ఈలోపు జిల్లా లోని మంత్రి ను,శాసనసభ సభ్యులను సంప్రదించి జిల్లా కమిటీ కాపీని టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి అందజేయాలని, అదే మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మండల, డివిజన్ కమిటీలను తయారు చేసి ఈనెల 15 వరకు అందజేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి ని కోరారు. అదే రానున్న రోజుల్లో అన్ని కమిటీలతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, చోటా బాబా,మూడుముంతల గంగరాజు యాదవ్,ముళ్ళపూడి సీతారాములు, బాలాజి నాయక్,బోజెడ్ల సతీష్, గజ్జి సూర్యనారాయణ, గంగాధర్,మహమూద్, వసీం, ఫరీద్ ఖాద్రి, మద్దినేని రమేష్, ఏపూరి మల్లిఖార్జునరావు, నల్లమోతు లక్ష్మయ్య, లింగాల రవికుమార్, అల్లె సాయి కుమార్,యశ్వంత్,మెరుగు రత్నరాజు, బచ్చలికూర నాగరాజు, ఖైజర్, కావేటి నారాయణ,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కాసిని శ్రీనివాస్, వేల్పుల మురలి,చల్లా ప్రతిభారెడ్డి,అన్నపూర్ణ, లక్ష్మ, సుకన్య,రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవ జీపు జాత



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన భగత్ సింగ్ విగ్రహానికి కామ్రేడ్ రామడుగు లక్ష్మణ్ మేకల దాసు పూలమాలలు వేసి నివాళులర్పించినారు, కామ్రేడ్ గుండ మల్లేష్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళు లర్పించినారు కలవేనా శంకర్ మాట్లాడుతూ 2014 ప్రతి కుటుంబానికి 15 లక్షల ఇస్తామని రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజాకర్షిత నినాదాలతో అధికారంలోకి వచ్చి స్వలాభాలకోసమై మైనింగ్ మాఫియా కోసమై అడవులను తెగ నరుకుతూ ప్రభుత్వ రంగ సంస్థలను బ్యాంకులు, టెలికాం, గనులను చివరకు రక్షణ రంగా పరిశ్రమలను సైతం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చినారు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం యొక్క పేరును మార్చుతూ జి రాంజీ ఉపాధి హామీ పథకం గా పేరు మార్చి దేశ స్వాతంత్రోద్యమంలో ముఖ్య భూమిక పోషించినటువంటి మహాత్మా గాంధీ అవమానపరుస్తూ స్వాతంత్రోద్యమంలో ఎటువంటి పాత్ర పోషించినటువంటి బిజెపి ఈరోజు దేశభక్తి కోసం మాట్లాడటం సోషనీయంగా ఉంది అని వారన్నారు, మిట్టపల్లి వెంకట స్వామి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికై నిజాం ను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాల విముక్తి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది ఆనాటి సాయుధ పోరాటమే తనకే ఉద్యమాలకు నెలవయ్యింది అనేకమంది వీరులకు జన్మనిచ్చింది ఆస్ఫూర్తితోనే నేటికీ తెలంగాణ అంటే పోరాటగడ్డగా బాసిల్లుతున్నదని వీరోచిత పోరాటాలు చేసింది సిపిఐ ఫలితంగా పాలకులు భూసంస్కరణ చట్టం గరీబి హటావో బ్యాంకుల జాతీకరణ లాంటి అనేక సంస్కరణలను చేయాల్సి వచ్చింది అని వారన్నారు వారిరువురూ మాట్లాడుతూ, మూడవ తారీకు తాండూరు నుండి ప్రారంభమైన జాతకు జిల్లా పార్టీ కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ నాయకత్వం వహిస్తూ ఈరోజు బెల్లంపల్లి పట్టణంలో జాతను నిర్వహిస్తూ 9వ తారీకు లోపు జిల్లా వ్యాప్తంగా జాతాను నిర్వహించి పదో తారీకు రోజున రామకృష్ణాపూర్ లో సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ జనవరి 18న సిపిఐ శత జయంతి ఉత్సవాల బహిరంగ సభ ఖమ్మంలో జరుగుతుందని అశేష ప్రజానీకం కమ్యూనిస్టు కార్యకర్తలు ఉద్యమ పార్టీల సానుభూతిపరులు కార్మికులు కర్షకులు సంఘటిత అసంగటిత కార్మికులు అందరూ పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరినారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లంపూర్ణిమ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాపు, తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర మాణిక్యం,డిఆర్ శ్రీధర్, కొంకుల రాజేష్,రత్నం రాజం బొల్లం సోని,బియ్యాల ఉపేందర్, మంతెన రమేష్,పార్టీ నాయకులు కంబాల చందు,బండారి శంకర్, రత్నం ఐలయ్య,బొంకురి రామచందర్,ఇనుముల రాయమల్లు గుండా శంకర్, పాఠకుల సౌజన్య, నస్పూరి తిరుమలేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్త్రీ విద్య ద్వారానే సమాజంలో మార్పు

గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్



**అక్షరవిజేత మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షమ శాఖ బాలికల వసతి గృహంలో హెచ్ డబ్ల్యు ఓ సుజాత అధ్యక్షతన మహిళ చైతన్య మూర్తి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో అనేక సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా విద్యకు దూరంగా అణిచివేతకు దూరంగా ఉన్న మహిళల కోసం విద్యనందించిన దీరవనిత భారతదేశంలో మొట్టమొదటి మహిళా టీచర్గా ఉంటూ మహిళ హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం కృషిచేసిన త్యాగశీలి సావిత్రిబాయి పూలే. రాజ్యాంగంలో మహిళలకు అట్టడుగు వర్గాలకు పీడత శ్రామిక వర్గాలకు హక్కులు కాపాడుకోవడం కోసం విద్య ద్వారానే మార్పు వస్తుందని సమాజంలో మహిళా విలువల కోసం పోరాటానికి సిద్ధం కావాలని గుగులోత్ కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్డబ్ల్యూ శివప్రసాద్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దొడ్డెల రామ్మూర్తి కళాశాల వసతిగృహ బాలికలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## నూతన సంవత్సరం సందర్భంగా కార్పొరేటర్ కు సన్మానం, క్యాలెండర్ ఆవిష్కరణ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని ఎల్బీనగర్ నూతన కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీకి బస్సు సౌకర్యం, సానిటేషన్ మెరుగుదల, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, కొత్త పోల్స్, సీసీ కెమెరాల అవసరం వంటి అంశాలను వారు వివరించారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, స్ట్రీట్ లైట్స్, పోలీస్ పెట్రోలింగ్, సానిటేషన్, అవసరమైన పోల్స్ వంటి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ జనరల్ సెక్రెటరీ హరినాథ్, మహిళా అధ్యక్షరాలు లలిత గౌడ్, కాలనీ అధ్యక్షులు లూయిస్, వైస్ ప్రెసిడెంట్ నిరంజన్, సెక్రటరీ సింహం అన్న, సురేష్, బాలకృష్ణ, వేణు, శంకర్, వినయ్, రామేశ్వర్, దేవి, శేఖర్ గుప్తా, భాస్కర్ మహేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మం నుంచే పెన్షనర్ల సమర శంఖం



## పోరాటం లేకుండా సమస్యలు పరిష్కారం కావు

## పెన్షనర్ల సంఘం జాతీయ కార్యదర్శి సుధాకర్

## పెన్షనర్ల డైరీ, క్యాలెండర్ విడుదల.

**అక్షర విజేత ఖమ్మం:** పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం నుంచే సమర శంఖం పూరించాలని ఆలిండియా స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. సుధాకర్ పిలుపునిచ్చారు. పోరాటం లేకుండా ఎక్కడ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ప్రభుత్వాల వైఖరి మారాలంటే పోరాటమే శరణ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సదస్సు ఆదివారం స్థానిక టిఎన్జీవో ఫంక్షన్ హాల్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో సుధాకర్ మాట్లాడుతూ పాలక వర్గాలు పెన్షనర్ల పై పెట్టే ఖర్చు ను వృధా ఖర్చుగా భావిస్తున్నాయని ఈ క్రమంలోనే ఓపిఎస్ ను రద్దు చేశారని ఆయన తెలిపారు. 2014లో రాంలీలా మైదానంలో 10 లక్షల మందితో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆ తర్వాత సుప్రీం కోర్టు కూడా పెన్షన్ భిక్ష కాదని ఉద్యోగుల హక్కు అని తీర్పునిచ్చిన సంగతి ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పెన్షన్ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని పెరుగుదల ఉండదని ఆఖరి 12 నెలల వేతనంలో సగం మాత్రమే ఇస్తారని ఆయన తెలిపారు. పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం వచ్చిందని రూల్స్ను మార్చారని 2026 జనవరి ఒకటి నుంచి ఎనిమిదవ వేతన కమిటీ సిఫారసులను అమలు చేసే అధికారం కేంద్రం తన చేతుల్లోకి తీసుకుందని సుధాకర్ తెలిపారు. కంట్రోల్ పే కమిషనన్ను అనుసరించి 15 రాష్ట్రాలు పే రివిజన్ను



అమలు చేస్తున్నాయని దక్షణాది రాష్ట్రాలలో సొంత పిఆర్సి ఉన్నాయని అయినా కేంద్రం మనకు నష్టం చేసే విధంగా నియమాలను రూపొందిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎదుగుదల లేని పిఆర్సి, డిఏలు రాకుండా ఇలాగే కొనసాగిద్దామా అని ఆయన పెన్షనర్లను ప్రశ్నించారు. మార్చి 25ను విద్రోహ దినంగా పెన్షనర్లు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో హెల్ప్ స్కిమ్ రూ.36వేల వరకే పరిమితమైందని పశ్చిమబెంగాల్ లో డిఏలు కోర్టు ద్వారా పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షనర్లకు మద్దతు ఉందని చెప్పిన ప్రభుత్వాలు ఆ తర్వాత సమస్యలను పరిష్కరించ లేదని ఆయన అన్నారు. జేఏసి నాయకత్వంపై ఉద్యమ బాధ్యత ఉందని రాజస్థాన్, ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రాలు పాత పెన్షన్ స్కీమును పునరుద్దరించాయని ఈ రాష్ట్రంలో కూడా ఓపిఎస్ అమలయ్యేవిధంగా పోరాటం కొనసాగించాలన్నారు. సభలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అర్విణిరాజేంద్రబాబు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తమిళ నాడులో పాత పెన్షన్ స్కీమును అమలు చేస్తున్నట్లే తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో అనేక ఉద్యమాలు పురుడుపోసుకున్నాయని పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఖమ్మం వేదికగా ఉద్యమం ఉదృతం చేయాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఐక్య కార్యాచరణకు తమ సంఘం సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన తెలిపారు. ఈ సభలోజాతీయ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జయభారతి,





తెలంగాణ మహిళా పెన్షనర్ల సంఘం ఛైర్పర్సన్ వి. రమాదేవి, సంఘం నాయకులు నాగమణి, శంకరలింగం రామమనోహర్, పురుషోత్తం, టిజివో జిల్లా అధ్యక్షులు కొంగరవెంకటేశ్వరరావు, ఖమ్మం ఎస్టీఓవేలాద్రి, జిల్లా నాయకులు రాయల రవికుమార్, ఐవి భాస్కరాచారి, కనపర్తి వెంకటేశ్వర్లు, గుర్రాల శ్రీనివాసరావు, మేరీ ఏసుపాదం, తాడిఅంజలి,పెదమళ్ల సత్యనారాయణ, శరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**డైరీ ఆవిష్కరణ, సన్మానం :**

సదస్సు అనంతరం పెన్షనర్ల సంఘం డైరీని, క్యాలెండర్ను అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. సదస్సు సందర్భంగా వివిధ శాఖలకు చెందిన పలువురిని సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు.

# సర్పంచులు సేవాభావంతో రాణించాలి..!

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్

## శ్రీమతి గుండు సుధారాణి

**అక్షర విజేత:హన్మకొండ :** కక్షలు కార్పణ్యాలకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పద్మశాలి ప్రజా ప్రతినిధులు సేవాభావంతో పనిచేసి రాణించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పిలుపు నిచ్చారు.పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్,పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులను 'విక్టరీస్ ఫెలిసిటేషన్ల నిర్వహించారు. హంటర్ రోడ్ లోని వేద బంక్వేట్ హాల్ జరిగిన ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు శ్రీ వన్నాల శ్రీరాములు లు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ సాంబారి సమ్మారావు,అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుండు ప్రభాకర్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి నరెంద్ర కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవి కీలకమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీలకు పెద్దపీట వేస్తుందని సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆమె కోరారు.రానున్న మండల,జిల్లా పరిషత్ ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో పద్మశాలీలు పోటీ చేసి గెలుపొందాలని గుండు సుధారాణి పిలుపు నిచ్చారు.చట్ట సభల్లో పద్మశాలీలకు సరైన ప్రాతినిధ్యం లేదని,అది భవిష్యత్తులో కలుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.నూలు పోగు చిక్కుముడులు విప్పే నేర్పు ఉన్న పద్మశాలీలకు రాజకీయాలు చేయడం పెద్ద లెక్క కాదని ఆమె అన్నారు.కాకపోతే పద్మశాలీలలో ఐక్యత కొరవడిందని,అది



భవిష్యత్తులో ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఆమె కోరారు.కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తుందని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఖర్చుచేసి ప్రాధాన్యత పనులు ఎంచుకొని పూర్తి చేయాలని ఆమె సూచించారు.ప్రజలు మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకుని గెలిపించారని వారి ఆశలకు అనుగుణంగా పని మంచి ప్రజా ప్రతినిధులుగా గుర్తింపు తెచ్చుకోవాలని గుండు సుధారాణి అన్నారు.ధీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మీ నియోజకవర్గాల శాసన సభ్యుల సహకారం తీసుకోవాలని. అందులో ఎలాంటి మొహమాటం ఉండకూడదని ఆమె సూచించారు. వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ రాజకీయాల్లో ముఖ్యంగా గుండె ధైర్యం అవసరమని.అలాంటి గుండె నిబ్బరం చేసుకుని గ్రామ ప్రజా ప్రతినిధులుగా గెలిచి వచ్చినందుకు అభినందనలు తెలిపారు.పద్మశాలీలు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలంటే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ముఖ్య భూమిక పోషించాలని వన్నాల శ్రీరాములు పిలుపు నిచ్చారు. పద్మశాలీలు ఐక్యమత్యంగా సమన్వయంతో రాజకీయంగా ముందుకు సాగాలని వన్నాల సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.గ్రామ స్థాయిలో అనేక రాజకీయ ఈక్వేషన్స్ ఉంటాయని.వాటన్నింటిని గుండె ధైర్యంతో ఎదుర్కొంటేనే ప్రజలు హర్షిస్తారని వన్నాల అన్నారు. పద్మశాలీలు ఒకరిపై ఒకరు



పోటీ చేసుకుని ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయని,అలాంటివి భవిష్యత్తులో జరుగకుండా పద్మశాలి జర్నలిస్టుల సంఘం భాధ్యత తీసుకోవాలని వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు సూచించారు. పద్మశాలీలు ఎదిగినకొద్ది ఒదిగి ఉండాలని,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ కోరారు.ఎవరి పార్టీలు వారికి ఉంటాయని కులం విషయానికి వచ్చినప్పుడు అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ పిలుపు నిచ్చారు. పద్మశాలి గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు పద్మశాలి ఉద్యోగుల సంఘం అండ దండలు అందిస్తామని, అందరు సక్రమ మార్గంలో పనిచేయాలని పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈద్ వెంకటేశ్వర్లు కోరారు.పద్మశాలీలు రాజకీయాల్లో కనువిప్పు తెచ్చుకోవాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ వన్నాల నరేందర్ కోరారు.సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి,మెండు రవిందర్,వల్లాల వెంకట రమణ, పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్, పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంత్రి సతీష్ కుమార్,రామా రవిందర్,పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొద్దుల వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు చెరుకు వేణుప్రసాద్,బండారి ప్రమోద్ కుమార్,దాసరి ధనుంజయ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ కోశాధికారి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేశారు.

# సొంత ఖర్చులతో గ్రామానికి విద్యుత్ వెలుగు









**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం ఆల్లాపూర్ గ్రామ నూతన సర్పంచ్ జంగం వీరయ్య సొంత ఖర్చులతో వీధి దీపాలు ఏర్పాటు గ్రామానికి వెలుగు అందించారు. ఆదివారం ఆల్లాపూర్ గ్రామం లో భాజపా నూతన సర్పంచ్ జంగం వీరయ్య నూతన విద్యుత్ స్తంభాలతో పాటు గ్రామంలో విద్యుత్ ఎల్ఈడీ లైట్లు బిగింప చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ వీరయ్య మాట్లాడుతూ....సంక్రాంతి పండుగ వస్తుందని సొంత నిధులతో గ్రామంలోని అన్ని విధులలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నామని అలాగే గ్రామస్తులకు త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు గా జాగ్రత్తగా త్రాగునీరు సరఫరా పైపులు ఏర్పాటు చేసి కొత్త బోరు మోటర్ అమర్చామన్నారు. రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు అదేవిధంగా విద్యుత్తు లైన్మెన్ గ్రామ వాలంటీర్లు ఫ్రైవేట్ సిబ్బంది తోడ్పాటు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కే.మల్లేష్ ఉప సర్పంచ్ ఏం.ప్రవీణ్ కుమార్ వార్డ్ నెంబర్స్ శివకుమార్,నాయకులు బసవరాజ్,శివ,ప్రవీణ్,వెంకటయ్య, ఆనందం, మల్లేశం, శ్రీనివాస్, వినోద్, బిచ్చప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప శరణు ఘోషలతో మార్మోగిన గణపురం



రామాలయంలో ఇరుముడు కట్టుకున్న అయ్యప్ప స్వాములు





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం భక్తి వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణం మొత్తం "అయ్యప్ప శరణమయ్యప్ప" నినాదాలతో మార్మోగింది. అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు వరంగల్ అయ్యప్ప స్వామి హరీ హర క్షత్రం నుండి విచ్చేసిన గురుస్వామి కర్ణాకర్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఇరుముడి కట్టించుకున్నారు. గణపురం గ్రామానికి చెందిన స్వాములు భక్తి పరవశంలో శబరిమల యాత్రను ప్రారంభించారు. ఆలయ పరిసరాలు పూర్ణకుంభాలు, దీపాలా అలంకరణలతో కళకళలాడాయి. రామాలయంలో స్వాములు అయ్యప్ప గీతాలను ఆలపిస్తూ భక్తులను ఆహ్లాదపరిచారు. శబరిమల యాత్రకు బయల్దేరిన అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. ఇరుముడి కట్టే క్షణాలను దర్శించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఆధ్యాత్మిక వాతావరణంలో తేలిపోయారు. సాయంత్రం అయ్యప్ప స్వాములు శబరిమలై పథంలో తలపెట్టగా, ‹స్వామియే శరణమయ్యప్ప› నినాదాలతో గణపురం వీధులు మారుమోగిపోయాయి. గ్రామ ప్రజలు ఈ ఘట్టాన్నిపుణ్యక్షణంగా భావించి స్వాముల యాత్ర విజయవంతంగా సాగాలని కోరుకున్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలో శ్రీవిద్యా స్కూల్ ప్రభంజనం

## అబాకాస్ పరీక్షలో రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపిక

## ఫస్ట్ ర్యాంక్ సాధించినవిద్యార్థులు





**అక్షరవిజేత,పాపన్నపేట :** ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్ పరీక్ష లో పాపన్నపేట శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి ఐదు క్యాటగిరిలలో జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ లు సాధించారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో విశ్వం ఎడ్యూటెక్ ఆధ్వర్యంలో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉమ్మడి జిల్లా నుంచి 42స్కూల్స్ కు చెందిన 884 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల పాపన్న పేటకు చెందిన హార్దిక్ రామ్. స్టార్ జూనియర్ స్థాయి పరీక్షలో మొదటి ర్యాంకు సాధించగా, సెకండ్ ర్యాంక్ హేమాన్ సాధించారు. . స్టార్ జూనియర్ లెవెల్ త్రీ లో రోహిత్ మొదటి ర్యాంకు సాధించాడు. జూనియర్ లెవెల్ వన్ లో శ్రీజ మొదటి ర్యాంకు సాధించింది. జూనియర్ లెవల్ టు లో షిజా తనాయి మొదటి ర్యాంకు సాధించింది . సీనియర్ లెవెల్ టు వర్షిణి పాటిల్ తృతీయ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రామారావు రవీందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి లో అబాకస్ పరీక్షల్లో శ్రీ విద్యా స్కూల్ విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి ఐదు కేటగిరిల్లో ర్యాంక్ లు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. అబాకస్ లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్, కరస్పాండెంట్ నిట్టూరి నిరలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు ప్రియాంక, దుర్గ, అనురాధ,స్రవంతి, వనజ, పల్లవి,లు ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.

# మెడికల్ క్యాంప్ నిర్వహించిన అజంతా యూత్ అసోసియేషన్



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం బస్వారాజుపల్లి గ్రామం లో అజంతా యూత్ ఆధ్వర్యంలో శరత్ ఐ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ వారు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమనికి ముఖ్య అతిధిగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్, సర్పంచ్ సునీత శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ మాట్లాడుతూ యూత్ ఇట్లాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ నేటి యువత అజంతా యూత్ అసోసియేషన్ సభ్యులను ఆదర్శంగా తీసుకొని సమాజసేవ చేయాలని తెలియజేస్తూ అజంత యూత్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. సర్పంచ్ సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ అజంతా యూత్ సభ్యులను ఆదర్శగా తీసుకోని ప్రతి గ్రామంలో మంచి కార్యక్రమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది శరత్ హస్పిటల్, మెడికవరు హస్పిటల్ సిబ్బంది అజంతా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇరుముడులతో శబరిమలై సన్నిధికి అయ్యప్ప భక్తులు







**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు ఇరుముడులు కట్టుకొని శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరారు. మండల దీక్ష చేపట్టిన మాలాధారణ భక్తులు గురు స్వామి యామ సుధీర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలో గురు స్వామి కరుణాకర్ చేతుల మీదుగా 30 మంది ఇరుముడులను కట్టుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలాధారణ భక్తులకు కుటుంబ సభ్యులు బంధువులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ఇరుముడులతో పురవీధులగుండా అయ్యప్ప నామస్మరణ చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడికి ఘన స్వాగతం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ తెలంగాణ నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షమమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ సర్పంచులను సన్మానించిన బీసీ సంఘం నేతలు











## తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్

## ప్రతి సర్పంచ్ రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలి

## అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు

**అక్షర విజేత, తాండూర్ :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని బీసీ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీసీ సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గంలోని తాండూర్, యాలాల్, బషీరాబాద్, పెద్దెముల్ మండలాల నుండి ఎన్నికైన బీసీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు హాజరయ్యారు. అలాగే ప్రముఖ వైద్యులు డాక్టర్ జయప్రసాద్, విద్యావేత్త పర్యట రామకృష్ణ తదితరులు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా వివిధ కులాల వారీగా ఉన్న బీసీలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చి ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బీసీ సంఘం నాయకులను అభినందించారు. రాబోయే రోజుల్లో సర్పంచ్‌లకే కాకుండా జడ్పీటిసి, ఎంపిటిసి, మున్సిపల్ కౌన్సిలర్ స్థానాల్లో కూడా బీసీలు పోటీ చేసి, జనరల్ వార్డుల్లో గెలుపు సాధించాలని ఆకాంక్షించారు. బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ... తాండూర్ నియోజకవర్గంలో కేవలం 20 శాతం సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు రిజర్వ్ అయినప్పటికీ, అదనంగా 26 శాతం బీసీ అభ్యర్థులు జనరల్ స్థానాల్లో గెలవడం వికారాబాద్ జిల్లా మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఒక ఘనతగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా సర్పంచులకు ప్రత్యేకమైన హక్కులు కల్పించబడ్డాయని, ప్రతి సర్పంచ్ ఆ హక్కులను పూర్తిగా తెలుసుకుని, గ్రామాభివృద్ధి కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. తాండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలను కలిపి మొత్తం 67 మంది బీసీ సర్పంచులు విజయం సాధించారని, వారందరినీ శాలువాలు, మోమెంటోలతో ముఖ్య అతిథులు మరియు బీసీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ సుకుర్ గడ్డం వెంకటేష్ విజయేందర్ కేఎన్ రాజు అనిత మంజుల న్యాయవాదులు గోపాల్ దిలీప్ సింగ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచులు పండరి రాజ్ కుమార్ భార్గవి బీసీ సంఘం మండలాల అధ్యక్షులు నరేందర్ లక్ష్మణ చారి శ్రవణ్ కుమార్ బసంత్ కుమార్ బీసీ సంఘం యువ నాయకులు బసవరాజ్, రాము ముదిరాజ్, పరమేష్, దుబాయ్ వెంకట్, హరి ప్రసాద్, పండు గౌడ్, మహిళా ప్రతినిధులు అనిత, మంజుల, నరసమ్మ జగదీశ్వరి మధులత శ్రీనివాస్ చారి, శివ లీల, విజయలక్ష్మి, జగదీశ్వరి, కుల సంఘాల ప్రతినిధులు రాజు యాదవ్ పరమేష్ నాయి రజక కృష్ణ కమలాకర్ అరుణ్ రాజ్ ఏలేటి శ్రీనివాస్ నవీన్ టేలర్ రమేష్ గోపాల్ డాక్టరేట్ నర్సింలు దవులయ్య తదితరులు పాల్గొని సర్పంచ్లను ఘనంగా సన్మానించారు

# మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో కవి కాసిమాల సాహిత్ కు విశిష్ట పురస్కారం







**అక్షర విజేత ఖమ్మం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆంధ్రప్రదేశ్ అమరావతి గుంటూరు జిల్లాలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో తనదైన ప్రాతినిధ్యం వహించారు కవి సమ్మేళనంలో ప్రశ్నార్థక జీవితం అనే శీర్షిక గాను ఆయనకు బంగారు పథకము మరియు ప్రశంసా పత్రం గెలుచుకున్నారు ఆయన ఖమ్మం జిల్లా ముదిగొండ మండల ప్రజలకు ప్రపంచ మూడవ తెలుగు మహాసభలు తరపునుంచి శుభాకాంక్షలు తెలిపారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు












**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ తనను కలిసిన ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త సంవత్సరంలో అందరికీ శుభఫలితాలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు నూతనోత్సాహంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా అందరూ ఐక్యంగా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గణేష్ టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్, మురళి ముదిరాజు, జమెల్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు తొందరలోనే ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి!

## తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు!!





**అక్షర విజేత, శివంపేట :** తెలంగాణలోని జర్నలిస్టులకు అక్డేషన్ కార్డు తొందర్లోనే ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సీనియర్ జర్నలిస్ట్ తనుగుల జితేందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ కేవలం గుర్తింపు కార్డు కాదుబీ అది ప్రజాస్వామ్య సమాజంలో జర్నలిస్టులు పోషించే కీలక పాత్రకు అధికారిక గుర్తింపు. తెలంగాణలో ప్రస్తుతం అమలులో ఉన్న అక్రెడిటేషన్ వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే జర్నలిస్టుల కోసం తీవ్ర ఆందోళనగా మారింది. ఆలస్యాలు, పారదర్శకత లోపం, స్పష్టమైన విధాన రూపకల్పనల లేమి వృత్తిపరమైన మరియు నైతిక సవాళ్లను సృష్టిస్తున్నాయి. వందలాది జర్నలిస్టులుప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు, జిల్లా కార్యాలయాలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, చిన్న ప్రచురణల్లో పనిచేసే వారుఅక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం, రీన్యూయల్ ఆలస్యాల వల్ల ప్రతిబంధకాలను ఎదుర్కొంటున్నారు. వృత్తిపరమైన ప్రమాణాలను అందుకున్న నిజాయితీతో పనిచేసే జర్నలిస్టులను కూడా ప్రాసెస్ లోపలే విరమించడం జరుగుతోంది. ప్రస్తుత అక్రెడిటేషన్ వ్యవస్థలో ప్రధాన సమస్యలు

**అత్యధిక ఆలస్యాలు:**

అక్రెడిటేషన్ రీన్యూయల్ మరియు కొత్త దరఖాస్తులు దీర్ఘకాలంగా నిలిచిపోవడం జర్నలిస్టులకి, వారి వృత్తి గుర్తింపు మరియు సమాచార ప్రాప్యతకు పెద్ద ఇబ్బందిని సృష్టిస్తోంది.

**పారదర్శకత లోపం:**

అర్హతలు, వెరిఫికేషన్ ప్రక్రియలు, తిరస్కరణ కారణాలు స్పష్టంగా ఇవ్వబడే ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గదర్శకాలు లేవు, దీని వల్ల జర్నలిస్టులలో మిశ్రమ భావన మరియు నమ్మక లోపం ఏర్పడుతోంది.

**గ్రామీణ జర్నలిస్టులపై వివక్ష:**

జిల్లా, మండల, గ్రామీణ జర్నలిస్టులుగ్రామీణ సమాచారం సేకరణలో వెన్నుపంజరయసముచిత గుర్తింపు పొందకపోవడం సాధారణం. వారు స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ముఖ్య బాధ్యత వహిస్తారు.

**మారుతున్న మీడియా స్థితిని విస్మరించడం:**

డిజిటల్ మరియు వెబ్ జర్నలిస్టులు, ఆధునిక జర్నలిజం భాగమని పరిగణిస్తే, ప్రస్తుత అక్రెడిటేషన్ విధానంలో వీరిని తగిన గుర్తింపు ఇవ్వడం లేదు.

**ప్రెస్ స్వేచ్ఛపై ప్రభావం:**

జర్నలిస్టులకు అక్రెడిటేషన్ అన్యాయంగా ఇవ్వకపోవడం స్వతంత్ర వార్తారిపోర్టింగ్‌ను ఆగింపుగా మార్చి, ప్రెస్ స్వేచ్ఛను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఈ సమస్య ఎందుకు ముఖ్యంగా ఉంది. జర్నలిస్టులు ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య సంబంధాన్ని సృష్టించే వంతెన. పరిపాలనా అవరోధాల ద్వారా జర్నలిస్టులను బలహీనపరిచడం అంటే ప్రజాస్వామ్యాన్నిబలహీనపరచడం. అక్రెడిటేషన్ సమాన, సమగ్ర, పారదర్శక ప్రక్రియగా ఉండాలి, వ్యత్యాస లేదా అన్యాయం సాధనంగా కాకుండా.

**ప్రభుత్వానికి మాకు సూచనలు**

తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ నమ్మకంతో విశ్వసిస్తోంది: అక్రెడిటేషన్ వృత్తిపరమైన పని, నైతిక జర్నలిజం, సాక్ష్యపూర్వకమైన ప్రామాణికతల ఆధారంగా ఉండాలి, వ్యక్తిగత జోక్యం లేదా అస్పష్ట ప్రమాణాల ఆధారంగా కాదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే:

స్పష్టమైన, పారదర్శక అక్రెడిటేషన్ విధానాన్ని ప్రకటించాలి

దరఖాస్తుల పరిశీలనకు ఖచ్చితమైన గడువులు నిర్ధారించాలి

జర్నలిస్టుల ప్రాతినిధ్యంతో కమిటీలను ఏర్పాటు చేయాలి

డిజిటల్, ఫ్రీలాన్స్, గ్రామీణ జర్నలిస్టులను గుర్తించాలి

అక్రెడిటేషన్ వివక్ష రహితం, రాజకీయ భక్తి రహితం గా ఉండేలా చూడాలి అని అన్నారు.

జర్నలిస్టులు ప్రత్యేక హక్కులు కోరడం లేదుబీ వారు కోరేది వారి బాధ్యతకు తగిన గుర్తింపు మాత్రమే. అక్రెడిటేషన్ సమస్యను పరిష్కరించడం కేవలం పరిపాలనా అవసరం కాదు. ప్రజాస్వామ్య బాధ్యత. తెలంగాణ ప్రభుత్వం వెంటనే, సున్నితమైన విధంగా చర్య తీసుకుని జర్నలిస్టుల నమ్మకాన్ని పునరుద్ధరించాలి, అలాగే ప్రజాస్వామ్యపు నాల్గవ స్తంభము అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజీపేట నాగేష్ మరియు వివిధ పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

# గోపాల్‌నగర్‌లో సమస్యలపై బండి రమేష్ పాదయాత్ర





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సమస్యలు ఎంత పెద్దవైనా వాటి పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. కెపిహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్‌నగర్‌లో స్థానికుల ఆహ్వానం మేరకు ఆదివారం ఆయన సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో మౌలిక సదుపాయాల లేమి, ముఖ్యంగా పార్కు స్థలాల ఆక్రమణల అంశాన్ని స్థానికులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దాదాపు 80 శాతం పార్కు స్థలాలు కబ్జాకు గురయ్యాయని కాలనీవాసులు వివరించారు. దీనిపై స్పందించిన బండి రమేష్ వెంటనే హైడ్రా ఇన్‌స్పెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. లేఅవుట్ పరిధిలోని అన్ని పార్కు స్థలాల్లో ఆక్రమణలను తొలగించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని హైడ్రా అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్లు, వీధిదీపాలు, తాగునీటి సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అంటేనే మానవతా సహాయతకు గొప్ప మనసున్న వ్యక్తులు

## ప్రతినెల ప్రభుత్వాలతో సంబంధం లేకుండా పెన్షన్ అందివ్వడం గొప్ప విషయం

## అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్యవైశ్యులు అంటేనే మానవతా, సహాయానికి మనసున్న మారాజు లాంటివారని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. ఆదివారం కిషన్ గంజిలోని ఆర్యవైశ్య సంఘంలో నిరుపేద ఆర్యవైశ్యలకు ధనపాల్ లక్ష్మీబాయి-విట్టల్ గుప్తా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో అలాగే ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రతినెల 500 రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో ఆర్యవైశ్య సంఘం నుండి రూ.300, తన ట్రస్టు ద్వారా రూ.200 మొత్తం 500 రూపాయలు ప్రతినెల నిరుపేద ఆర్యవైశ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 72 మందికి తమ ద్వారా పింఛన్ అందుతున్నట్లు ఆయన చెప్పారు. అలాగే అందించే 500 పెన్షన్ తో పాటు ప్రతి నెల దాతలు ముందుకు వచ్చి 500 రూపాయల పింఛన్ తో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందివ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య పేద ప్రజలకు ప్రభుత్వం నుండి ఇండ్ల స్థలాలు రాకున్నా, పింఛన్ రాకున్నా తన క్యాంపు కార్యాలయానికి వచ్చి పేరు నమోదు చేసుకొని వెళ్ళవచ్చని వారికి అర్హులైతే పింఛన్ వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దన్ పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, గాలి నాగరాజు గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు నవశకం బృందం ఘన సన్మానం



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచులను నవశకం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుణ్యమాని రిజర్వేషన్ల కల్పించినందు పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ అభ్యర్థులను నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ వివిధ కుల సంఘాల నాయకుల ప్రోత్సలంతో వారిని సన్మానించుకోవాలని తీర్మానంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మీనవోలు సర్పంచ్ కోట కన్నమ్మ, ఎర్రుపాలెం సర్పంచ్ నండ్రు అశ్విని,ఇనగాలి సర్పంచ్ గొల్లమందల అనసూయమ్మ, బనిగండ్లపాడు సర్పంచ్ బలుసు పాటి జయరాజు, విద్యానగరం సర్పంచ్ కోట వజ్రమ్మ, రేమిడిచర్ల సర్పంచి స్టాలిన్ తదితరులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటిప్రభాకర్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిళ్ళ పాటి పుల్లారావు, నవశకం ఎర్రుపాలెం మండల ఇన్చార్జి మారాబత్తుల మోహన్ రావు, ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్యామ్ మాదిగ, కిషోర్, సురేష్, వెంకయ్య, ఏసుపాదం, వీరయ్య,ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణను గౌరవ అధ్యక్షులు తెలంగాణ ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ క్యాంప్ ఆఫీస్ వద్ద ఆవిష్కరించినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. సంఘాన్ని బలోపేతం చేస్తూ ఉద్యోగుల,సంక్షమం సమస్యలపై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్,ఉపాధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి,రవి గౌడ్,జాయింట్ సెక్రటరీ మండోదరి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జీ విమలేశ్వరి,జి సురేష్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు విజయ,మధుసూదన్, మంగమ్మ,సభ్యులు రాజవ్వ,మోహన్ హాజరైనట్లు తెలియజేశారు.

# మున్సిపల్ ఓటరు జాబితాలో అవకతోకలు 36వార్డు లో ఉన్న జాబితాను సవరించండి

### తాండూర్ బీఆర్ఎస్ నేతల డిమాండ్

### మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు






**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ మున్సిపల్ అధికారులు విడుదల చేసిన ఓటర్ జాబితాలలో ఓటర్ ఔకతోకలు ఎక్కువగా ఉన్నాయని వాటిని వెంటనే సవరించాలని తాండూర్ బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు ఆదివారం తాండూర్ మున్సిపల్ కార్యాలయం అధికారులకు ఓటర్ జాబితా సవరణపై ఫిర్యాదు చేశారు ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు ఆధ్వర్యంలో నాయకులు శ్రీనివాస్ చారీ, మాజీ ఫ్లోర్ లీడర్ శోభారాణి, మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, మాజీ కౌన్సిలర్లు అనురాధ, సంగీత ఠాకూర్ తదితరులు మున్సిపల్ కార్యాలయం ఓటరు జాబితాపై అభ్యంతరం తెలిపి ఫిర్యాదు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో జరిగిన గత మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు 64వేల 90 మంది ఉండగా ప్రస్తుతం ప్రకటించిన ముసాయిదా జాబితాలో 77వేల 110 మందికి చేరుకున్నారని తెలిపారు. అయితే ప్రతి వార్డులో 300ల నుంచి 500ల మంది ఓటర్లు పెరగడం, ఒకే వార్డులో ఇతర వార్డులకు చెందిన ఓటర్లను చేర్చడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. దీంతో పాటు గ్రామాలకు, తాండాలకు చెందిన ఓటర్లు పట్టణంలో నమోదు కావడం, దీని వెనుక ఏం కుట్రలు దాగి ఉన్నాయో అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితాలో అక్రమాలు జరగాయని అన్నారు. ఓటరు జాబితాలో చనిపోయన వారి వివరాలు, కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలు స్పష్టం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వాటిని సరిచేయాల్సిన అవసరముందని అన్నారు అదేవిదంగా వార్డుల వారిగా ఉన్న పోలింగ్ స్టేషన్ల మ్యాప్‌లను కూడా అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల ఓటరు జాబితాలో అక్రమాలను సవరించిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం, యూనుస్, సంజీవరావు, రవీందర్, రాజన్ గౌడ్, ఇంతియాజ, బషరత్ అలీ, ఎర్రం శ్రీధర్, నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# చిల్కానగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ







**అక్షరవిజేత, పాపన్నపేట :** హైద్రాబాద్ చిల్కా నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 2026 కాలమాణిని ఆదివారం రోజు ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి లోక్‌సభ సభ్యులు ఈటల రాజేందర్,ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మ రెడ్డిలు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ 2026 సంవత్సర క్యాలెండర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ మాజీ సభ్యులు బేతి సుభాష్ రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తడూరి శ్రీనివాస్, చిల్కానగర్ కార్పొరేటర్ గీత,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు దేవసాని బాలచందర్,టీఆర్‌పీఎస్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ పాశికంటి మల్లేశంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చిలుకనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సాకినాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బేజుగం శ్రీనివాస్, కోశాధికారి నాగార్జున కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.పద్మశాలి సంఘ ముఖ్య సలహాదారులు దాసరి శ్రీనివాస్, గూడ శ్రీశైలం, దాసరి కృష్ణ,వడేపల్లి కిషోర్ తమ మార్గనిర్దేశంతో కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. కార్యక్రమంలో భాగంగా పద్మశాలి కులసంఘం తరపున చిలుకనగర్‌లో పద్మశాలి కుల భవనం మంజూరు చేయాలని కోరుతూ ఒక వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన ప్రభుత్వ ప్రక్రియల్లో సహకరిస్తామని హామీ ఇచ్చారు.అతిథులు తమ ప్రసంగాల్లో పద్మశాలి సంఘం సామాజిక ఐక్యతకు, సంప్రదాయాల పరిరక్షణకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజాన్ని ఒకతాటిపై నిలబెట్టి యువతకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, యువత,మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించిన చిల్కానగర్ పద్మశాలి సంఘ నాయకత్వానికి అతిథులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ లో సుడిగాలి పర్యటన చేసిన - రాష్ట్ర నాయకులు బన్నాల



బీరప్ప గడ్డలో 95 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన బన్నాల ప్రవీణ్ కుమార్





**అక్షర విజేత, మేడ్చల్ చిల్కనగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోనిచిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలో సుమారు 95 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను ప్రతి వాసులతో కలిసి పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,జరుగుతున్న సిసి రోడ్డు పనులు కాంట్రాక్టర్ ఆలస్యంగా పనులు చేపడుతున్నాడని బస్తీ వాసుల అభ్యర్థన మేరకు వెంటనే బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బస్తీ పర్యటన చేసి నూతన సిసి రోడ్ నిర్మాణ స్థలం నుండే కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులలో ఎటువంటి జాప్యం జరగకుండా త్వరత గతిన పనులు పూర్తిచేసి బస్తీ వాసులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంక్రాంతి లోపు నూతన రోడ్లపై వారి వారి ఇంటి ముందర సంక్రాంతి ముగ్గులు వేసుకునే విధంగా వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయాలని వారికి చెప్పడం జరిగింది.జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ కేదారికి కాంట్రాక్టర్ తో త్వరత గతిన పనులు పూర్తి చేసే విధంగా చూడాలని కోరడం జరిగింది.అదేవిధంగా బీరప్ప గడ్డ లక్ష్మనరసింహస్వామి ఆలయం ఎదురుగా ఉన్న వీధులలో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పైప్లైన్ పనుల కాంట్రాక్టర్ తో కూడా మాట్లాడుతూ వీలైనంత తొందరలో పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని, సీసీ రోడ్డు కూడా శాంక్షన్ అయ్యి ఉన్నదని వెంటనే సిసి రోడ్డు పనులు కూడా పూర్తి చేసి నూతన రోడ్డుపై బస్తీ వసూలు సంక్రాంతి బుగ్గులు వేసుకునే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బీరప్ప గడ్డ బస్తి వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాణిక్యమ్మ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### గ్రామ ప్రజలకు అండగా ఉంటూ

### ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తా

### సర్పంచ్ గా గెలిపించిన గ్రామ

### ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన

### మాణిక్యమ్మగూడ గ్రామ

### సర్పంచ్ జనంపల్లి పద్మ కృష్ణ



**అక్షర విజేత మహేశ్వరం :** మాణిక్యమ్మ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మాణిక్యమ్మగూడ గ్రామ సర్పంచ్ జనంపల్లి పద్మ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మా కృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు పేరుపేరునా ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అండగా ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తామని సర్పంచ్ పద్మకృష్ణ అన్నారు. గ్రామ సమస్యలను ఎన్నికల ముందు ప్రజలు చెప్పడం జరిగిందని అందులో భాగంగా ముందుగా వాటర్ సమస్య పరిష్కారం కోసం రెండు బోర్లు వేయడం జరిగిందని మరో మూడు బోర్లు కూడా వేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు నిత్యం అండగా ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం చేస్తామని సర్పంచ్ అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజ్,వాటర్, స్ట్రీట్ లైట్లు మౌలిక వసతులలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని అన్నారు. మాణిక్యమ్మ గూడ గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలు మాపై నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది జన్మదిన వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవింద్ కుమార్ ద్వివేది జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోయినపల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఆయన జన్మదినాన్ని వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అరవింద్ కుమార్ ద్వివేదిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, ముఖేష్ యాదవ్, వరప్రసాద్, బిల్డర్ మాల్యాద్రి తదితరులు కూడా హాజరై అరవింద్ కుమార్ ద్వివేదికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జ్యుడీషియల్ క్రికెట్ లీగ్ ఫైనల్ లో బెల్లంపల్లి అడ్వకేట్స్ ఘన విజయం



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంచిర్యాల జిల్లా జ్యుడీషియల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో బెల్లంపల్లి అడ్వకేట్స్ జట్టు ఘన విజయం సాధించింది మంచిర్యాల అడ్వకేట్ క్రికెట్ జట్టుపై 36 పరుగులు తేడాతో బెల్లంపల్లి జట్టు విజయం నమోదు చేసింది అందుకుగాను బెల్లంపల్లి పట్టణంలోని సివిల్ జడ్జ్ ముఖేష్ క్రికెట్ జట్టును అభినందించారు

# మేరు సంఘం నగర కమిటీకి నియామక పత్రాల అందజేత




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మేరు సంఘం నగర కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులకు జిల్లా అధ్యక్షులు సోమ హనుమంతురావు, కోశాధికారి కొట్టూర్ చంద్రకాంత్ లు నియామక పత్రాలను అందజేశారు. ఆదివారం నగరంలోని ఆదర్శనగర్ లోని మేరు సంఘంలో జిల్లా మేరు సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 21న జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నగర కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన నగర కమిటీ అధ్యక్షులు వెన్నుదేవానంద్, సెక్రటరి దర్బాసు గంగాధర్, కోశాధికారి రెబ్బ ఆనంద్, ఉపాధ్యక్షులుగా పుట్టకోటు పాండు, కొట్టూర్ సురేష్, సంయుక్త కార్యదర్శులుగా రాచర్ల అరుణ్ చంద్, తాళ్ళ శివకుమార్ లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కమిటీ 2026-2028 వరకు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు గంగాకిషన్, నరేందర్, కొట్టూర్ అంజయ్య(జగ్గర్) తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లుగా ఎన్నికైన మేరు కులస్తులకు సన్మానం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో వార్డు మెంబర్లుగా ఎన్నికైన మేరు కులస్తులను జిల్లా మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా మేరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా మేరు సంఘం సర్వసభ్య సమావేశం-2026లో జిల్లా అధ్యక్షులు హనుమంతురావు, కోశాధికారి కొట్టూర్ చంద్రకాంత్, రాష్ట్ర నాయకులు పోల్కం గంగాకిషన్, నగర కమిటీ అధ్యక్షులు వెన్ను దేవానంద్, సెక్రటరి దర్బాసు గంగాధర్ లు సన్మానించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లాలోని నగర, పట్టణ, అన్ని మండల కమిటి సభ్యుల కు ఓటు హక్కు కల్పించి ఎన్నికలను నిర్వహించుట కొరకు నిర్ణయించినట్లు తెలిపారు. దీనికోసం అతి త్వరలో ఎన్నికల కమిటీని నియమించి తుది ఎన్నికల జాబితాను విడుదల చేసి తదుపరి ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు జరుపబడుతాయని, కావున అందరు సహకరించాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా,నగర పట్టణ, మండలాల మేరు కమిటీ ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# శివంపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా బుర్ర మురళి గౌడ్!





**అక్షర విజేత,శివంపేట** శివంపేట మండల కేంద్రంలో నూతన సర్పంచులు మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పులుమామిడి నవీన్ గుప్తా, మరియు చింతల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బుర్ర మురళి గౌడ్, ఉపాధ్యక్షులుగా మాలోత్ కిషన్, కందే గారి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా అయ్యగారి యాదగిరి, కార్యదర్శులుగా ఆలేటి ఉమా శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ లక్ష్మ గేమ్సింగ్, నీరుడి మౌనిక మురళీకృష్ణ, పెంజర్ల మమతా నర్సింలు, కోశాధికారిగా కుమ్మరి హైమావతి, ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు చింతకాయల కుమార్, రేవల్లి సాయిలు, కేతావత్ లక్ష్మ దుర్గ నాయక్, గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నేత పిన్నమనేని సాయిబాబాకు నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఇటీవల మరణించిన తెలంగాణ టీడీపీ సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పిన్నమనేని సాయిబాబా నివాసానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం వెళ్లి నివాళులు అర్పించారు. విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విమానాశ్రయం నుంచి నేరుగా సాయిబాబా నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సాయిబాబాతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. ఈ కష్టకాలంలో టీడీపీ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సాయిబాబా పార్టీ కోసం, ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి రామ్ మోహన్ రావు, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చేగువేరా

**అక్షర విజేత :** ఆధునిక సాంకేతిక యుగంలో నడుస్తున్నాం. పూర్వపు ఆచారాలకు మూఢనమ్మకాలకు ఆధారాలను ప్రత్యక్షంగానే ఇస్తున్నాం. సాంప్రదాయ ముసుగులో ఎంతో కొంత మూఢ విశ్వాసానికి రక్షణగానే ఉంటున్నాం. ఈ ప్రస్తావన అంతా ఎందుకు అచ్చిందా అంటే... ఇటీవల కాలంలో ఓ ప్రముఖ వ్యక్తి, ప్రజాప్రతినిధి, చిత్రాల ద్వారా సొసైటీని ప్రభావితం చేసే ఘనుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నోట ఓ పాత మాట విన్నాం.... అదే ఃదిష్టిః దిష్టి అనే మాట మన ముంగట తరం వారు ఎక్కువగా ఉపయోగించేవారు. ఈమధ్య కాలంలో ఇలాంటి పదం రాలేదు కానీ పవన్ నోట రావడంతో ఆ లోటు తీరిపోయింది.దిష్టి తగిలిందని ఉప్పు చేతుల్లో పట్టుకుని ముఖంపై తిప్పి నిప్పుల్లో పడేసేవాళ్ళు... మన చుట్టూ ఉన్న అనుమానపు లోపాలన్నీ క్లియర్ అయిపోయినట్లు బలంగా నమ్మేవాళ్ళు.... కానీ ఇప్పటి కాలంలో పకృతికి సంబంధం లేని వికృతి విధానాలే మరి.....ఏదైనా కార్య సాధన జరిగినప్పుడు ఎవరు దృష్టి తగిలిందో గాని ఇట్లా జరిగిందని తప్పించుకుంటాం. ఒక రకంగా చెప్పాలంటే మనకు నచ్చనప్పుడు... చేయలేనప్పుడు కలిగే భయమే దిష్టి పేరుతో దృష్టికి తీసుకొస్తున్నాం.... అయితే యంత్రాలు మంత్రాలు పేరుతో దిష్టి తగిలిందనీ కాలం సాగించుకున్నోళ్లు ఉన్నారు. అంత ఎందుకు యూనివర్సిటీలో కూడా జ్యోతిష్య శాస్త్రం అంటూ కోర్సులు పెట్టి ఫీల్డ్ లోకి వెళ్లే వాళ్ళు ఎందరో... ఆధునిక విజ్ఞాన యుగంలో కారణాలు తెలుసుకుని, పరిష్కారాలను సాధిస్తున్నాం. అయినా మూఢ నమ్మకాన్ని వైపు చూస్తున్నామంటే మానవ రహస్యాన్ని భయంతో దాచుకున్నట్లే.... ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కళ్యాణ్ కొబ్బరి చెట్లను పరిశీలించిండ్రు... కొబ్బరి రైతులతో ముచ్చట పెడుతూ కోస్తాలో కొబ్బరి కోతకు తెలంగాణ దిష్టి తగిలిందని, గోదావరి జిల్లాలలో పచ్చదనం వాళ్ల కండ్లల్లో పడి దిష్టితో కొమ్మలన్నీ పోయి మొండాలు మిగిలాయని, తెలంగాణ నేతల దిష్టి ఫలితమే అంటూ వ్యాఖ్యానించిండ్రు... పరవాలేదు దిష్టి అనేది మామూలే అనుకుంటే రాష్ట్రం విడిపోవడానికి కారణం గోదావరి జిల్లాల పచ్చదనమే అని చెప్పిండ్రు. మీకు జరిగే నష్టానికి నిధులు ఇవ్వటానికి నేను ముఖ్యమంత్రిని కాదన్నారు. ఆర్థిక అంశాలు నేనుచూడననీ చెప్పిండ్రు... నష్టాన్ని రైతులే భరించుకోవాలని పరోక్షంగా మెసేజ్ చేసిండ్రు. ఒక నాయకుడు ఇలా మాట్లాడటం? రైతుల కష్టాలకు తెలంగాణ కారణమంటూ డైవర్ట్ చేయటం, నాయకుడు కుండే బాధ్యతకు భంగమే. మరి కేసీఆర్ లాగా ఎన్నో పుస్తకాలు చదివి సెర్చ్ బుల్ గా ఉండే వ్యక్తి.. అంతకుమించి ముఖ్యంగా "చేగువేరా" అనుసరి ఇలా మాట్లాడొచ్చా..! మోడీ మతతత్వ కూటమిలోకి చేరినాక ఈ విధమైన కోణం పవన్ కళ్యాణ్ లో కనిపిస్తోంది.రైతులకు ఇవ్వాల్సిన భరోసాను పక్కన పెట్టి పరోక్ష కామెంట్ చేయడం వెనుక ఆంతర్యం ఏంటి..? రైతులకు సమాధానం తెలంగాణ దిష్టి మాత్రం కాదు.. మనం చేయాల్సిన దృష్టి ఏంటో ఉండాలి. పోరాడి తెచ్చుకున్న ప్రాంతం తెలంగాణ. కొత్తగా ఏర్పడిన ప్రాంతానికి సాంప్రదాయాలు, యాస భాషపై ఇతరులకు కొంత ఇంట్రెస్ట్ ఉంటుంది. తెలంగాణ చేసిన పోరాటం వేరు.. ఆంధ్ర నుంచి అలాంటి పోరాటం లేదు.. రాబోదు... తెలంగాణ సెంటిమెంట్ మాదిరిగా ఆంధ్ర ఆత్మగౌరవం పెంచాలని స్వార్థ కాంక్షతో పరోక్షంగా పవన్ పంక్తులు మాత్రమే.... పవన్ కామెంట్ పై ఓ మాజీ మంత్రి, అధికార పార్టీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిండ్రు.. ఏదైనా అంశం మాట్లాడేటప్పుడు జర ఆలోచన చేసుకోవాలి. మేము చూస్తే కదా దృష్టి పడేది. కోనసీమతో మాకేం సంబంధం? కోనసీమకు మేము వెళ్లే దానికంటే కోనసీమ నుంచి మా హైదరాబాదుకు వచ్చేటోళ్లే మస్తు మంది ఉన్నారు. ఇంకా చెప్పుకోవాలంటే వాళ్ళ దిష్టే హైదరాబాదుకు తాకిందని నిర్ధారించుకోవాలి. ప్రాంతం కానీ ప్రాంతానికి విభేదాలు సృష్టించి ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నమే తప్పితే వేరే అంశం లేదు.వారి వారి రాజకీయాలే తప్ప అసలు సమస్యలపై దృష్టే లేదు. వాతావరణం మార్పులతో వచ్చిన సమస్యకు ప్రాంతీయ విభేదాలతో ముడు పెట్టడం ఇంగిత జ్ఞానం లేని వాళ్ళు చేసేది. కోనసీమకు ఇప్పుడే దిష్టి తగిలిందా? సమస్యకు పరిష్కారం భరోసా నుంచి తప్పించుకోవడానికి మూఢనమ్మకాన్ని అడ్డం పెట్టుకుంటున్నారని జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.పక్క రాష్ట్రాన్ని శత్రువుగా చూపి మాట్లాడటం చేతగాని దద్దమ్మల పని మాత్రమే అంటూ... అధికార పార్టీ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ అన్నారు. సమస్యల పరిష్కారానికి దూరదృష్టి, ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశం ఉన్న వాళ్లు ఇలాంటి వివాదాలకు అవకాశం ఇవ్వరన్నారు. ఇన్నేళ్లు ప్రజల బాధలు, ఇబ్బందులను తొలగిస్తారని నమ్మి అధికారాన్ని కట్టబెడితే సోయి లేకుండా తెలంగాణ ఆంధ్ర అంటూ విభజన, విషపు విశ్వాసాన్ని వెంటేసుకుంటూ వస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పవన్ కళ్యాణ్ కు అభిమానులు ఉన్న తెలంగాణ ప్రాంతం పేరుతో కొంత వివాదమే సృష్టించుకున్నారని చెప్పొచ్చు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ కున్న అభిమానాన్ని రాజకీయ స్వార్థానికి జోడించడంతో తమ ప్రాధాన్యతను తామే తగ్గించుకుంటున్నారు. తాము ఏ కూటమిలో ఉన్న మూలమైన అంశం మోడీకి అనుకూలంగానే ఉందని వాస్తవకంగా కనబడుతోంది. ఈ ఆధ్యాత్మిక చేగువేరా కాషాయం పేరుతో కసాయి ప్రక్రియలకు పూనుకోవడం సబబు కాదు. ఆయనకంటూ మూఢవిశ్వాసం మీద అభిమానం, ప్రేమ ఉంటే... విభజన వ్యాఖ్యలు పక్కన పెట్టి నివాసపు ప్రాంతాన్ని విడిచిపెట్టి శాశ్వత ప్రాంతంలోనే ఉండి తమ ప్రదర్శనలను ఇచ్చుకోవచ్చు. అప్పుడు ఆయన చేసిన ఏ వ్యాఖ్యకైనా ఓ అర్థం ఉంటుంది... ప్రజలను విభజించడంపై దిష్టి నుంచి బయటకు వచ్చి సమస్యలపై దృష్టి పెడితే ఇలాంటి దిష్టి వ్యాఖ్యలకు చెక్కుపెట్టే అవకాశం ఉంటుంది.

పట్ట. హరి ప్రసాద్
ఫోన్: 8790 84 3009

# చాలా సింపుల్.. ఉదయాన్నే ఈ లక్షణాలు కనిపిస్తే థైరాయిడ్ వ్యాధి ఉన్నట్లే..



థైరాయిడ్ అనేది మెడ ముందు భాగంలో ఉండే సీతాకోకచిలుక ఆకారపు గ్రంథి. గొంతు అడుగు భాగంలో వాపు లేదా ఉబ్బరం కనిపించడం అనేది థైరాయిడ్ గ్రంథి విస్తరించిందని సూచిస్తుంది. ఈ గ్రంథి ఎక్కువగా (హైపర్ థైరాయిడిజం) లేదా చాలా తక్కువగా (హైపోథైరాయిడిజం) హార్మోన్లను ఉత్పత్తి చేసినప్పుడు థైరాయిడ్ సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ అనేది మెడ ముందు భాగంలో ఉండే సీతాకోకచిలుక ఆకారపు గ్రంథి.. శరీరంలో థైరాయిడ్ గ్రంథి చాలా కీలకమైనది.. ఇది శరీరంలోని ముఖ్యమైన విధులను నియంత్రించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది.. అంటే జీవక్రియ, శక్తి వినియోగం, హృదయ స్పందన రేటు, మానసిక స్థితి లాంటి విధులను నిర్వహిస్తుంది. ఈ గ్రంథి ఎక్కువగా (హైపర్ థైరాయిడిజం) లేదా చాలా తక్కువగా (హైపోథైరాయిడిజం) హార్మోన్లను ఉత్పత్తి చేసినప్పుడు థైరాయిడ్ సమస్యలు వస్తాయి. ఇది బరువు పెరగడం/తగ్గడం, అలసట, మానసిక స్థితిలో మార్పులు వంటి లక్షణాలకు కారణమవుతుంది. దీనిని మందులు, జీవనశైలి మార్పులు, కొన్నిసార్లు శస్త్రచికిత్స ద్వారా నిర్వహించవచ్చు.

**థైరాయిడ్ లక్షణాలు..**

అయితే.. ఉదయం నిద్ర లేచిన వెంటనే అలసిపోయినట్లు అనిపించినా.. తగినంత నిద్రపోయిన తర్వాత కూడా బలహీనత, రోజంతా శక్తి లేకపోవడం.. లాంటివి థైరాయిడ్ వ్యాధికి సంకేతం కావచ్చు. నిర్దిష్ట ఆహారం లేదా వ్యాయామం లేకుండా వేగంగా బరువు పెరగడం లేదా ఆకస్మిక బరువు తగ్గడం (హైపర్ థైరాయిడిజం) థైరాయిడ్ వ్యాధికి సంకేతం. గొంతు అడుగుభాగంలో వాపు లేదా అద్దంలో చూసుకున్నప్పుడు ముద్దగా కనిపించడం అనేది థైరాయిడ్ గ్రంథి విస్తరించిందని సూచిస్తుంది. అధికంగా జుట్టు రాలడం, జుట్టు పలుచబడటం లేదా చాలా పొడిబారిన.. నిర్జీవమైన చర్మం కూడా ముఖ్యమైన లక్షణాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. హృదయ స్పందన రేటులో మార్పులు (వేగంగా లేదా నెమ్మదిగా) కూడా థైరాయిడ్ ను సూచిస్తుంది. ఇంకా ఎటువంటి కారణం లేకుండా అధిక ఆందోళన, చిరాకు, ఎక్కువసేపు నాడీ లేదా విచారంగా అనిపించడం కూడా థైరాయిడ్ లక్షణాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# కొత్త ఏడాదిలో బరువు తగ్గడమే మీ లక్ష్యమా..?
# అయితే రోజూ ఉదయాన్నే ఇది తాగండి..



బరువు తగ్గడానికి మీరు తీసుకునే ఆహారం చాలా కీలక పాత్ర పోషిస్తుంది. చాలా మంది కొత్త ఏడాదిలో ఎలాగైనా బరువు తగ్గాలని నిర్ణయించుకుని ఉంటారు. మీరు వారిలో ఒకరైతే ఈ వార్త మీకోసమే. నేటి కాలంలో బరువు పెరగడం చాలా మందికి పెద్ద సమస్యగా మారింది. బరువు తగ్గడానికి రకరకాల..

ఆపిల్ సైడర్ వెనిగర్: ఆపిల్ సైడర్ వెనిగర్, నీటిని సమాన మోతాదులో కలిపి షాంపూ చేసిన తర్వాత అప్లై చేయండి. తలపై చర్మపు జూం సమతుల్యం చేయడానికి, చుండ్రును తగ్గించడానికి 15 నిమిషాలు అలాగే ఉంచి తర్వాత క్లీన్ చేసుకోండి.

**1 / 5**

కొత్త సంవత్సరం ప్రారంభంలో చాలా మంది బరువు తగ్గాలని నిశ్చయించుకుంటారు. మీరు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకుంటే రేపట్నుంచే కార్యచరణ మొదలు పెట్టండి.



**2 / 5**



ప్రతి రోజు ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో ఆపిల్ సైడర్ వెనిగర్ నీటిని తాగడం మొదలు పెట్టండి. ఈ పానీయం శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది.

**3 / 5**

దీన్ని తాగడం వల్ల కొవ్వు జీవక్రియ కూడా సహాయపడుతుంది. ఇది త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో దీన్ని తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.






**4 / 5**

ఆపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని అందంగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ జుట్టుకు కూడా మేలు చేస్తుంది. చాలా మంది ఆపిల్ సైడర్ వెనిగర్‌ను జుట్టుకు అప్లై చేస్తారు.

# రాత్రిపూట పాలు తాగడం వీరికి ప్రమాదకరం! ఎందుకో తెలుసా?



రాత్రి నిద్రకు వెళ్లేముందు పాలు తాగడం ఆరోగ్యానికి మంచిదని చాలా మంది నమ్మకం. పెద్దలు, తల్లిదండ్రులు పిల్లలకు పాలు ఇచ్చి.. ఇలా తాగితే నిద్ర బాగా వస్తుంది అని సూచిస్తారు. కానీ, తాజా వైద్య నిపుణుల ప్రకారం, రాత్రి పాలు అందరికీ మేలు చేయవు. కొన్ని ఆరోగ్య పరిస్థితులున్నవారికి ఇది కొత్త సమస్యలు తెచ్చిపెడుతుందని అంటున్నారు. పాలు తాగడం అనేది ఆరోగ్యానికి మంచిదని అందరికీ తెలిసిన విషయమే. చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు రోజూ పాలు తాగుతారు. ప్రతిరోజూ ఒక గ్లాసు పాలు తాగడం వల్ల శరీరానికి అనేక పోషకాలు అందుతాయని చెబుతారు. పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలు బలంగా మారడానికి సహాయపడుతుంది. పాలలో ఉండే కార్బోహైడ్రేట్స్ అలసటను తగ్గిస్తాయి. ఉదయం లేదా సాయంత్రం పాలు తాగడం మంచిది. అయితే, కొందరు మాత్రం పాలు తాగడం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశాలున్నాయి. అలాంటి వారి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**పాలు తాగడంతో లాభాలు**

సంపూర్ణ పోషకంగా పరిగణించబడే పాలను రోజూ తాగడం వలన శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలు అందుతాయి. పాలలో కాల్షియం, ప్రోటీన్లు, విటమిన్ డీ, విటమిన్ బీ12, పోటాషియం లాంటి పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పెరుగుతున్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ప్రయోజనకరం. పాలు తాగడం వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. అయితే, కొంతమంది మాత్రం పాలు తాగడం వల్ల లాభపడగా.. వారి ఆరోగ్యానికి ప్రమాదంగా మారవచ్చు.

**వీరు మాత్రం పాలు తాగవద్దు**

కొంతమంది లాక్టోస్ ఎలర్జీ కారణంగా పాలను తీసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇలాంటి సందర్భంలో వైద్య నిపుణుడిని సంప్రదించడం అవసరం. ఈ రోజుల్లో చాలా మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. అయితే, బరువు తగ్గాలనుకునే వారు మాత్రం రాత్రిపూట పాలు తాగకూడదు. ఇలా చేయడం వల్ల పాలలోని కొవ్వు, కేలరీలు శరీరం ద్వారా గ్రహించబడతాయి. దీంతో బరువు పెరుగుతుంది. అందువల్ల, ఇప్పటికే ఊబకాయంతో బాధపడుతున్నవారు రాత్రిపూట పాలు తాగడం మానేయాలి. సైనస్, దగ్గు లాంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు రాత్రిపూట పాలు తాగడం మంచిది కాదు. రాత్రిపూట పాలు తాగే అలవాటు ఉన్నవారిలో శ్లేష్మం ఉత్పత్తి పెరుగుతుంది. టైప్2 డయాబెటిస్, అంటే మధుమేహ బాధితులు కూడా పాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. డయాబెటిక్ రోగులు రాత్రిపూట పాలు తాగకూడదని వైద్యులు సూచిస్తారు. పాలలోని లాక్టోస్.. శరీరంలో చక్కెర స్థాయిని పెంచి పాలకు ఇబ్బందికరంగా మారుతుంది. లాక్టోస్ ఎలర్జీ ఉన్నవారు కూడా పాలు తాగకూడదు. గ్యాస్, అజీర్ణం లేదా యాసిడిటితో బాధపడేవారు రాత్రపూట పాలు తాగకూడదు. ఇది వారి సమస్యలను మరింత పెంచుతుంది.

# కొబ్బరినీరు మంచిదే కానీ.. వీరికి మాత్రం డేంజర్! అస్సలు తాగొద్దు



కొబ్బరినీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తుంది. వైద్యులు కూడా అనారోగ్యంతో నీరసించిన వారికి కొబ్బరి నీరు తాగాలని సూచిస్తారు. కానీ, కొందరు మాత్రం కొబ్బరి నీరుకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. కొన్ని ప్రత్యేకమైన వ్యాధులతో బాధపడుతున్నవారు కొబ్బరినీరుకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. కొబ్బరినీరు అనేది సహజమైన సూపర్ ఎనర్జీ డ్రింక్‌గా చెబుతారు. ఆరోగ్యంగా ఉన్నవారైనా, అనారోగ్యంతో ఉన్నవారైనా కొబ్బరి నీరు తాగవచ్చని అంటారు. ఇందులో ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. డీహైడ్రేషన్‌ను నివారించడంలో ఇది సహాయపడుతుంది. ఇందులో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. కొబ్బరినీరు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంతోపాటు జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ఇలాంటి అనేక ప్రయోజనాలు ఉన్న కొబ్బరినీటిని కొందరు మాత్రం తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు. అలాంటి వారు కొబ్బరి నీరు తీసుకుంటే ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు.

**మధుమేహ వ్యాధిగ్రస్తులు**

కొబ్బరి నీటిలో నీటిలో సహజ చక్కెర ఉంటుంది (200 మి.లీ.కి దాదాపు 6-7 గ్రాములు). ఇది ఇతర శీతల పానీయాల కంటే తక్కువగా ఉన్నప్పటికీ.. ఇది మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. అందుకే, డాక్టర్ నిర్దేశించిన విధంగా మాత్రమే తీసుకోవాలి.

**మూత్రపిండాల వ్యాధి బాధితులు**

మూత్రపిండాల వ్యాధి ఉన్నవారికి కొబ్బరి నీరు ప్రమాదకరమనే చెప్పాలి. ఎందుకంటే.. ఇందులో అధిక స్థాయిలో పొటాషియం ఉంటుంది. మూత్రపిండాలు ఈ పొటాషియాన్ని ఫిల్టర్ చేయలేనప్పుడు.. రక్తంలో పొటాషియం స్థాయిలు పెరిగే 'హైపర్‌కలేమియా' అనే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది హృదయ స్పందన రేటులో మార్పులు, కండరాల బలహీనతకు కారణమవుతుంది.

**అలెర్జీ సమస్యలు ఉన్న వ్యక్తులు**

కొబ్బరి నీరు లేదా కొబ్బరి సంబంధిత ఉత్పత్తులను తినేటప్పుడు అలెర్జీలు ఎదుర్కొనే వ్యక్తులు కొబ్బరి నీళ్ళకు దూరంగా ఉండాలి. వీరు కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల దురద, చర్మంపై ఎర్రటి మచ్చలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఎదుర్కోవచ్చు.

**జలుబు, జ్వరం బాధితులు**

ఆయుర్వేదం ప్రకారం.. కొబ్బరి నీళ్ళు శరీరాన్ని చల్లబరుస్తాయి. అందువల్ల, జలుబు, దగ్గు లేదా గొంతు నొప్పి ఉన్నసమయంలో కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల కఫం పెరుగుతుంది. దీంతో వారికి వ్యాధి నయం కావడం ఆలస్యం అవుతుంది.

**బీపీ బాధితులు**

కొబ్బరి నీళ్లలోని పొటాషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడినప్పటికీ.. బీపీ మందులు వాడేవారు జాగ్రత్తగా ఉండాలి. బీపీ మాత్రలతో పాటు కొబ్బరి నీళ్ల తాగడం వల్ల శరీరంలో అధిక పొటాషియం స్థాయిలు ఏర్పడతాయి. ఇతర సమస్యలకు దారితీయవచ్చు.

# పల్లీల పొట్టును పారేస్తున్నారా.. అది చేసే అద్భుతాలు తెలిస్తే అస్సలు వదలరు..

పల్లీలు తిన్నాక పొట్టును పారేస్తున్నారా? అయితే మీరు పొరపాటు చేస్తున్నారు. చలికాలంలో పగిలిన మడమలకు వేరుశెనగ పొట్టు అద్భుతమైన పరిష్కారం. ఈ పొట్టులో ఉండే సహజ నూనెలు, యాంటీఆక్సిడెంట్లు పాదాల చర్మాన్ని పునరుద్ధరించి, మృదువుగా చేస్తాయి. దీంతో ఇంట్లోనే సులభంగా ఫుట్ మాస్క్ తయారు చేసుకోవచ్చు. అది ఎలా అనేది ఇప్పుడు తెలుసుకుందాం..

చలికాలం వచ్చిందంటే చాలు.. ఎండలో కూర్చుని పల్లీలు తినడం అందరికీ ఇష్టమే. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే పల్లీలను తిని, చాలామంది ఆ పొట్టును చెత్తబుట్టలో పారేస్తుంటారు. కానీ ఆ పొట్టులో మీ పగిలిన మడమలను మెరిపించే అద్భుత శక్తి ఉందని మీకు తెలుసా? అవును వేరుశెనగ పొట్టుతో ఇంట్లోనే సులభంగా ఫుట్ మాస్క్ తయారు చేసుకోవచ్చు.

పొట్టులో ఏముంది?

పల్లీల పొట్టులో సహజ నూనెలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి పాదాల వద్ద దెబ్బతిన్న చర్మాన్ని పునరుద్ధరించడంలో,




చర్మ కణాలను మృదువుగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఫుట్ మాస్క్ తయారీకి కావాల్సినవి:

కడిగి ఎండబెట్టిన వేరుశెనగ పెంకుల పొడి

తేనె (1 టీస్పూన్)

కొబ్బరి నూనె (2 టీస్పూన్లు)

పచ్చి పాలు (తగినంత)

తయారీ ఉ వాడే విధానం

పొడి సిద్ధం చేయండి: ముందుగా పల్లీల పొట్టును శుభ్రంగా కడిగి ఎండబెట్టాలి. తర్వాత వాటిని మిక్సీలో వేసి మెత్తని పొడిగా చేసుకోవాలి.

మిశ్రమం: ఒక గిన్నెలో రెండు స్పూన్ల పొట్టు పొడిని తీసుకుని, దానికి తేనె, కొబ్బరి నూనె కలపాలి. చివరగా పచ్చి పాలు పోస్తూ చిక్కని పేస్ట్‌లా తయారు చేయాలి.

పాదాల శుభ్రత: ఈ మాస్క్ వేసుకునే ముందు పాదాలను గోరువెచ్చని నీటిలో 5-7 నిమిషాల పాటు నానబెట్టి శుభ్రం చేసుకోవాలి.

మసాజ్: సిద్ధం చేసుకున్న పేస్ట్‌ను మడమలకు రాసి, చేతులతో మెల్లగా మసాజ్ చేయాలి. ఇది సహజ స్క్రబ్‌లా పనిచేసి మృతకణాలను తొలగిస్తుంది.

20 నిమిషాల తర్వాత నీటితో కడిగేసి, మాయిశ్చరైజర్ లేదా వాసెలిన్ రాసి సాక్స్ ధరించాలి. ఇలా క్రమంగా చేస్తే పగిలిన మడమలు మృదువుగా మారుతాయి.

చలికాలంలో వేరుశెనగలు ఎందుకు తినాలి?

పల్లీలు ఆరోగ్యానికి ఎంతో మంచివి. ఇందులో ఉండే ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి వేడిని అందించి, చలి ప్రభావం నుంచి రక్షిస్తాయి. ఇందులోని మోనోశాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. విటమిన్-ఇ చర్మం పొడిబారకుండా కాపాడుతుంది. జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది. జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో, మెదడు చురుగ్గా పనిచేయడంలో వేరుశెనగ తోడ్పడుతుంది.

వేరుశెనగలు శరీరంలో వేడిని కలిగిస్తాయి కాబట్టి అతిగా తినడం వల్ల ఎసిడిటీ లేదా కడుపు సంబంధిత సమస్యలు రావచ్చు. అందుకే పరిమితంగా తీసుకోవడం ఉత్తమం.

# ఘనం.. శమీ వనం

జయమునిచ్చే జమ్మి



జమ్మిచెట్టుని 'శమీ వృక్షం' అని కూడా పిలుస్తారు. వైష్ణవ సంప్రదాయాలలో దీనిని 'ఆరణి' అని అంటారు. మహాభారతంలోని విరాట పర్వంలో పాండవులు జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను భద్రపరుస్తారు. అజ్ఞాతవాసం పూర్తయిన తర్వాత విజయ దశమినాడు ఆ అస్త్రశస్త్రాలకు పూజలు చేసిన తర్వాత ధరిస్తారు. అందుకే దసరా పండుగ నాడు ఆయుధ పూజ, శమీ పూజ సంప్రదాయాలను హిందువులు పాటిస్తున్నారు. జమ్మిచెట్టు జయాన్ని ఇస్తుందని నమ్ముతారు. హిందువుల ఇళ్లలో ఉదయం ఆయుధ పూజ, సాయంత్రం జమ్మి పూజ చేస్తారు. జమ్మి చెట్టుకు ప్రదక్షిణ, పూజలు చేసిన తర్వాత ఆ చెట్టు ఆకుల్ని పెద్దలకు ఇచ్చి ఆశీర్వచనం పొందుతారు. ఈ ఆకుల్ని 'బంగారం' అంటూ పది మందికి పంచిపెడతారు. జమ్మి చెట్టుని 'నవ గ్రహాల వృక్షం'గా పరిగణించేప్పుడు మాత్రం శనీశ్వరునికి ప్రతీకగా భావిస్తారు. వినాయకుని పూజలో ఈ జమ్మి ఆకు కూడా ఉంటుంది.

**'శమీ శమయతే పాపం..**
**శమీ శత్రు వినాశనీ**
**అర్జునస్య ధనుర్ధారీ..**
**రామస్య ప్రియదర్శినీ'**
**అన్న శ్లోకాన్ని చెట్టు చుట్టూ తిరుగుతూ చదివి నమస్కారం చేసుకుంటారు.**

జమ్మి పూలు మొగ్గ దశలో పసుపు రంగులో ఉంటాయి. విరబూసే సమయానికి గులాబీ రంగులోకి మారతాయి. ఈ పువ్వు సన్నగా, పొడవుగా, త్రిభుజాకారంలో ఉంటుంది. జమ్మి అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో కూడా పెరుగుతుంది. ఈ చెట్టు వేళ్లు భూమి లోపలికి చొచ్చుకొని, నీటిని గ్రహిస్తాయి. ఈ చెట్టు మధ్యస్థంగా పెరుగుతుంది. జమ్మి ఆకులు చింత ఆకుల్లా కనిపిస్తాయి. కానీ, పరిమాణంలో అంతకన్నా చిన్నగా ఉంటాయి. జమ్మి చెట్టు ఇంట్లో నాటుకుంటే ఇల్లు ప్రశాంతంగా ఉంటుందని నమ్మకం. కొమ్మను అంటుకట్టి, విత్తనాలనునాటి ఈ చెట్లు పెంచుకోవచ్చు. జమ్మిచెట్టు జయాలను ఇచ్చేదే కాకుండా సర్వరోగ నివారణి కూడా. ఆయుర్వేద ఔషధాల తయారీలో జమ్మి ఆకు, పూలు, విత్తనాలు, బెరడు ఉపయోగపడతాయి. విరేచనాలను కట్టడి చేయడానికి ఈ ఆకులను మజ్జిగతో కలిపి తీసుకుంటారు. జమ్మి కాయల్లో అనేక పోషకాలుంటాయి. జమ్మి కాయలతో కూరలు కూడా వండుకుంటారు. ఎడారి ప్రాంత వాసులు జమ్మి కాయలు ఎండబెట్టి, వరుగులు చేసుకొని సంవత్సరమంతా వంటల్లో వాడుకుంటారు.

# రైతాంగం ఆగమాగం



ఏడాదిలో ఎంత మార్పు? సమైక్య పాలకులు దండుగన్న వ్యవసాయాన్ని కేసీఆర్ పదేండ్లలో పండుగలా మారిస్తే కాంగ్రెస్ సర్కారు కేవలం 12 నెలల్లోనే అంతా తారుమారు చేసింది. కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశపెట్టిన రైతుబంధు పెట్టుబడి సాయాన్ని చిందరవందర చేసింది. అసాధ్యమైన అర్హతలను సాకుగా చూపి లబ్ధిదారులను సగానికిపైగా తగ్గించబోతున్న సంగతి తెలిసిందే. గడిచిన వానకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి అన్నదాతలకు అందించాల్సిన రూ.26 వేల కోట్ల పంట పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టింది. రైతుకూలీలకు సైతం అందిస్తామని చెప్పిన సాయం ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి. ఇది ఒక పార్శ్వం మాత్రమే. ప్రభుత్వం మీద ఆశలుడిగిపోయి రైతు సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని కిందామీదా పడి సాగుచేసి పంటదీస్తే దాన్ని కొనుగోలు చేసే నాథుడే కరువయ్యాడు. వానకాలం సీజన్‌లో 1.56 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వస్తే అందులో సర్కారు ఇప్పటివరకు కొన్నది 47 లక్షల టన్నులు మాత్రమే. సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తామనే హామీ బోగస్‌గా మారింది. 50 లక్షల టన్నుల సన్నాల సేకరణ ప్రభుత్వ లక్ష్యం కాగా కొనుగోలు చేసింది 18.78 లక్షల టన్నులు మాత్రమే. తద్వారా తగ్గిన కొనుగోళ్ల వల్ల రైతులకు రూ.1,561 కోట్ల కోత ఏర్పడింది. ఆ కాస్త కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లించాల్సిన మొత్తంలో బకాయిలు పెట్టడం విడ్డూరం. అటు పంట పెట్టుబడి సాయంలో కోత, ఇటు ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చూపుతూ, ఆలస్యం చేస్తూ రైతులను సర్కారు తీవ్ర వేదనకు గురిచేస్తున్నది. ఇక రైతు రుణమాఫీ అనేది పెద్ద ప్రహసనంలా మారింది. రూ.2 లక్షల పైచిలుకు రుణాల మాట దేవుడెరుగు, అంతకు లోపు ఉన్న రుణాలను ఆగం పట్టించి, అంతంతమాత్రంగా అమలు చేసింది. తూతూమంత్రం రుణమాఫీతో సరిపెట్టి చేతులు దులిపేసుకుంది. గంపెడాశతో ఎదురుచూసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. భూ యాజమాన్య హక్కులకు రక్షణ కల్పించి, బదిలీని సులభతరం చేసిన ధరణి వ్యవస్థను ధ్వంసం చేసింది. మరింత మెరుగైన వ్యవస్థ తెస్తానని చెప్పి మసిపూసి మారేడుకాయ చేసింది. అంతరించిపోయిన భూ తగాదాలకు తన అనాలోచిత నిర్ణయంతో మరోసారి తెరతీసింది. ప్రాజెక్టులను పడావుపెట్టి సాగునీటి సరఫరాను అస్తవ్యస్తం చేసింది. ఇది రైతులను ఆందోళనకు గురిచేసే అంశమే. మరోవైపు కార్పొరేట్లకు కొమ్ముగాస్తూ పరిశ్రమల పేరుతో భూములు లాక్కొని ఆగమాగం చేస్తున్నది. ఇలా రైతుకు సంబంధించిన అన్ని అంశాల్లోనూ సర్కారు వైఫల్యం, వారి పట్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. దీని ఫలితంగా రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. చరిత్రలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని బీరాలు పలికే సర్కారు.. పుస్తకాల్లో పేజీలు చింపేసి తృప్తి పడుతున్నది. రైతు సమస్యల పరిష్కారంపై ఆ మాత్రం శ్రద్ధ పెడితే రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుంది.

# ఆయుధాల గర్జన ఆపండి

## ప్రపంచ దేశాలకు పోప్ క్రిస్మస్ సందేశం



ఈ పవిత్ర సంవత్సరంలో ఆయుధాల గర్జనలను ఆపే ధైర్యాన్ని కూడగట్టుకోవాలని, ప్రపంచంలో వ్యాపిస్తున్న విభజనలను అధిగమించాలని పోప్ ఫ్రాన్సిస్ అన్ని దేశాల ప్రజలకు బుధవారం క్రిస్మస్ సందేశం ఇచ్చా రు. మధ్య ప్రాచ్యం నుంచి ఉక్రెయిన్ వరకు, ఆఫ్రికా నుంచి ఆసియా వరకు విస్తరిస్తున్న విభజనవాదానికి అడ్డుకట్ట వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఏడాది క్రిస్మస్ 2025 పవిత్ర సంవత్సరంతో పాటు వచ్చింది. మన శత్రువులతోనూ విస్తృత స్థాయిలో సయోధ్య కుదుర్చుకోవాలని,ఆశావాద యాత్రికులుగా మారాలని పిలుపునిచ్చారు.

# అమ్మకు అండ బిడ్డకు భరోసా

## ప్రసూతి సెలవులు మీ హక్కు



అమ్మ కావడం ఆడవాళ్లకు ఓ వరం. ఆ వరం అందుకునేవేళ ఆనందంగా, ఆరోగ్యంగా, సౌకర్యంగా బతకాలని అందరూ కోరుకుంటారు. చట్టం కూడా దాన్నే ఆదేశిస్తుంది. పనిచేసే మహిళలకు మాతృత్వపు ఆనందం, ఆరోగ్యం దూరం కాకుండా ఉండేందుకు ప్రసూతి ప్రయోజన చట్టం చేసింది. తల్లి కాబోయే మహిళకు ప్రభుత్వ విభాగాలు, కంపెనీలు సెలవులు, వేతనం, ఇతర సదుపాయాలు కల్పించేలా రక్షణలు ఏర్పాటుచేసింది. ఉద్యోగం పోతుందనే భయం లేకుండా, పుట్టే బిడ్డతో సంతోషంగా గడపమని చెబుతున్నది. ప్రసూతి సదుపాయాల చట్టాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ప్రముఖ న్యాయ సహాయకురాలు జి. జ్యోతి రావు తెలియజేసిన వివరాలు 'జిందగీ' పాఠకుల కోసం..

### ప్రసూతి సెలవులు ఎప్పుడు తీసుకోవచ్చు?

గర్భిణిగా ఉన్నప్పుడు, ప్రసవ సమయంలో, ప్రసవం తర్వాత సెలవులు తీసుకోవచ్చు. గర్భ విచ్ఛిత్తి అయినా, కాబోయే తల్లి ఆరోగ్యం, పుట్టబోయే బిడ్డకు ఇబ్బందులున్నా డాక్టర్ల సలహా మేరకు గర్భం తీయాల్సి వస్తే.. ప్రసూతి ప్రయోజన చట్టం ప్రకారం సెలవులు పొందవచ్చు.

### ప్రసూతి సెలవులు ప్రైవేటు కంపెనీల్లోని ఉద్యోగులకు వర్తిస్తాయా?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదిమంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు/ కార్మికులు పనిచేసే ప్రైవేటు సంస్థలు, కర్మాగారాలు, గనులు, దుకాణాలకు ప్రసూతి ప్రయోజన చట్టం వర్తిస్తుంది. ఈ సంస్థల్లోని ఉద్యోగులు, కార్మికులు ప్రసూతి సెలవులు పొందడానికి అర్హులు.

### పెళ్లికాని వాళ్లు ప్రసూతి సెలవులు తీసుకోవచ్చా?

ప్రసూతి ప్రయోజన చట్టం ద్వారా సెలవులు, వేతనం, సదుపాయాలు పొందడానికి వివాహం, వైధవ్యంతో సంబంధం లేదు. గర్భధారణ అయినట్లుగా వైద్యులు ధ్రువీకరిస్తే చాలు.

### ఈ సెలవులు గరిష్ఠంగా ఎన్ని రోజులు తీసుకోవచ్చు?

అందరి ఆరోగ్య స్థితి ఒకేలా ఉండదు. అలాగే అందరి ఇళ్లలో ఒకే విధమైన పరిస్థితులు ఉండవు. తల్లి, అత్త సహకారం ఉన్న మహిళలు బిడ్డల ఆలనాపాలనా ఇంట్లో పెద్దవాళ్లకు అప్పగించి ఆఫీస్‌కి వెళ్తుంటారు. కానీ, అందరికీ ఇలాంటి పరిస్థితులు ఉండవు. మరికొంతమంది ప్రసూతి సమయంలో ఆపరేషన్ జరగడం, అనారోగ్యం బారినపడటం వల్ల త్వరగా కోలుకోరు. కాబట్టి ప్రసూతి సెలువులు ముగిసినా విధులకు హాజరయ్యే పరిస్థితి ఉండదు. ఇలాంటి ఆరోగ్య, సామాజిక సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రసూతి సెలవులు పొడిగించుకునేలా చట్టం వెసులుబాటు కల్పించింది.

### ప్రసూతి సెలవుల్లో వేతనం ఎంత ఇస్తారు?

ప్రసూతి సెలవులన్నీ వేతన సెలవులే. ప్రతి సంస్థ తమ ఉద్యోగినులకు మెడికల్ ఖర్చులు, బోనస్, పిల్లలకు పాలు ఇవ్వడానికి సదుపాయాలు కల్పించాలని ప్రసూతి ప్రయోజన చట్టం నిర్దేశిస్తున్నది. ప్రసూతి ప్రయోజనాల చట్టం స్త్రీలు ఉద్యోగాలు చేయడాన్ని ప్రోత్సహించడమే కాకుండా మాతా శిశు సంక్షేమానికి వసతులు కల్పిస్తుంది. జీతభత్యాలు, ఇంటి అద్దె, వైద్య ఖర్చులకు కోత పెట్టే హక్కు ప్రభుత్వానికి గానీ, ప్రైవేట్ సంస్థలకు గానీ లేదు. కానీ, కార్యాలయానికి హాజరయ్యేందుకు ఇచ్చే ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ లాంటి భత్యాల్లో కోత విధించవచ్చు.

### తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటే ముందే ఆఫీసుకు పోవచ్చా?

ప్రసూతి సెలవులకు గరిష్ఠ పరిమితి ఉంది. కనిష్ఠ పరిమితి అంటూ ఏమీ లేదు. ఆరోగ్యంగా ఉండి, పని చేయగలిగితే కాన్పు అయ్యే రోజు వరకు విధులకు హాజరు కావొచ్చు. ఆ తర్వాత ప్రసూతి సెలవులు తీసుకోవచ్చు. గరిష్ఠంగా సెలవులు వాడుకోదల్చుకోని వాళ్లు, ఆరోగ్యం బాగున్నవాళ్లు ప్రసూతి తర్వాత 18 వారాలు పూర్తికాక ముందే విధులకు హాజరుకావొచ్చు. ప్రసవానికి ముందు ఎనిమిది వారాలే సెలవు తీసుకోవాలనే నిబంధన ఏమీ లేదు. వైద్యులు విశ్రాంతి అవసరమని సూచిస్తే ఎనిమిది వారాల కన్నా ముందు నుంచే సెలవులు తీసుకోవచ్చు.

### సెలవులు పొడిగించుకోవచ్చా?

ప్రసూతి సెలవులు గరిష్ఠంగా 26 వారాలూ ఉపయోగించుకున్న తర్వాత అవసరాన్ని బట్టి మళ్లీ పొడిగించుకోవచ్చు. కొంతమంది ప్రసవ సమయంలో అరుదైన అనారోగ్య సమస్యలకు గురవుతారు. వాటికి చికిత్స, విశ్రాంతి ఎక్కువ అవసరం. బిడ్డకు కానీ, తల్లికి కానీ అలాంటి ఆరోగ్య సమస్యలు ఉంటే ఈ చట్టం ఎలాంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించదు. కానీ, ఆర్జిత సెలవులతో లేదా వేతనం లేని సెలవులతో ప్రసూతి సెలవులను మరో 26 వారాలు పొడిగించుకోవచ్చు. గరిష్ఠంగా 52 వారాల వరకు ఈ చట్టం ద్వారా సెలవులు పొందవచ్చు.

### సెలవులు, వేతనం ఇవ్వకపోతే ఏం చేయాలి?

ప్రసూతి సెలవులు, వేతనం వర్తించకుండా ఏదైనా సంస్థ ఉద్యోగులతో నియామక సందర్భంలో ఒప్పందం చేసుకుంటే చట్టరీత్యా నేరం. ఇలాంటి నిబంధనలతో నియామక పత్రాలు ఇస్తే వాటిని తిరస్కరించాలి. సంతకం చేయకూడదు. ఆ ఒప్పంద ప్రతిపాదన పట్ల అసమ్మతి తెలియజేస్తూ యాజమాన్యానికి ఉత్తరం రాయాలి. కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలి. లేబర్ కమిషనర్‌ని లేదా కోర్టుని ఆశ్రయించాలి. కొన్ని ప్రైవేటు సంస్థలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఈ నిబంధనలు సంపూర్ణంగా పాటించడం లేదు. ఇలాంటి సంస్థలు ప్రసూతి సెలవులు నిరాకరించినప్పుడు ప్రభుత్వ సంస్థ అయితే పై అధికారులకు ఫిర్యాదు చేయాలి. ప్రైవేటు సంస్థలు అయితే కార్మిక శాఖకు కంప్లయింట్ చేయొచ్చు. అక్కడ న్యాయం జరగకపోతే కోర్టుని ఆశ్రయించవచ్చు.

### ప్రసూతి సెలవుల చట్టం 1961

పనిచేసే మహిళలకు మానవీయ వసతులు కల్పించాలని, న్యాయపరమైన నిబంధనలు ఉండాలని, ప్రసవ సమయంలో పని నుంచి వెసులుబాటు కల్పించాలని, ప్రభుత్వం ఇతర ప్రయోజనాలు కల్పించాలని భారత రాజ్యాంగం, ఆర్టికల్ 42 స్పష్టం చేస్తున్నది. అంతర్జాతీయ కార్మిక సంస్థ 1952లో తన 103వ సమావేశంలో ప్రసూతి రక్షణ కల్పించాలని నిర్ణయించింది. దానికి లోబడి భారత ప్రభుత్వం 1961లో ప్రసూతి ప్రయోజన చట్టం తెచ్చింది. 2016లో ఈ చట్టంలో కొన్ని సవరణలు చేసింది.

# బకెట్ హ్యాట్సాఫ్












సమ్మర్ వచ్చిందంటే ఇంట్లో టోపీ ఎక్కడ పెట్టామో వెతుకుతాం. దొరక్కపోతే కొత్తది ఆర్డర్ పెట్టేస్తాం. వేసవి అవ్వగానే మళ్లీ టోపీ ఊసే ఉండదు. మరి, వింటర్ సంగతేంటి? చలి తగలకుండా వెచ్చగా ఉండాలంటే? టోపీలు ఏం లేవా? అంటే.. ఎందుకు లేవు? మంకీ క్యాప్‌లు ఉన్నాయిగా అంటారేమో!! అవి కావండోయ్%ూ% ఇప్పుడు మనం మాట్లాడుకునే టోపీలు ఇప్పటివి కాదు.. జమానా నుంచి వాడుకలో ఉన్నవి. ఏ కాలంలోనైనా హాయిగా వాడదగ్గవి. అవే 'బకెట్ హ్యాట్'లు. ఎవర్ గ్రీన్ ట్రెండ్‌గా నేటి తరాన్ని ఆకట్టుకుంటున్న ఈ బకెట్ హ్యాట్‌లకు సంబంధించిన ఫ్యాషన్ విశేషాలే ఇవి. బకెట్ హ్యాట్ అనే పేరు దాని ఆకారం నుంచి వచ్చిందే! ఇది ఒక బకెట్‌లా గుండ్రంగా ఉంటుంది. తలను అన్ని వైపుల నుంచి కప్పి ఉంచుతుంది. ముత్తాతల నాడు పాశ్చాత్య దేశాల్లో మత్స్యకారులు, రైతులు ఈ టోపీని ధరించేవారు. కాలక్రమంలో ఈ టోపీలు ఫ్యాషన్ రంగంలోకి ప్రవేశించాయి. తర్వాత రకరకాల మెటీరియల్స్‌తో తయారై, కొంగొత్త రంగులు పులుముకున్నాయి. నయా డిజైన్లు సంతరించుకొని ఫ్యాషన్ ప్రియులకు దగ్గరయ్యాయి. 19వ శతాబ్దం చివర్లో ఐర్లాండ్‌లోని మత్స్యకారులు ఎండ, వర్షం నుంచి కాపాడుకోవడానికి ఒక ప్రత్యేకమైన రకం టోపీని ధరించేవారు. ఆ టోపీలే ప్రపంచవ్యాప్తంగా ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా మారాయి. 1950 ప్రాంతంలో యూరప్ యువత ఆధునిక జీవన సంస్కృతి వైపు అడుగులు వేసింది. ఆ సమయంలో అక్కడ 'మోడ్' ఉద్యమం పురుడుపోసుకుంది. యువతను ఆకర్షించడానికి రాక్ బ్యాండ్స్ నిర్వహించేవారు. ఈ హిప్-హాప్ సంస్కృతిలో బకెట్ హ్యాట్‌కూ ప్రత్యేక స్థానం ఉంది. ర్యాపర్లు, స్ట్రీట్‌వేర్ ప్రేమికులు బకెట్ హ్యాట్‌కు తమ ట్కస్టైల్‌కు అనుగుణంగా ధరించేవారు. అలా బకెట్ హ్యాట్‌కు ఎనలేని ప్రాధాన్యం వచ్చింది. ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా మారింది.

### ఫ్యాషన్ మాత్రమే కాదు..

బకెట్ హ్యాట్ ఫ్యాషన్ మాత్రమే కాదు! ఇది వేసవిలో ఎండ నుంచి కాపాడుతుంది. అలాగే, చలికాలంలో తలను మొత్తం కప్పేసి వెచ్చగా ఉంచుతుంది. అంతేకాదు.. వాటర్ ప్రూఫ్ మెటీరియల్స్‌తో తయారైన బకెట్ హ్యాట్‌లు వానాకాలం ఇబ్బడిముబ్బడిగా అమ్ముడవుతాయి. ఇది బడ్జెట్‌లో దొరుకుతుంది. ఎలాంటి మెటీరియల్‌తో అయినా దీనిని రూపొందించొచ్చు. ట్రెండీగా కనిపించడానికి అదనపు అలంకరణలూ చేయొచ్చు. క్యాజువల్ కాలేజీ డ్రెస్‌లకూ, ఫ్యాషన్ వస్త్రశ్రేణిపైకి కూడా ఇది నప్పుతుంది. ఫార్మల్, ఇన్‌ఫార్మల్.. లుక్ ఏదైనా ఈ బకెట్ హ్యాట్ ట్కస్టైల్‌గా సెట్ అయిపోతుంది. ఓవర్ సైజ్డ్ డ్రెస్‌లకు ఇది చక్కని ఆప్షన్. నేటి తరం యువతీ యువకులు మరో అడుగు ముందుకేసి పర్యావరణహితంగా 'ప్లాంట్స్ ఫ్రెండ్లీ ఫ్యాబ్రిక్స్'తో తయారుచేసిన బకెట్ హ్యాట్స్‌ని వాడుతున్నారు. ఆర్గానిక్ కాటన్‌తో తయారుచేసిన వాటికి, రీసైకిల్ పాలిస్టర్ మెటీరియల్స్‌కి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అంతేకాదు.. తమ అభిరుచికి తగ్గట్టుగా బకెట్‌హ్యాట్‌కి అదనపు సొగసులు అద్ది 'హ్యాట్సాఫ్' అనిపించుకుంటున్నారు!

# బంధులన్నీ బంద్



ఉమ్మడి పాలనలో గోస పడ్డ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించి తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారు కేసీఆర్. అంతేకాదు, సబ్బండ వర్గాలకు ఫలాలను అందించేందుకు 'బంధు' పేరిట పలు పథకాలను ప్రారంభించారు. సాగును బాగు చేసేందుకు 'రైతుబంధు'వై ఎకరాకు ఏటా రూ.10 వేలు అందించారు. చనిపోయిన అన్నదాతల కుటుంబాలకు 'రైతుబీమా' ద్వారా రూ.5 లక్షలు సాయం చేశారు. 24 గంటల పాటు ఉచిత కరెంటు ఇచ్చి కర్షకులకు ఆదెరువయ్యారు. సమాజంలో అత్యంత పీడనకు గురైన సమాజాన్ని ఆదుకునేందుకు 'దళిత బంధు' పేరిట ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చి వారిని వ్యాపారులను చేశారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం బీసీ బంధు ద్వారా ఆర్థిక సాయం చేశారు. గొల్ల, కురుమ సోదరులకు 'గొర్రెల పంపిణీ', మైనార్టీ సోదరులకు 'మైనార్టీ బంధు' ఇచ్చారు. గర్భిణులకు కేసీఆర్ కిట్‌తో పాటు రూ.11 వేలు సాయం చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్ ఇచ్చి వారికి బంధువయ్యారు.కానీ, మార్పు పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో బంధులన్నీ బంద్ అయిపోయాయి. మాటల గారడీతో అధికారం చేజిక్కించుకున్న హస్తం పార్టీకి పైరవీల కోసం ఢిల్లీకి పోవ డం, కూల్చివేతలు, అక్రమ కేసులు తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన లేదు. ఈ నేపథ్యంలో తన పథకాల రూపంలో ప్రజల మనసుల్లో ప్రజా బంధువు గా మారిన కేసీఆరే మళ్లీ రావాలని అందరూ కోరుకుంటున్నారు.

## అమ్మకాల ఒత్తిడితో మళ్లీ నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. రూపాయి పతనంతో పాటు అమ్మకాల ఒత్తిడితో సూచీలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మెటల్, పీఎస్‌యూలో అమ్మకాలు కనిపించాయి. అదే సమయంలో చివరి సెషన్‌లో సూచీలు అమ్మకాలతో పతనమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 78,707.37 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,877.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 78,397.79కి తగ్గింది. చివరకు 67.30 పాయింట్ల నష్టంతో 78,472.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 25.80 పాయింట్లు తగ్గి.. 23,727.65 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,907 షేర్లు లాభాల్లో సాగగా.. మరో 1,926 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టైటాన్ కంపెనీ, ఎస్‌బీఐ నష్టాల్లో కొనసాగాయి. టాటా మోటార్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐషర్ మోటార్స్, బీపీసీఎల్, ఐటీసీ లాభాల్లో కొనసాగాయి. సెక్టార్లలో ఆటో, ఎఫ్‌ఎంసీజీ, ఆయిల్, గ్యాస్ రంగాల షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి. ఐటీ, మీడియా, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్‌లలో భారీగా అమ్మకాలు కనిపించాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగింది. ఇక క్రిస్మస్ సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లు మూతపడనున్నాయి. గురువారం మళ్లీ యథావిధిగా కొనసాగనున్నాయి.

## నిస్సాన్, హెూండా ఒక్క గూటికి
## ఎంవోయూ కుదుర్చుకున్న జపాన్ కంపెనీలు




జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటో రంగ సంస్థలు హెూండా, నిస్సాన్ ఒక్కటవుతున్నాయి. తాజాగా ఇరు కంపెనీలు ఓ అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. ఈ రెండింటి కలయికతో ఏర్పడబోయే కొత్త సంస్థ.. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆటో రంగ సంస్థ కానున్నది. వాహన అమ్మకాలపరంగా టయోటా, ఫోక్స్‌వాగన్ తర్వాత హెూండా-నిస్సాన్ కంపెనీయే నిలవబోతున్నది. ప్రస్తుతం మూడో స్థానంలో హ్యుందాయ్-కియా గ్రూప్ ఉన్నది. 2026 ఆగస్టుకల్లా ఈ విలీనం పూర్తికావచ్చన్న అంచనాలున్నాయి. కాగా, ఈ మెగా విలీనంలో మిట్సుబిషి మోటర్స్ కూడా భాగం కాబోతున్నది. ఈ మేరకు టోక్యోలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్పష్టమైన సంకేతాలొచ్చాయి. మిట్సుబిషిలో నిస్సాన్‌కు మెజారిటీ వాటా ఉన్న విషయం తెలిసిందే. చైనా, అమెరికా మార్కెట్లలో అమ్మకాల క్షీణత నేపథ్యంలో హెూండా, నిస్సాన్‌లు విలీనానికి సిద్ధపడడం ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఇప్పటికే ఉద్యోగ, ఉత్పత్తిలో కోతలకూ ప్లాన్ వేశాయి.

## మళ్లీ రూపాయి డౌన్
### 7 పైసలు దిగజారి 85.11 వద్దకు పతనం



దేశీయ కరెన్సీ రూపాయి విలువ మళ్లీ పడిపోయింది. గత వారం ఆల్‌టైమ్ కనిష్టానికి దిగజారిన రూపీ.. ఆ తర్వాత బాగానే కోలుకున్నట్లు కనిపించింది. కానీ సోమవారం తిరిగి నష్టాల్లోకి జారుకున్నది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద డాలర్తో పోల్చితే రూపాయి మారకం విలువ 7 పైసలు క్షీణించి 85.11 వద్ద ముగిసింది. శుక్రవారం 9 పైసలు కోలుకోగా.. అంతకుముందు రోజు గురువారం 19 పైసలు కోల్పోయి మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 85.13 వద్దకు మారకపు విలువ పతనం కావడం గమనార్హం. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వచ్చే ఏడాది వడ్డీరేట్ల కోతల్ని తగ్గిస్తామని ప్రకటించిన దగ్గర్నుంచి ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ మరింతగా పెరిగింది. దేశీయంగానూ దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెద్ద ఎత్తున ఆదరణ కనిపిస్తున్నది. ఫలితంగా డాలర్ ముందు రూపాయి ఏమాత్రం నిలవలేకపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. అలాగే భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, గ్లోబల్ మార్కెట్లలో పెరుగుతున్న ముడి చమురు ధరలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయంటూ తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. నిజానికి ఉదయం 85.02 వద్దే మొదలైనా.. ఆఖర్లో మాత్రం ఇంకా రూపీ నేలచూపులు చూసింది.

## లక్ష కోట్ల డాలర్లు దాటిన ఎఫ్‌డీఐ
## పెట్టుబడులు ఈ దేశం నుంచే టాప్ ఇన్వెస్ట్ మెంట్




పరిశ్రమలు, అభివృద్ధికి పెట్టుబడులు అవసరం. ప్రత్యేకించి మౌలిక వసతుల కల్పనకు పెట్టుబడులు కావాలి. దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిన తర్వాత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐలు) అనుమతించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2000 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ వరకూ లక్ష కోట్ల డాలర్ల మార్కును దాటాయి. తద్వారా గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా భారత్ నిలిచింది. 2000 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ వరకూ 1,09,219 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ పెట్టుబడులు వచ్చాయి. వాటిల్లో ఈక్విటీ ఇన్వెస్ట్ మెంట్లు రు.45.96 లక్షల కోట్లు (708.65 బిలియన్ డాలర్లు). మొత్తం ఎఫ్‌డీఐ పెట్టుబడుల్లో 69 శాతం పెట్టుబడులు 2014 ఏప్రిల్ %-% 2024 సెప్టెంబర్ మధ్య కాలంలో వచ్చినవే. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్థభాగంలో ఎఫ్‌డీఐ పెట్టుబడులు 26 శాతం పెరిగి 42.1 బిలియన్ డాలర్లకు చేరాయి. నాన్ డెట్ ఫైనాన్షియల్ రీసోర్సెస్ రూపంలో ఎఫ్‌డీఐ పెట్టుబడుల గ్రోత్ పెరిగింది. వీటి ద్వారా టెక్నాలజీ బదిలీ, ఉద్యోగ అవకాశాల కల్పన పెరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ త్రైమాసికంలో మొత్తం 19.81 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ పెట్టుబడులు వస్తే వాటిల్లో 13.61 బిలియన్ డాలర్లు ఈక్విటీ పెట్టుబడులే కావడం గమనార్హం. ఎఫ్‌డీఐ పెట్టుబడుల్లో మారిషస్ నుంచి 25 శాతం పెట్టుబడులు వచ్చాయి. 2000 ఏప్రిల్ %-% సెప్టెంబర్ 2024 మధ్య మారిషస్ ద్వారా 177 బిలియన్ డాలర్ల పెట్టుబడులు భారత్ లోకి వచ్చాయి. రెండో స్థానంలో సింగపూర్ నిలిచింది. మొత్తం ఎఫ్‌డీఐ పెట్టుబడుల్లో 167.5 బిలియన్ డాలర్లతో సింగపూర్ వాటా 24 శాతం ఉంటుంది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్థభాగంలో మారిషస్‌ను దాటేసిన సింగపూర్ 7.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను భారత్ కు తరలించింది. భారత్ తో మారిషస్, సింగపూర్ ప్రభుత్వాలకు అనుకూల పన్ను ఒప్పందాలు ఉండటం దీనికి మారో కారణం.

# దేశీయ స్టాక్ మార్కెట్‌లో భారీగా పెరిగిన ఇన్వెస్టర్లు
# 39 రెట్లు డీమ్యాట్ అకౌంట్లు పెరిగాయన్న ఎస్‌బీఐ రిపోర్ట్




దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. దాంతో డీమ్యాట్ అకౌంట్ల సంఖ్య గణనీయంగా పెరగడాన్ని బట్టి తెలుస్తున్నది. గత పదేళ్లలో కొత్త డీమ్యాట్ అకౌంట్ల సంఖ్య 39 రెట్లు పెరిగిందని ఎస్‌బీఐ నివేదిక పేర్కొంది. 2014లో దేశంలో 10లక్షల డీమ్యాట్ అకౌంట్లు తెరువగా.. 2024 అక్టోబర్ నాటికి రికార్డు స్థాయిలో 3.91కోట్లకు చేరింది. ఈ ఏడాది కొత్త డీమ్యాట్ ఖాతాల సంఖ్య నాలుగు కోట్లు దాటుతుందని అంచనా. 2021 క్యాలెండర్ ఇయర్ నుంచి ఏటా దాదాపు మూడుకోట్లకుపైగానే డీమ్యాట్ ఖాతాలు ఓపెన్ అవుతున్నాయని.. అంటే ఏటా పెద్ద సంఖ్యలో ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్‌లోకి చేరుతున్నట్లుగా నివేదిక పేర్కొంది. 2013-14లో 2.20 కోట్లుగా ఉన్న డీమ్యాట్ ఖాతాల సంఖ్య 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి 15 కోట్లు దాటుతుందని నివేదిక తెలిపింది. ఇందులో ఎన్ఎస్‌ఈ ఇన్వెస్టర్ల సంఖ్య 9.2 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు డీమ్యాట్ ఖాతాల సంఖ్య 17.76 కోట్లకు పెరిగింది.

**ఆరు రెట్లు పెరిగిన ఎన్ఎస్‌ఈ మార్కెట్ క్యాపిటల్..**

మార్కెట్‌లో ఇన్వెస్టర్ల సంఖ్య పెరగడంతో 2013-14 ఆర్థిక సంవత్సరం నుంచి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (%చీూజు%) మార్కెట్ క్యాపిటల్ ఆరు రెట్లు పెరిగింది. 2013-24లో ఎన్ఎస్‌ఈ మార్కెట్ క్యాపిటల్ రూ.73,000 కోట్లు కాగా.. 2024-25 నాటికి అది రూ.441 లక్షల కోట్లకు పెరిగింది. ఎన్ఎస్‌ఈలో ఒక్కో ఇన్వెస్టర్ సగటు పెట్టుబడి ఒకటిన్నర రెట్లు పెరిగింది. 2013-14లో ప్రతి పెట్టుబడిదారుడు సగటున రూ.19,460 పెట్టుబడి పెట్టగా.. ఇప్పుడు అది 2024-25లో రూ.30,742కి ఎగిసింది. 2013-14 నుంచి 2024-25 అక్టోబర్ వరకు రైట్స్ ఇష్యూ, ఐపీఓ, ఇతర అంశాల ద్వారా 10 రెట్లు అధికంగా నిధులు సమీకరించారు. 2014లో ఇది రూ.12,008 కోట్లు కాగా, ఈ ఏడాది అక్టోబర్ నాటికి రూ.1.21 లక్షల కోట్లకు పెరిగింది. 2013-14లో మొత్తం 56 ఇష్యూలు జారీ చేయగా, ఇప్పుడు వాటి సంఖ్య 302కి పెరిగింది. వెస్టర్న్ స్టేట్స్ అత్యధిక మూలధనాన్ని (54శాతం) సేకరించాయి. ఉత్తర భారతదేశానికి చెందిన కంపెనీలు 23.18శాతం మొత్తాన్ని సమీకరించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 4.85 కోట్ల కొత్త సిప్ ఖాతాలు తెరవగా.. 2017-18లో వాటి సంఖ్య 1.16 కోట్లుగా ఉంది. ఈ కాలంలో సిప్ ద్వారా పెట్టుబడి పెట్టిన మొత్తం 2017-18లో రూ.67,000 కోట్ల నుంచి రూ.1.85 లక్షల కోట్లకు చేరింది.

# ఎట్టకేలకు లాభాలు.. కోలుకున్న స్టాక్ మార్కెట్లు



### సెన్సెక్స్ 499, నిఫ్టీ 166 పాయింట్ల వృద్ధి

దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు కోలుకున్నాయి. గత వారం మొత్తంగా నష్టాల్లోనే కొట్టుమిట్టాడిన సూచీలు.. ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. సోమవారం ఉదయం ఆరంభం నుంచే మదుపరులు పెట్టుబడులకు పెద్దపీట వేశారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 498.58 పాయింట్లు లేదా 0.64 శాతం పుంజుకొని 78,540.17 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 876.53 పాయింట్లు ఎగబాకింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 165.95 పాయింట్లు లేదా 0.70 శాతం ఎగిసి 23,753.45 వద్ద స్థిరపడింది. దీంతో 5 రోజుల వరుస నష్టాలకు తెరపడినట్లైంది.

**మెరిసిన బ్యాంకింగ్ షేర్లు**

బ్యాంకింగ్ రంగ షేర్లు మెరిశాయి. మదుపరులను అమితంగా ఆకట్టుకోవడంతో ఈ ఇండెక్స్ 1 శాతం పెరిగింది. మెటల్, చమురు-గ్యాస్ రంగాల షేర్లూ ఎగిశాయి.

**శనివారమైనా.. బడ్జెట్ రోజున ట్రేడింగ్**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అయితే ఇది శనివారం అవుతున్నది. సాధారణంగా శని, ఆదివారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు దినాలు. కానీ ఫిబ్రవరి 1 శనివారమైనా.. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వార్షిక బడ్జెట్ ప్రకటించనుండటంతో ఆ రోజున మార్కెట్లు ఎప్పట్లాగే ట్రేడ్ అవుతాయని అటు బీఎస్‌ఈ, ఇటు ఎన్ఎస్‌ఈ వర్గాలు సోమవారం స్పష్టం చేశాయి. ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 3:30 వరకు ట్రేడింగ్ ఉంటుందని ఓ సర్క్యులర్‌లో పేర్కొన్నాయి. కాగా, గతంలో 2015 ఫిబ్రవరి 28, 2020 ఫిబ్రవరి 1లో కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రకటించినప్పుడు అవి శనివారాలే. అయినా మార్కెట్లు నడిచాయి. 2001లో కేంద్ర బడ్జెట్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే సమయం సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 11 గంటలకు మారిన దగ్గర్నుంచి స్టాక్ మార్కెట్లు బడ్జెట్ ఏ రోజైతే ఆ రోజు తప్పక ట్రేడింగ్‌ను జరుపుతూ వస్తున్నాయి.

# భారీ లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు.. ఇవే టాప్ 5 స్టాక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం భారీ పతనం తర్వాత, మార్కెట్ కొంత స్థిరత్వాన్ని ఆశించింది. ఈ క్రమంలో సోమవారం (డిసెంబర్ 23) గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాల నేపథ్యంలో బలమైన ప్రారంభంతో మొదలైంది. ఈ నేపథ్యంలో ఉదయం 9.30 గంటల సమయానికి %బీూజు% సెన్సెక్స్ 526.78 పాయింట్లు పెరిగి 78,568.37 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 50 ఇండెక్స్ 146.50 పాయింట్లు పుంజుకుని 23,734 పరిధిలో ఉంది. ఇదే సమయంలో బ్యాంక్ నిఫ్టీ 491 పాయింట్లు పెరుగగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 60 పాయింట్లు లాభపడి 59,943 పరిధిలోకి చేరింది.

**ఇవే టాప్ 5 స్టాక్స్...**

ఈ క్రమంలో మెటల్, ఎస్‌బీఎఫ్‌సీ షేర్ల పెరుగుదల నుంచి మార్కెట్‌కు మద్దతు లభిస్తోంది. గ్యాస్ స్టాక్‌లు, బీమా షేర్లలో స్వల్ప బలహీనత నెలకొంది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా మంచి వృద్ధిని నమోదు చేశాయి. ఈ క్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్, %జీూజు% స్టీల్, %ఇండ్‌జీఇ% బ్యాంక్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్ కంపెనీల షేర్లు టాప్ 5 లాభాలలో ఉండగా, %బీడీ×% లైఫ్ ఇన్సూరెన్స్, సిప్లా, హీరో మోటోకార్ప్, అపోలో హాస్పిటల్, %బీూజు% సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. దీంతో మదుపరులు కొన్ని నిమిషాల వ్యవధిలోనే కొన్ని లక్షల కోట్ల రూపాయలను సంపాదించారు.

**ఈ కంపెనీల షేర్లు కూడా..**

ఆటో షేరు ధర ఈరోజు మంచి డిమాండ్‌లో ఉంది. దీని ఒక్కో షేరు ఇంట్రాడేలో గరిష్టంగా రూ.1,725ను తాకింది. ఎన్‌బీఎఫ్ ద్వారా రూ. 2,000 కోట్లను సేకరించే ప్రణాళికల నేపథ్యంలో పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ 2.7% పెరిగింది. పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ రూ. 2,000 కోట్ల విలువైన సురక్షితమైన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లను జారీ చేయాలని యోచిస్తోంది. అజంతా ఫార్మా దయాగ్నోస్టిక్స్‌లో 7.61 వాటాను కొనుగోలు చేసిన తర్వాత ఫోర్టిస్ హెల్త్‌కేర్ దాదాపు 1.5% పడిపోయింది. ఫోర్టిస్ హెల్త్‌కేర్ అజంతా దయాగ్నోస్టిక్స్‌లో 7.61 శాతం ఈక్విటీ వాటాను రూ.429 కోట్లకు కొనుగోలు చేసింది. ఆర్బిటర్ గనేల్ కోసం రూ. 7,629 కోట్ల ఒప్పందంపై సంతకం చేయడంతో లార్సెన్ %ఁ% టూబ్రో 1.6% పెరిగింది.

**ది ఇండియా సిమెంట్స్ షేర్లు జూమ్...**

ది ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ కొనుగోలుకు కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపిన తర్వాత సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో ఇండియా సిమెంట్స్ షేర్ ధర 11% పెరిగి కొత్త 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకుంది. ప్రతిపాదిత ఏర్పాటులో అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ షేర్హోల్డర్ల నుంచి ది ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 32.72 శాతాన్ని కొనుగోలు చేయడంతో పాటు 26% వరకు కొనుగోలు చేస్తుంది. ఈ క్రమంలో బీఎస్‌ఈలో ఒక్కో షేరు రూ. 376.3 వద్ద ఇంట్రాడేలో గరిష్ఠాన్ని నమోదు చేసింది.

# పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ తగ్గిన గోల్డ్, సిల్వర్ రేట్లు



దేశంలో ఈ రోజు బంగారం ధరలు [illegible] ... రూ.71,140కు చేరింది. ఇక వెండి ధరల గురించి మాట్లాడితే కిలో వెండి ధర రూ. 91,400గా ఉంది. ఇది నిన్నటితో పోల్చితే వెయ్యి రూపాయలు [illegible] ... ఏ రేట్లు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్లు, 22 క్యారెట్లు)**

ఢిల్లీలో రూ. 77,440, రూ. 70,990
హైదరాబాద్‌లో రూ. 77,440, రూ. 70,990
విజయవాడలో రూ. 77,440, రూ. 70,990
చెన్నైలో రూ. 77,440, రూ. 71,040
ముంబైలో రూ. 77,440, రూ. 70,990
వడోదరలో రూ. 77,490, రూ. 71,040
కేరళలో రూ. 77,440, రూ. 70,990
కోల్‌కతాలో రూ. 77,440, రూ. 70,990
బెంగళూరులో రూ. 77,440, రూ. 70,990
పూణేలో రూ. 77,440, రూ. 70,990

**దేశంలో వెండి ధరలు (కిలో)**

హైదరాబాద్‌లో రూ. 98,900
తిరువనంతపురంలో రూ. 98,900
విజయవాడలో రూ. 98,900
చెన్నైలో రూ. 98,900
సూరత్‌లో రూ. 91,400
ముంబైలో రూ. 91,400
కోల్‌కతాలో రూ. 91,400
ఢిల్లీలో రూ. 91,400
సూరత్‌లో రూ. 91,400
ముంబైలో రూ. 91,400

కేరళలో ఇలా తెలుసుకోవడం ఎలా?
వడోదర గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్క్ ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్లపై 958, 22 క్యారెట్లపై 916, 21 క్యారెట్లపై 875, 18 క్యారెట్లపై 750 అని ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. [illegible] ... 91 శాతం స్వచ్ఛమైనది.

**గమనిక:** పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

విజేత



# రైతుకు లేని భరోసా



పులి-బంగారు కంకణం కథ అందరికీ తెలిసిందే. కంకణానికి ఆశపడి పులి దగ్గరకు వెళ్లామో అంతే సంగతులు. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితిని పోల్చి చూపేందుకు ఇంతకు మించిన కథ మరొకటి ఉండదనిపిస్తున్నది. అధికార దాహంతో ఉన్న కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు గుప్పించి, అన్నివర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. కేసీఆర్ పాలనలో స్వర్ణయుగం చూసిన రైతులకు ఇంకా మరేదో ఇస్తానని మాయమాటలు చెప్పింది. రైతుబంధును రైతుభరోసాగా మార్చి రెండు వేలు ఎక్కువే ఇస్తానని నమ్మబలికింది. తీరా గెలిచిన తర్వాత అన్నివర్గాలకూ కుచ్చుటోపీ పెట్టినట్టుగానే అన్నదాతలనూ మోసం చేసింది. పెంచుడు మాటేమో గానీ ఉన్న పెట్టుబడి సాయం ఊడిపోతుందని ఓటు చేజార్చుకున్న తర్వాత తెలిసి వచ్చింది రైతన్నలకు. ఎదురుచూసి.. నీల్గి.. నీరసించిన తర్వాత ఇప్పుడు అసలు సంగతి బయటపెట్టింది. అప్పుడు ఇంతిస్తా, అంతిస్తా అని కోతలు కోసింది. ఇప్పుడు అనర్హుల పేరిట కొర్రీలతో కోతలు కోస్తున్నది. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం నుంచి అరువు తెచ్చుకుని మరీ అర్హతలు ప్రకటిస్తున్నది. ఆ పథకం నిబంధనలను అసెంబ్లీ ముందుంచి మరీ విధేయత చాటుకున్నది. రైతుబంధు స్థానంలో తెచ్చిన రైతుభరోసా వల్ల లబ్ధిదారుల సంఖ్య భారీగా తగ్గిపోతుంది. కుటుంబంలో ఎంతమంది రైతులున్నా ఒక్కరికే సాయం ఇస్తారట. ఆదాయ పన్ను కట్టేవారు కుటుంబంలో ఒక్కరున్నా పంట పెట్టుబడి ఇవ్వరట. ప్రజాప్రతినిధు లు, ప్రభుత్వ ఉద్యోగులు, లాయర్లు, డాక్టర్లు అంటూ చాంతాడంత జాబితా తయారు చేశారు. చివరికి కుటుంబంలో ఇంజినీర్లున్నా మొండిచెయ్యేనట. ఈ కొర్రీల జాబితా వెనకున్న ఉద్దేశం తెలుసుకోవడం అంత కష్టమేమీ కాదు. వీలైనంత మందికి పెట్టుబడి సాయం ఎగ్గొట్టేందుకు సర్కారు యోచిస్తు న్నట్టు కనిపిస్తున్నది. రైతుబంధు లబ్ధిదారుల్లో దాదాపు 86 శాతం మేర చిన్న, సన్నకారు రైతులేనని అందరికీ తెలిసిన విషయమే. ఒకవేళ పెద్ద రైతులను తొలగిస్తున్నారనుకున్నా కోత 14 శాతం మించరాదు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు లబ్ధిదారులు సీజన్‌కు 70 లక్షల దాకా ఉండేవారు. తాజాగా ప్రభుత్వం విధిస్తున్న కోతల వల్ల వారి సంఖ్య 30 లక్షలకు పడిపోతుంది. అంటే సగానికి పైగా రైతులు ఎగిరిపోతారన్న మాట. సర్కారు మోసకారి లెక్కలతో 50 శాతానికి పైగా రైతులకు ఎగనామం పెడుతుండటం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పంటపెట్టుబడి సాయం నేరుగా రైతులకు అందించే వినూత్న పథకం రైతుబంధుతో రాష్ట్రంలో వ్యవసాయం ముఖచిత్రమే మారిపోయింది. రాష్ట్రం దేశానికే అన్నపూర్ణగా మారింది. ఇది బీఆర్ఎస్ చెప్పుకొంటున్న సంగతి కాదు. స్వయంగా సర్కారే అసెంబ్లీ సాక్షిగా వెల్లడించిన వాస్తవం. మరి అదే సర్కారు సాయంలో కోతలు పెడుతూ రైతును, రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నది? స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ సర్కారు హఠాత్తుగా రైతుభరోసా మాట ఎత్తుకోవడం హాస్యాస్పదం. ఇచ్చినట్టు కాదు, ఇవ్వనట్టు కాదు అన్నట్టుగా అరకొరగా అమలు చేసి అయిందనిపించుకునే పనిలో సర్కారు ఉన్నదన్నది స్పష్టమే. కానీ, రైతులను పదే పదే మోసం చేయడం సాధ్యపడదనే వాస్తవాన్ని సర్కారు గుర్తిస్తే మంచిది.

## రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే



మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోపాటు వ్యాయామం చేయాలన్న సంగతి తెలిసిందే. అయితే చాలా మంది ఉదయం నిద్ర లేచేందుకు బద్ధకం వహిస్తుంటారు. దీంతో సాయంత్రం సమయంలో వ్యాయామం చేస్తుంటారు. కానీ వ్యాయామం ఉదయం చేస్తేనే ఎక్కువ ఫలితం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఉదయం ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల శరీరం ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుందని వారు అంటున్నారు. ఇక ఉదయం పరగడుపునే రన్నింగ్ చేయడం వల్ల అద్భుతమైన లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. పరగడుపునే రన్నింగ్ చేస్తే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని, అలాగే అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చని వారు చెబుతున్నారు.

### కొవ్వు వేగంగా కరుగుతుంది..

రోజూ ఉదయం ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని కొవ్వు మరింత వేగంగా కరుగుతుంది. కండరాలు, ఇతర ప్రదేశాలలో ఉండే గ్లూకోజ్ నిల్వలు త్వరగా ఖర్చవుతాయి. దీంతో శరీరం శక్తి కోసం కొవ్వు మీద ఆధారపడుతుంది. కనుక ఉదయం కాస్త సేపు రన్నింగ్ చేసినా చాలు ఎక్కువ మొత్తంలో కొవ్వు కరిగిపోతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. త్వరగా బరువు తగ్గాలని చూస్తున్నవారు ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే ఫలితం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ విధంగా చేయడం వల్ల ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత సులభంగా గ్రహిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు రోజూ రన్నింగ్ చేస్తే డయాబెటిస్‌ను వెనక్కి మళ్లించే చాన్స్ ఉంటుందని అంటున్నారు.


### కండరాల దృఢత్వం..

ఇక ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల కండరాలు సైతం దృఢంగా మారుతాయి. దీంతో కండరాలు మరింత శక్తిని వినియోగించుకుంటాయి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్ధకం తగ్గుతుంది. నీరసం, అలసట ఉండవు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా యాక్టివ్ గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట అనిపించదు. కొందరికి శరీరంలో ఎంత ప్రయత్నించినా కరగని మొండి కొవ్వు ఉంటుంది. అది సైతం ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల కరిగిపోతుంది. దీంతో త్వరగా బరువు తగ్గవచ్చు.

### మానసిక ఆరోగ్యానికి..

ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. చక్కగా నిద్ర పడుతుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారు రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే ఎంతో మేలు జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీంతో హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి. ఇది స్త్రీ, పురుషుల్లో సంతానం కలిగే అవకాశాలను పెంచుతుంది. సంతానం కోసం చూస్తున్న దంపతులు ఉదయం రన్నింగ్ చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని సైంటిస్టులు సైతం చెబుతున్నారు. ఇలా రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## సూర్యుడికి అతి సమీపంగా పార్కర్ ప్రోబ్ చరిత్ర సృష్టించనున్న నాసా స్పేస్‌క్రాఫ్ట్



నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు చరిత్ర సృష్టించనున్నది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ సూర్యుడికి అత్యంత సమీపంగా వెళ్లనున్నది. అతిభయంకరమైన వాతావరణం, రేడియేషన్‌ను తట్టుకుని ఆ వ్యోమనౌక .. సూర్యుడి సమీపానికి వెళ్తున్నది. డిసెంబర్ 24వ తేదీన సూర్యుడి బహ్యావలయమైన కరోనాకు సమీపంగా పార్కర్ ప్రోబ్ వెళ్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భగభగ మండే భానుడికి సమీపంగా ఉన్న కారణంగా.. ఆ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి కొన్ని రోజుల పాటు సిగ్నల్స్ అందవని తెలిసింది. ఒకవేళ సూర్యడి అగ్నితాపాన్ని తట్టుకుంటే, ఆ స్పేస్‌క్రాఫ్ట్ డిసెంబర్ 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కరోనా లేయర్‌కు సమీపానికి వెళ్లడం వల్ల సూర్యుడు ఎలా పనిచేస్తాడన్న అధ్యయనాన్ని మరింత లోతుగా విశ్లేషించే అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శతాబ్దాలుగా సూర్యుడి గురించి ప్రజలు స్టడీ చేశారని, కానీ అతి సమీపం నుంచి ఆ వాతావరణాన్ని ఎవరూ అనుభవించలేదని నాసా శాస్త్రవేత్త డాక్టర్ నికోలా ఫాక్స్ తెలిపారు. 6 లక్షల 92 వేల కిలోమీటర్ల వేగంతో పార్కర్ ప్రోబ్ ప్రయాణిస్తోంది. సూర్యుడి కరోనాకు సమీపంగా వెళ్తున్న సమయంలో.. పార్కర్ ప్రోబ్ మెషిన్ సుమారు 982 డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకోవాల్సి ఉంటుంది. 2018లో పార్కర్‌ను తొలిసారి ప్రయోగించారు. ఇప్పటికే ఆ స్పేస్‌క్రాఫ్ట్ 21 సార్లు సూర్యుడిని చుట్టేసింది. సుమారు 4.5 ఇంచుల కార్బన్ కంపోజిట్ షీల్డ్ ఉన్న పార్కర్ స్పేస్‌క్రాఫ్ట్.. చాలా వేగంగా కరోనాను తాకి మళ్లీ బయటి వాతావరణంలోకి రానున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కరోనా చాలా వేడిగా ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ ఎందుకు అక్కడ వాతావరణం అలా ఉందో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఖగోళశాస్త్రవేత్త డాక్టర్ జెన్నిఫర్ మిల్లార్డ్ తెలిపారు. సూర్యుడి కేంద్రానికి 6.1 మిలియన్ల కిలోమీటర్ల దూరం నుంచి పార్కర్ ప్రయాణించనున్నది.

# ఆగండి.. తొందరొద్దు




## ఆరోగ్య బీమా క్లెయిముల్లో తెలివిగా వ్యవహరించండిలా

ప్రస్తుతం ఆరోగ్య బీమాపై అందరిలోనూ అవగాహన పెరిగింది. ఎప్పుడు, ఎవరికి ఏమవుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్న మనకు బీమా.. కొండంత అండగానే చెప్పాలి. అయితే ఈ బీమా క్లెయిముల్లో మాత్రం చాలామంది తొందరపాటుతో వ్యవహరిస్తున్నారు. దీంతో బీమా ప్రయోజనాలను పాలసీదారులు పెద్ద మొత్తంలో కోల్పోవాల్సి వస్తున్నది. ముఖ్యంగా ఈ శీతాకాలంలో శ్వాసకోశ, చర్మ సంబంధ సమస్యలు, ఇన్ఫెక్షన్లు సహజం. అందుకే కంగారుపడి ప్రతీ చిన్న అవసరానికీ బీమానే ప్రత్యామ్నాయంగా చూడవద్దు. క్లెయిములకు వెళ్లవద్దు. అనారోగ్యం బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోండి. సమస్య ముదిరితే వైద్యుల సలహా మేరకే పెద్ద ఖర్చులకు మాత్రమే బీమాను వినియోగిస్తే మంచిది. అసలు ఆరోగ్య బీమాలో క్లెయిములు లేకపోతే వచ్చే లాభాలెంటో తెలుసా?

### నో-క్లెయిం బోనస్

ఆరోగ్య బీమా తీసుకున్నాక తర్వాతి రెన్యువల్ వరకు ఆ బీమాను ఉపయోగించకపోతే.. అందుకుగాను బీమా సంస్థలు పాలసీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలే ఈ నో-క్లెయిం బోనస్‌లు. వీటిలో క్యుములేటివ్ బోనస్, ప్రీమియంపై డిస్కౌంట్లుంటాయి.

### క్రమేణా పైపైకి

తొలి సంవత్సరం ఎలాంటి క్లెయిములు లేకపోతే మలి సంవత్సరం పాలసీ తీసుకునేటప్పుడు అంతే మొత్తానికి బీమా కవరేజీ 10 శాతం మేర పెరుగుతుంది. ఉదాహరణకు రూ.20 వేలు చెల్లించి రూ.20 లక్షల పాలసీని తీసుకున్నారు. తొలి ఏడాది కాలంలో ఏ క్లెయిం చేయలేదు. దీంతో రెండో ఏడాదీ అదే రూ.20 వేలకు రూ.22 లక్షల బీమా కవరేజీ లభిస్తుంది. ఇక్కడ నో-క్లెయిం బోనస్ రూ.2 లక్షలు (10 శాతం) అన్నమాట. ఇలా తర్వాతి సంవత్సరాల్లోనూ రూ.2 లక్షల చొప్పున బీమా కవరేజీ పెరుగుతూపోతుంది. వీటినే క్యుములేటివ్ బోనస్‌లు అంటారు.

### రాయితీలుజి

ప్రతి సంవత్సరం క్లెయిములు లేకపోతే ఆ పాలసీదారులకు ఇన్సూరెన్స్ సంస్థలు.. బీమా ప్రీమియంలపై రాయితీలనూ అందిస్తాయి. రెన్యువల్ సమయంలో ఈ తగ్గింపులను అందుకోవచ్చు. ఉదాహరణకు రూ.20 లక్షల ఆరోగ్య బీమాను రూ.20 వేలు పెట్టి తీసుకున్నారు. తొలి ఏడాది ఎలాంటి క్లెయిం చేయలేదు. దీంతో మీ ప్రీమియంలో 10 శాతం తగ్గింపు లభిస్తుంది. అంటే తర్వాతి సంవత్సరం రూ.18 వేలు చెల్లిస్తే చాలు. రూ.20 లక్షల కవరేజీ వస్తుంది. ఇలా తర్వాతి సంవత్సరాలకూ నిబంధనలకు లోబడి 10 శాతం తగ్గింపులు వర్తిస్తాయి.

### చివరగా..

చిన్నచిన్న వాటికే క్లెయిములు చేస్తే ఆరోగ్య బీమా ద్వారా పొందే ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు, ఇతరత్రా సీజనల్ వ్యాధులకు ఆరోగ్య బీమాలను ఉపయోగించుకోవడం మానేయండి. పెద్ద సమస్యలు ఎదురైతేనే బీమాను వాడుకోండి. అలాగే ఆరోగ్యంగా ఉన్నప్పుడే బీమాలను తీసుకోండి. బీపీ, షుగర్ వంటివి వచ్చాక తీసుకుంటే ప్రయోజనాలకు కోతలు తప్పవు. ఆరోగ్య బీమా తీసుకునేటప్పుడు వాస్తవాలను వెల్లడించండి. ప్రీమియంలను రెగ్యులర్‌గా చెల్లించండి. నిజాలను దాస్తే ఇబ్బందులు తప్పవు. నో-క్లెయిం బోనస్‌లు..

# భారతీయ సినీ మంథన్ బెనెగల్



శ్యాం బెనెగల్.. ఈ పేరు తెలియని సినిమా అభిమాని ఉండరనడంలో అనుమానం లేదు. ఆయన భారతీయ సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ దర్శకుడు. 'అంకుర్, నిషాంత్, మంథన్, భూమిక' చిత్రాలతో సినీ రంగంలో కొత్త ఒరవడిని సృష్టించారు. అంతర్జాతీయ చిత్ర పరిశ్రమకు ఎన్నో సేవలందించిన ఆయన అనారోగ్యంతో నిన్న సాయంత్రం ముంబైలో మరణించారు. 2019లో శ్యాం బెనెగల్‌ను ముంబైలో కార్టూనిస్టు చిలువేరు మృత్యుంజయ్ ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో బెనెగల్ గత జ్ఞాపకాలను పంచుకున్నారు. 1985లో తీసిన సుస్మన్ సినిమా చిత్రీకరణ సందర్భంలో చిలువేరు రామలింగంతో ఉన్న మధురమైన జ్ఞాపకాలను యాదిచేసుకున్నారు. ఆ ఇంటర్వ్యూ 2019, నవంబర్ 3న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైంది. శ్యాం బెనెగల్‌కు నివాళిగా ఆ ఇంటర్వ్యూ యథాతథంగా ముంబైలో థాడ్‌దేవ్ రోడ్డు. ఎవరెస్టు బిల్డింగ్.. రెండో ఫ్లోర్‌లో ఆఫీసు.. లోపలికి వెళ్లగానే ఎడమవైపు.. పెద్ద సుస్మన్ సినిమా పోస్టర్.. కుడివైపు అంకుర్ నిషాంత్ పోస్టర్లు. కొంచెం ముందుకువెళ్లి డోర్ తీయగానే దర్శకుడు శ్యాం బెనగల్. అభిముఖంగా తపస్సు చేసుకుంటున్నట్టున్నారు. ఒంటరిగా 85 ఏండ్ల వయసులో ఎంతో ఎనర్జెటిక్‌గా కనిపిస్తున్నారు. చుట్టూ బోలెడు పుస్తకాలు, కాగితాలు, ఫొటోల మధ్య షేక్ ముజీబుర్ రెహ్మాన్ లైఫ్‌స్టోరీ మీద స్క్రిప్ట్ రాసుకునే పనిలో ఉన్నారు. ముజీబుర్ రెహ్మాన్ కూతురు ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రిక్వెస్ట్ మీద ఈ సినిమా తీసే పనిలో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఈ పని తప్ప వేరే ధ్యాస లేదు. అయినప్పటికీ సుమారు గంటన్నర సమయం కేటాయించారు. సినిమా, తెలంగాణ పల్లె,హైదరాబాద్, భాష రకరకాల అంశాల మీదసుదీర్ఘమైన జ్ఞాపకాలను పంచుకున్నారు. 1985లో భూదాన్ పోచంపల్లిలో, అలాగే ముక్తాపూర్ గ్రామంలో నేత కార్మికుల ఇతివృత్తం మీద తీసిన సినిమాను బెనగల్‌కు గుర్తుచేశాను. అప్పుడు నేను ఐదో తరగతి. చేనేత కార్మికుల సమస్యలు, సహకార సంఘాల వైఫల్యం, దళారుల దౌర్జన్యంతో అరుదైన చేనేత కళ ఎలా చితికిపోతున్నదో సుస్మన్ సినిమా చూపెడుతుంది. ఆ సినిమా షూటింగ్ కోసం ఓంపురి, షబానా అజ్మీ, పల్లవి జోషి.. మా ఇంట్లోనే రిహార్సల్స్ చేసేవారు. మా ఇంట్లోనే బస. మా వీధి జాతరలా ఉండేది. బట్టలపై రాజకీయ నేతలను నేయడం, కొత్త డిజైన్లను సృష్టించడం, కుట్టులేకుండా మూడు కొంగుల చీర, సుస్మన్ సినిమా కోసం పచ్చీసు కుర్తా పైజామా, మగ్గంపై నేసే నేత కళాకారుడైన మా నాయన చిలువేరు రామలింగం సహాయం ఎలా తీసుకున్నారో శ్యాంబెనగల్ చెప్తూ పోయారు. సుస్మన్ స్క్రిప్ట్ వర్క్ మా ఇంట్లో కూడా జరిగింది. సుస్మన్ సినిమా ప్రధాన పాత్రధారుడు ఓంపురికి మా నాయన మగ్గం నేయడం నేర్పించడమే కాకుండా, ఓంపురి పాత్రకు మా నాయనను రిఫరెన్స్‌గా తీసుకున్న విషయం చెప్పారు. బోనాల పండుగ రోజు మా నాయన బండి మీద మగ్గం నేస్తూ గుడికి వెళ్లేలోపు చీర పూర్తిచేసి అమ్మవారికి అప్పటికప్పుడే కట్టించే మా ఊరి సంప్రదాయాన్ని సుస్మన్ సినిమాలో ఓంపురికి అన్వయిస్తూ చిత్రీకరించిన విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది. బెంగాల్ నుంచి మృణాల్‌సేన్, సత్యజిత్ రాయ్, కేరళ నుంచి ఆదూర్ గోపాలకృష్ణన్ కన్నడ నుంచి పట్టాభి రామిరెడ్డి (సంస్కార చండమార్త ఫేం), గిరీశ్ కాసరవల్లి, గిరీశ్ కర్నాడ్.. ఈ కోవకు చెందిన సూపర్ క్లబ్ డైరెక్టర్లు అద్భుతమైన ఆర్ట్ ఫిల్మ్‌లను తీస్తున్నారు. అవి ఇంటెలెక్చువల్ సినిమాలు. మామూలు ప్రేక్షకులకు ఎన్నటికీ చేరలేవు. ఇటు డబ్బు దండుకునే పక్కా కమర్షియల్ సినిమాలు, ఫైట్లు, క్లబ్ డాన్సులు, బూతు పాటలతో వేడి వేడి పకోడిలా జనాలను ఊపేస్తున్న కాలం అది. అంత ఆర్టూ పనికి రాదు. ఇంత పచ్చి వ్యాపార సెక్సిజమూ కూడదు. మధ్యే మార్గం ఉందా? కచ్చితంగా ఉంది. ఆ మిడిల్ ఆఫ్ ద రోడ్ ఫిల్మ్‌ను, టెక్నిక్‌ను కనిపెట్టినవారు శ్యాంబెనగల్. అప్పటిదాకా యాడ్ ఫిల్మ్ తీసుకుంటున్న శ్యాంబెనగల్‌ను గుజరాత్ వైట్ రెవొల్యూషన్ పితామహుడు వర్గీస్ కురియన్ పిలిచారు. ఇక్కడ కో-ఆపరేటివ్ పద్ధతిలో పాలు సేకరించి, నెయ్యి, స్వీట్లు, పాలు మార్కెటింగ్ చేస్తున్నాం. దీన్ని ప్రమోట్ చేస్తూ తక్కువ బడ్జెట్‌లో ఒక ఫిల్మ్ చేయగలవా అని అడిగారు. లెక్కలు వేసిన శ్యాం బెనగల్ ఆరు లక్షలు ఖర్చవుతుందన్నారు. గుజరాత్ కో-ఆపరేటివ్ రైతుల నుంచి తలా ఓ రూపాయి సేకరించి కురియన్.. శ్యాం బెనగల్‌కు ఆరు లక్షలు ఇచ్చారు. దాని ఫలితమే మంథన్ అనే గొప్ప సినిమా. మంథన్ అంటే చిలకడం. దాంట్లో స్మితా పాటిల్ హీరోయిన్. బహుశా అది ఆమె తొలి సినిమా అయి ఉంటుంది. అంకుర్, నిషాంత్‌లతో న్యూ వేవ్ పితామహుడిగా శ్యాం బెనగల్ పేరొందారు. మరాఠీ నటి హంసా వాడేకర్ జీవితం ఆధారంగా అమోల్ పాలేకర్, స్మితాపాటిల్, అంబరీష్‌పురిలతో శ్యాంబెనగల్ తీసిన భూమిక మరిచిపోలేని సినిమా. కథనం, టెక్నిక్, ట్కక్లైమాక్స్.. భారతీయ చలనచిత్ర రంగంలో పూర్తి భిన్నంగా ఉంటాయి. గాంధీజీపై తీసిన మేకింగ్ ఆఫ్ మహాత్మా.. అంతే అరుదైన సినిమా. భారతీయ సినిమాను 1980 నాటికే అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టిన వారాయన . స్మితా పాటిల్, షబానా అజ్మీ అనే రెండు సినీ కళా సౌందర్య దీపాలను మనకు ప్రసాదించిన వారు శ్యాం బెనగల్. ఇది శ్యాంబెనల్ సినిమా అని ఇట్టే చెప్పే విలక్షణ శైలి ఆయనది. మెయిన్ స్ట్రీమ్, కమర్షియల్ సినిమా ధాటిని తట్టుకుని, తన సినిమాను నిలబెట్టుకునే చేవ ఉన్నవారు శ్యాం బెనగల్. ఆయన పంచుకున్న జ్ఞాపకాలు ఆయన మాటల్లోనే.. పుట్టి పెరిగింది సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్ ఏరియా తిరుమలగిరి. మెహబూబియా హై స్కూల్‌లో చదువు. ఆ తర్వాత నిజాం కాలేజీ. చదివింది హైదరాబాద్‌లో అయినా.. ప్రొఫెషనల్ వర్క్ మాత్రం బాంబేలోనే. అప్పట్లో తెలంగాణలోని 9 జిల్లాల్లో నేను విపరీతంగా తిరిగేవాడిని. తెలంగాణలోని ప్రతి పల్లె నాకు తెలుసు. ఏ ప్రాంతానికి వెళ్లినా.. ఆ ప్రాంతాన్ని వదిలి పెట్టాలనిపించేదికాదు. ఆ ప్రాంతంతో అంత అటాచ్‌మెంట్ ఉండేది. తెలంగాణలోని సిద్దిపేటతో పాటు పలు ప్రాంతాల్లో రమణీయమైన పెద్ద పెద్ద రాళ్ల కూర్పు ఉండేది. పంటసాగు సమయంలో పచ్చని పొలాల్లో తెలంగాణ ప్రాంతం కంటికి ఇంపుగా ఉండేది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో కూడా అందమైన ఎత్తైన రాళ్లు ఒద్దికగా ఉండేవి. కానీ ఇప్పుడంతా ధ్వంసమైంది. సుమారు అర్ధ శతాబ్దం నుంచి ఎప్పుడైతే తెలంగాణ.. ఆంధ్రా అజమాయిషీలోకి పోయిందో.. అప్పటి నుంచి తెలంగాణ ధ్వంసం కావడం మొదలైంది. శతాబ్దాల పాటు వర్ధిల్లిన అప్పటి హైదరాబాద్ ఇప్పుడు లేదు. కట్టడాలు లేవు. ఆంధ్రా నేతల చేతుల్లోని తెలంగాణ చీడపురుగు పట్టిన పంటలా తయారైంది. ఇక్కడి ల్యాండ్‌స్కేప్ దేశంలో ఓల్డ్ మైసూర్‌లో తప్ప ఎక్కడా లేదు. దక్కనీ ప్రాంతంలో విలక్షణమైన వాతావరణం ఉండేది. ప్రత్యేకంగా తెలంగాణలోని 9 జిల్లాల్లో అప్పటి వాతావరణం అద్భుతంగా ఉండేది. 1960 నుంచి హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. తెలంగాణ ప్రాంతీయ జీవన విధానం ఇతివృత్తంగా సినిమాలు తీసే విషయాల గురించి చెబుతూ.. భారత దేశంలోని భాషలు, సంస్కృతులు విభిన్నమైనవి. ప్రత్యేకంగా దక్కనీ ప్రాంతం విలక్షణమైనది. మీరు భారతదేశ పటం ఆకారం చూసినట్టయితే, హైదరాబాద్ నగరం మ్యాప్‌లో మధ్యలో కడుపులా ఉంటుంది. ప్రతిదీ హైదరాబాద్‌లో కలవాల్సిందే. అక్కడ జీర్ణం కావాల్సిందే. హైదరాబాద్‌లో భిన్న భాషలు మాట్లాడే మనుషుల జీవన విధానం ఉంది. ఈ సంస్కృతి భారతదేశంలో ఎక్కడా లేదు. హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ.. అన్ని భాషలూ మాట్లాడుతారు. అందుకే 'డిస్టింక్ట్ లింగ్వా ఆఫ్ ఫ్రాంకా'/దక్కనీ భాష అంటారు. అన్ని భాషల మిశ్రమమే దక్కనీ. ఉత్తరాది వారు మన హైదరాబాదీ భాషను హేళన చేసేవారు. అపన్, తుపన్ లాంటి పదాలు వింటే వాళ్లు నవ్వేవారు. కానీ ఇది ఓ ప్రత్యేకమైన విలక్షణమైన భాష. అలాంటి పదాలతో నిజాం కవిత్వాలే రాసేవారు. కులీ కుతుబ్‌షా దక్కనీ భాషలో అందమైన కవిత్వాలు రాసేవారు. ఆ కవిత్వాలను నా సినిమాలో వాడాను. నిషాంత్ సినిమా పాటలు వినండి.. అద్భుతమైన కులీ కుతుబ్‌షా కవిత్వం ఉంటుంది. అలాగే మండి సినిమా పాటలు కూడా.

### పవర్ ఆఫ్ కార్టూనిస్టు

పద్మావతి, ప్యాడ్‌మ్యాన్‌లాంటి సినిమాల మీద లీగల్ నోటీసులు జారీ చేస్తున్నారన్న ప్రస్తావన వచ్చినప్పుడు ఈ సంగతి గుర్తుచేశాను. ప్రముఖ అమెరికన్ హాస్యపత్రిక 'మ్యాడ్' హాలీవుడ్ సినిమాలను పేరడీ చేస్తూ రెగ్యులర్‌గా కార్టూన్లు వేసేది. అప్పట్లో ఆ ఫీచర్ బంపర్ హిట్. 1980లో ఎంపైర్ స్ట్రైక్స్ బ్యాక్ సినిమా రిలీజైనపుడు 'ఎంపైర్ స్ట్రైక్ అవుట్' అంటూ మార్ట్ డ్రక్కర్ గీసిన కార్టూన్‌ని వేసింది. ఎప్పట్లాగే ఆ కార్టూనూ సూపర్ డూపర్ హిట్ అయ్యింది. ఆ సినిమా నిర్మాణ సంస్థ నుంచి మ్యాడ్ పబ్లిషర్ బిల్ గేయిన్స్‌కు లీగల్ నోటీసులు పంపారు.. వెంటనే మ్యాగజైన్లను మార్కెట్ల నుంచి తొలగించాలని, అలాగే ప్రతులను దగ్ధం చేయాలని, ఆ సినిమా నిర్మాణ సంస్థకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 'మ్యాడ్'కు వీరాభిమాని అయిన సినిమా నిర్మాత జార్జ్ లూకాస్ 'ఎంపైర్' కార్టూన్ అద్భుతమంటూ కార్టూనిస్టు మార్ట్‌ను ఆస్కార్‌కు నామినేట్ చేస్తున్నానంటూ ఒక అభినందన లేఖ 'మ్యాడ్'కు పంపాడు. అప్పుడు మ్యాడ్ పత్రిక వాళ్లు ఆ అభినందన లేఖను లీగల్ నోటీసు జారీ చేసిన వారికి పంపడంతో కేసు కథ ముగిసింది. ఈ సంగతి వినగానే శ్యాం బెనగల్ దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ కార్టూనిస్టు అన్నాడు. నా దగ్గర ఇప్పటికే కులీ కుతుబ్‌షా కవిత్వాల కలెక్షన్ ఉంది. అది దక్కనీ భాష. ఉత్తరాది సినిమా వాళ్ల రాకతో అప్పటి అందమైన భాష కూడా ధ్వంసమైంది. ఉత్తరాది సినిమావాళ్లు దక్కనీ భాషను ఎలా హేళన చేశారో, ఆంధ్రా సినిమా వాళ్లు తెలంగాణ భాషను అలా వెక్కిరించారు. నిజానికి మన అందరికీ తెలుసు. తెలంగాణ భాష అసలైన తెలుగు భాష. ఆంధ్రా సినిమా వాళ్లకు తెలంగాణ ప్రజల మీద చులకన భావన ఉండేది. చదువు రాదని, తెలివి లేనివాళ్లు అని, అందుకే సినిమాల్లో తెలంగాణ భాషను వెక్కిరించే డైలాగ్‌లు ఉండేవి. కానీ ఈ ప్రాంత ప్రజలు గ్రేస్‌ఫుల్ పీపుల్. వీళ్లకు మర్యాద తెలుసు. దక్కనీ ప్రాంతంలోని ఔరంగాబాద్, నాందేడ్, మరాఠ్వాడా, గుల్‌బర్గా ప్రాంతాల ప్రజలను పరిశీలించండి, కర్టెసీతో పాటు విలక్షణమైన మనస్తత్వం ఉన్న మనుషులుగా కనిపిస్తారు. కేరళ, తమిళనాడులాంటి కోస్తా ప్రాంతాల్లో పంటలు పండినట్లు, తెలంగాణలో అంత సులువుగా పంటలు పండవు. పంటలు సులువుగా పండే ప్రాంతాల్లో ప్రజలు చాలా అగ్రెసివ్‌గా ఉంటారు. నెహ్రూ డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం 'భారత్ ఏక్ ఖోజ్' తీశారు కదా, నెహ్రూ ప్రాపంచిక దృక్పథం వెనుకంజ వేసి ఇప్పుడు హిందుత్వ తీవ్రవాద దక్పథం పైచేయి అవుతున్నది కదా, దీనిపై మీరెలా స్పందిస్తారు అని అడిగితే.. 'భారత్ ఏక్ ఖోజ్'లో రెండు దృష్టి కోణాలు ఉంటాయి. ఒకటి నెహ్రూ చూసిన భారత దేశం. రెండోది ఓంపురి పాత్రలో సామాన్య చరిత్రకారుడు చూసిన భారతదేశం. ఈ రెండు గొంతుకలు సమాంతరంగా ఈ సినిమాలో నడుస్తాయి. చరిత్ర మారదు. మన అవసరాలకు అనుగుణంగా చూసినప్పుడు చరిత్ర మారినట్లు అనిపిస్తుంది. ఇప్పుడు చరిత్రను కొంతమంది ఆరెస్సెస్ భావజాలంతో చూస్తున్నారు. ఫైటింగ్, డ్యాన్సుల తరహా కమర్షియల్ సినిమాలు కాకుండా రియలిస్టిక్ సినిమాలు తీయడానికి కారణం ఏమిటని అడిగితే.. అవి కృత్రిమమైన సినిమాలు. మన జీవితానికి దూరంగా ఉండే అవాస్తవిక చిత్రాలు. నేను మీడియా కుటుంబం నుంచి వచ్చినవాడిని. మా నాయన ఫొటోగ్రాఫర్. ఆయనకో వీడియో కెమెరా ఉండేది. మేం పది మంది పిల్లలం. ఒక్కొక్కరి మీద తన కెమెరాతో ఒక్కొక్క సినిమాలా తీసేవారు. మా సినిమాలను మేం చూసుకునే వాళ్లం. సహజంగా ఉండేవి. ఆ కెమెరాలతో నేను మా కుటుంబసభ్యులను చిత్రీకరించేవాణ్ని. ఆ ప్రభావమే కుటుంబ విధానం, జీవితంలోని బ్యూటీని క్యాప్చర్ చేసేలా చేసిందేమో. తెలంగాణ తెలుగు సినిమాల గురించి.. అప్పట్లో హైదరాబాద్‌లో తెలుగు సినిమా పరిశ్రమలేదు. మదరాసులో ఉండేది. తెలంగాణ రిప్రజెంటేషన్ సినిమాలే లేవు. కేవలం ఆంధ్రా రిప్రజెంటేషన్ సినిమాలే వచ్చేవి. తెలంగాణ ఫిల్మ్ మేకర్స్ అరకొర తప్ప పెద్దగా ఉండేవారు కాదు. నేను అంకుర్ తీసినప్పుడు.. దక్కనీ భాషలో తీసిన మొదటి సినిమా. తమాషా ఏందంటే విజయవాడ నుంచి ఓ న్యూస్‌పేపర్ రివ్యూలో ఏం రాశారంటే.. తెలంగాణలో తీసిన మొట్టమొదటి తెలుగు సినిమా అని. ఇప్పుడు తెలంగాణ వచ్చాక..తెలంగాణ ఇతివృత్తంతో సినిమాలు వస్తున్నాయని విన్నాను. ఇది మంచి పరిణామం.

# వారం రోజుల్లో బంగారం, వెండి ధరలు ఎంత పెరిగాయో తెలుసా..?



బంగారం, వెండి రికార్డు ధరలకు చేరుకున్నాయి. గత వారంలో పసిడి, వెండి ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో బంగారం 2025లో 73శాతం వృద్ధి సాధించింది. 2026లో కూడా ఇదే ధోరణి కొనసాగుతుందని అంచనా. స్టాక్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో పెట్టుబడిదారులు పసిడిని సురక్షతమైన మార్గంగా చూస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి ప్రభావం మార్కెట్లపై స్పష్టంగా కనిపిస్తోంది. అయినప్పటికీ భారతీయ స్టాక్ మార్కెట్ 2025లో తన సత్తాను చాటి 2026లోనూ అదే జోరును కొనసాగిస్తోంది. గత వారంలో సెన్సెక్స్ 0.89 శాతం వృద్ధితో 85,762 పాయింట్ల వద్ద స్థిరపడగా, అటు కమోడిటీ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు సామాన్యులకు షాకిస్తూ రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి.

### పెరుగుతున్న పసిడి సెగ

గడిచిన వారం రోజుల్లోనే దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. కేవలం వారం వ్యవధిలో 24 క్యారెట్ల బంగారంపై సుమారు రూ.750, 22 క్యారెట్ల బంగారంపై రూ.760 మేర ధరలు పెరగడం పెట్టుబడిదారుల్లో ఆసక్తిని పెంచుతోంది.

### అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం

బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్ నుండి లభిస్తున్న బలమైన మద్దతు. గ్లోబల్ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,392 డాలర్ల వద్ద సరికొత్త రికార్డు గరిష్ట స్థాయిని తాకింది. 2025 సంవత్సరంలోనే బంగారం 73 శాతం అద్భుతమైన వృద్ధిని నమోదు చేయగా 2026లోనూ ఈ బుల్లిష్ ట్రెండ్ కొనసాగుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

### బంగారం కంటే వేగంగా వెండి దూకుడు

పసిడితో పోలిస్తే వెండి ధరలు మరింత వేగంగా పెరుగుతున్నాయి. గత వారంలోనే కిలో వెండి ధర సుమారు రూ.3,100 పెరిగి, ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో కిలో వెండి రూ.2,41,000 మార్కును చేరుకుంది. విశేషమేమిటంటే.. ఈ సంవత్సరంలో వెండి ఏకంగా 160 శాతానికి పైగా పెరిగి బంగారం కంటే మెరుగైన రిటర్న్‌ను అందించింది.

### ఇన్వెస్టర్స్ చూపు అటువైపే..

స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులతో ఉన్నప్పుడు సురక్షతమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అయితే ధరలు నిరంతరం పెరుగుతుండటం వల్ల సామాన్య వినియోగదారులపై భారం పడుతోంది. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ పరిస్థితులను బట్టి ధరల్లో మరింత మార్పులు ఉండే అవకాశం ఉంది.

### ప్రధాన నగరాల్లో (జనవరి 4) బంగారం ధరలు

ఢిల్లీ ఉ రూ.1,35,970, 22 క్యారెట్ల ధర ఉ రూ.1,24,650

ముంబై ఉ రూ.1,35,820, 22 క్యారెట్ల ధర ఉ రూ.1,24,500

చెన్నై రూ.1,37,250, 22 క్యారెట్ల ధర ఉ రూ.1,25,810

హైదరాబాద్ రూ.1,35,820, 22 క్యారెట్ల ధర ఉ రూ.1,24,500

# నెలాఖరులో తగినంత డబ్బు ఉండటం లేదా? 70/10/10/10 నియమం గురించి తెలుసా?



ప్రతి ఒక్కరు తమ జీతంలో కొంత డబ్బును ఆదా చేసుకుంటే భవిష్యత్తులో ఆర్థిక సమస్యలు లేకుండా చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. మీకు వచ్చే జీతంలో ఆదా చేసుకోవడం వల్ల మీరు రాబోయే రోజుల్లో భారీ ఎత్తున డబ్బును కూడబెట్టుకోవచ్చు. ప్రతి ఒక్కరు 70/10/10/10 ఫార్ములా గురించి తెలుసుకోవడం ముఖ్యం.. ఇల్లు నిర్మిస్తున్నారు.. కానీ నెలాఖరులో చేతిలో ఏమీ ఉండదు. ఇది సామాన్యులు సాధారణంగా ఎదుర్కొనే ప్రధాన సమస్య. కానీ 70/10/10/10 నియమం ద్వారా ఈ సమస్యను కొంతవరకు పరిష్కరించవచ్చు. 70/10/10/10 ఫార్ములా ఏమిటి? దీని ద్వారా ఖర్చులను ఎలా తగ్గించుకోవచ్చో తెలుసుకుందాం..

### 70/10/10/10 నియమం ఏమిటి?

ఇది మీ నెలవారీ ఆదాయాన్ని నాలుగు ప్రధాన భాగాలుగా విభజించే పద్ధతి. ప్రతి రూపాయి దేనికి ఖర్చు చేయాలో ముందుగానే నిర్ణయించుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది.

**ఎల్ఐసీలో అద్భుతమైన ప్లాన్.. కేవలం రూ.150 ఆదా చేస్తే చేతికి రూ.26 లక్షలు!**

రోజువారీ జీవన వ్యయాల కోసం ఉ 70%: ఇంటి అద్దె, కిరాణా సామాగ్రి, యుటిలిటీ బిల్లులు, ప్రయాణ ఖర్చులు, బీమా, పిల్లల చదువు ఖర్చులు వంటి నిత్యావసర వస్తువుల కోసం మీ జీతంలో 70 శాతం పక్కన పెట్టండి. ఈ మొత్తాన్ని మీ ప్రస్తుత జీవన పరిస్థితిని కొనసాగించడానికి ఉపయోగించవచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడి ఉ 10%: భవిష్యత్తు కోసం పొదుపు చేయడానికి మీ ఆదాయంలో 10 శాతం పక్కన పెట్టండి. ఇది తక్షణ అవసరాల కోసం కాదు. ఈ మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్స్, రిటైర్మెంట్ ఫండ్స్ లేదా స్టాక్ మార్కెట్ వంటి దీర్ఘకాలిక పెట్టుబడులలో పెట్టుబడి పెట్టడానికి ఉపయోగించవచ్చు. స్వల్పకాలిక పొదుపులు ఉ 10%: ఈ 10% ఊహించని ఖర్చుల కోసం. దీనిని 'అత్యవసర నిధి'గా చూడవచ్చు. ఈ డబ్బును ఆకస్మిక వైద్య ఖర్చులు, గృహోపకరణాలు కొనడం లేదా ప్రయాణాలకు వెళ్లడం కోసం ఉపయోగించవచ్చు. రుణ చెల్లింపు లేదా ఇతర వ్యక్తిగత వృద్ధి కోసం ఉ 10%: మిగిలిన 10 శాతం మీ రుణాలు లేదా అప్పులను వేగంగా చెల్లించడానికి ఉపయోగించవచ్చు. మీరు అప్పులు లేకుండా ఉంటే మీరు ఈ మొత్తాన్ని కొత్త విషయాలు నేర్చుకోవడానికి, ఉన్నత విద్యకు లేదా మీ కెరీర్‌లో ముందుకు సాగడానికి సహాయపడే కోర్సులకు ఖర్చు చేయవచ్చు.

### చట్టం ఎలా సహాయపడుతుంది?

70/10/10/10 నియమం మీ ఆదాయం వచ్చిన వెంటనే దానిని ఎక్కడ ఖర్చు చేయాలో మీకు స్పష్టమైన ఆలోచనను ఇస్తుంది. మీ జీవన వ్యయాలు మీ ఆదాయంలో 70 శాతం మించి ఉంటే మీరు మీ జీవనశైలిని మార్చుకోవాలి లేదా మీ ఆదాయాన్ని పెంచుకోవాలి అనేదానికి ఇది స్పష్టమైన సంకేతం. అదనంగా అత్యవసర నిధి, దీర్ఘకాలిక పెట్టుబడులు కలిగి ఉండటం వలన మీరు ఆర్థికంగా సురక్షతంగా ఉంటారు.

# ఈ ఏడుగురు వ్యక్తులకు క్రెడిట్ కార్డులు శత్రువుగా మారవచ్చు.. జాగ్రత్త.. ఎందుకంటే..!




జతీవsఱ్ ఝుతీఃు: చాలా మంది క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తుంటారు. అయితే క్రెడిట్ కార్డును ఇష్టానుసారంగా వాడుతున్నవారు కాస్త జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే ఇప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉంది. ఈ ఏడుగురు వ్యక్తులు క్రెడిట్ కార్డును వాడుతున్నట్లయితే వారికి శత్రువుగా మారే ప్రమాదం ఉంది.. ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు సౌలభ్యం, ప్రమాదం రెండూ ఉన్నాయి. సరిగ్గా ఉపయోగించినట్లయితే అవి ఆర్థిక జీవితాన్ని సులభతరం చేస్తాయి. కానీ కొంచెం అజాగ్రత్త వహించినట్లయితే మిమ్మల్ని అప్పుల్లో నెట్టేస్తాయి. అవి అప్పులకు ప్రధాన వనరుగా మారుస్తుంది. క్రెడిట్ కార్డ్ ఖర్చు వాస్తవానికి ఉచిత డబ్బు కాదు. రుణం అని చాలా మంది అర్థం చేసుకోలేకపోతున్నారు. కొంతమందికి క్రెడిట్ కార్డులు శత్రువు కంటే స్నేహితుడిగా మారవచ్చు. మీరు ఈ కోవలోకి వస్తే అప్పుల ఉచ్చులో చిక్కుకోవడానికి ఎక్కువ సమయం పట్టదు. అందుకే క్రెడిట్ కార్డులను వాడేవారు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు పదేపదే చెబుతుంటారు.

**1. తమ ఖర్చులను నియంత్రించుకోలేని వ్యక్తులు:**

మీరు బుద్ధిహీనంగా షాపింగ్ చేసే అలవాటు ఉంటే క్రెడిట్ కార్డులు గణనీయమైన ముప్పును కలిగిస్తాయి. నగదు లేదనే భావన ఖర్చును సులభతరం చేస్తుంది. అలాగే నెలాఖరులో బిల్లును చూడటం షాక్‌గా ఉంటుంది. ప్రజలు తరచుగా కనీస మొత్తాన్ని చెల్లించడం ద్వారా తాము సురక్షతంగా ఉంటామని భావిస్తారు. కానీ ఇక్కడే అప్పు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.

**2. కనీస బకాయిలు మాత్రమే చెల్లించే వారు:**

క్రెడిట్ కార్డ్ బిల్లులపై చూపిన కనీస బకాయి మొత్తం ఒక పెద్ద ఉచ్చు. ప్రతి నెలా కనీస మొత్తాన్ని మాత్రమే చెల్లించే వారు అధిక వడ్డీ రేట్లతో ఎక్కువ కాలం అప్పుల్లో చిక్కుకుంటారు. వడ్డీ రేట్లు 35 నుండి 45 శాతానికి చేరుకోవచ్చు. చిన్న ఖర్చులను కూడా గణనీయమైన అప్పుగా మారుస్తాయి.

**3. ఆదాయం అస్థిరంగా ఉన్నవారు:**

ఫ్రీలాన్సర్లు, కాంట్రాక్ట్ ఆధారిత కార్మికులు లేదా క్రమరహిత ఆదాయం ఉన్నవారికి క్రెడిట్ కార్డులు ప్రమాదకరంగా ఉంటాయి. ఆదాయం ఒక నెల తగ్గిపోయి మీరు బిల్లును పూర్తిగా చెల్లించలేకపోతే అదనపు వడ్డీ, ఆలస్య రుసుములు మీ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయి.

**4. అత్యవసర, విలాసవంతమైన ఖర్చుల మధ్య తేడాను అర్థం చేసుకోలేని వారు:**

వైద్యపరమైన లేదా నిజమైన అత్యవసర పరిస్థితులకు క్రెడిట్ కార్డులను ఉపయోగించడం తెలివైన పని. కానీ మీరు సెలవులు, గాడ్జెట్‌లు, లగ్జరీ షాపింగ్‌లను అత్యవసర పరిస్థితులుగా భావిస్తే అప్పు నెమ్మదిగా పేరుకుపోతుంది.

**5. ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులు కలిగి ఉన్నవారు:**

చాలా మంది బహుళ క్రెడిట్ కార్డులు కలిగి ఉండటం ప్రయోజనకరమని నమ్ముతారు. అయితే బహుళ కార్డులు కలిగి ఉండటం వల్ల ఖర్చులను ట్రాక్ చేయడం కష్టమవుతుంది. జువీ×లు, బిల్లింగ్ తేదీలు, చెల్లింపులు తప్పిపోయే ప్రమాదం పెరుగుతుంది. దీని వలన ఆలస్య రుసుములు, వడ్డీ వస్తుంది.

**6. జువీ×ని పరిగణించే వారికి బేరం ఆఫర్లు లభిస్తాయి:**

నో-కాస్ట్ జువీ×లు, సులభమైన వాయిదాల ఆకర్షణ ప్రజలను అధికంగా ఖర్చు చేయడానికి దారితీస్తుంది. ఇలాంటి వారికి జువీ×లు చిన్నవిగా అనిపించవచ్చు. బహుళ జువీ×లు పేరుకుపోవడం ప్రారంభించినప్పుడు అది మీ నెలవారీ బడ్జెట్‌ను దెబ్బతీస్తుంది. మీ పొదుపుపై ??ప్రభావం చూపుతుంది.

**7. ఆర్థిక ప్రణాళిక చేయని వారు:**

బడ్జెట్, ప్రణాళిక లేకుండా క్రెడిట్ కార్డును ఉపయోగించడం ఒక పెద్ద తప్పు. మీరు ప్రతి నెలా ఎంత ఖర్చు చేయగలరో, ఎంత తిరిగి చెల్లించాలో మీకు తెలియకపోతే క్రెడిట్ కార్డులు అప్పులకు నాంది కావచ్చు. ఇలాంటి ఖర్చులు చేస్తున్నవారికి కూడా క్రెడిట్ కార్డు ముప్పుగా మారవచ్చు.

క్రెడిట్ కార్డులు మీ శత్రువులుగా మారకుండా ఎలా ఆపాలి?

ప్రతి నెలా పూర్తి బిల్లు చెల్లించడం అలవాటు చేసుకోండి.

మీ ఆదాయం కంటే క్రెడిట్ పరిమితి ఎక్కువగా ఉందని భావించవద్దు.

అవసరమైన ఖర్చులకు మాత్రమే కార్డును ఉపయోగించండి.

జువీ×, రివార్డుల ద్వారా ప్రలోభాలకు గురికావద్దు.

# ఎల్ఐసీలో అద్భుతమైన ప్లాన్.. కేవలం రూ.150 ఆదా చేస్తే చేతికి రూ.26 లక్షలు!




ఎల్ఐసీలో అద్భుతమైన పాలసీలు ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి అందించే ప్లాన్ లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ముందు తెలుసుకోవలసిన కొన్ని ముఖ్యమైన పరిస్థితులు ఉన్నాయి. పాలసీ తీసుకోవడానికి పిల్లల కనీస.. నేటి కాలంలో ప్రతి తల్లిదండ్రుల అతి పెద్ద ఆందోళన వారి పిల్లల నాణ్యమైన విద్య, సురక్షతమైన భవిష్యత్తు. ద్రవ్యోల్బణ యుగంలో వేగంగా పెరుగుతున్న విద్య వ్యయం కేవలం స్వల్ప పొదుపుతో నిర్వహించడం కష్టతరం చేస్తుంది. తరచుగా ఆర్థిక పరిమితులు చాలా మంది పిల్లల కలలను నెరవేరకుండా చేస్తాయి. మీరు కూడా ఈ ఆందోళనను పంచుకుంటే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (¤×జ) జీవన్ తరుణ్ పాలసీ మీకు కొంత ఓదార్పునిస్తుంది. ఈ పథకం మీ పిల్లలకు సురక్షతమైన, భద్రమైన భవిష్యత్తును కూడా నిర్ధారిస్తుంది.

### ఈ 'జీవన్ తరుణ్ణ పథకం ఏమిటి?

ఎల్ఐసీకి చెందిన జీవన్ తరుణ్ పాలసీ పిల్లల మారుతున్న అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఇది లింక్ చేయని, పరిమిత ప్రీమియం చెల్లింపు పథకం. దీని అర్థం మీరు స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ డబ్బు సురక్షతంగా ఉంటుంది. ఈ పథకం మీ పిల్లల విద్య, కళాశాల ఫీజులు లేదా భవిష్యత్తులో వ్యాపారం ప్రారంభించడానికి ఆర్థిక భద్రతను అందిస్తుంది. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పొదుపు చేస్తారు. ఒక నిర్దిష్ట వయస్సు తర్వాత గణనీయమైన ప్రయోజనాన్ని పొందుతారు.

### 150 రూపాయల పొదుపు 26 లక్షలు ఎలా అవుతుంది?

ఈ పథకం కింద మీరు రోజుకు రూ.150 మాత్రమే ఆదా చేయడానికి కట్టుబడి ఉంటే, ఏ మధ్యతరగతి కుటుంబానికి అది పెద్ద మొత్తం కాదు. లెక్క ప్రకారం, రోజుకు రూ.150 చొప్పున మీరు నెలకు రూ.4,500 పెట్టుబడి పెడతారు. ఒక సంవత్సరం వ్యవధిలో ఈ పొదుపు రూ.54,000 వరకు పెరుగుతుంది. మీ బిడ్డకు 1 సంవత్సరం వయసు ఉన్నప్పుడు ఈ పాలసీని ప్రారంభించి 25 సంవత్సరాలు కొనసాగిస్తే పాలసీ మెచ్యూరిటీ సమయంలో మీరు రూ.26 లక్షల వరకు పొందవచ్చు. ఈ మొత్తంలో మీ అసలు హామీ మొత్తం, వార్షిక బోనస్‌లు, చివరి అదనపు బోనస్ వంటివి ఉంటాయి. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ముందు తెలుసుకోవలసిన కొన్ని ముఖ్యమైన పరిస్థితులు ఉన్నాయి. పాలసీ తీసుకోవడానికి పిల్లల కనీస వయస్సు 90 రోజులు. అలాగే గరిష్ట వయస్సు 12 సంవత్సరాలు ఉండాలి. మీ బిడ్డకు 12 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే, వారు ఈ పథకంలో భాగం కాలేరు. ప్రీమియం చెల్లింపు వ్యవధికి రావడానికి పిల్లల ప్రస్తుత వయస్సు నుండి 25 సంవత్సరాలు తీసివేసి, పిల్లల వయస్సు ఆధారంగా పాలసీ వ్యవధి నిర్ణయిస్తారు. ఈ పాలసీలో అతి పెద్ద హైలైట్ దాని మనీ-బ్యాక్ ఫీచర్. సాధారణంగా పాలసీలు చివరిలో డబ్బు చెల్లిస్తాయి. జీవన్ తరుణ్ పిల్లలకి 20 ఏళ్లు నిండినప్పుడు నుండి 24 ఏళ్ల వయస్సు వరకు ప్రతి సంవత్సరం ఒక స్థిర మొత్తాన్ని తిరిగి ఇస్తుంది. పిల్లలు కాలేజీలో ఉన్నప్పుడు, చాలా మంది వారి ఫీజులను చెల్లించాల్సిన సమయం ఇది. చివరగా 25వ సంవత్సరంలో మిగిలిన మొత్తం బోనస్‌లతో పాటు తిరిగి ఇస్తారు.

# రోజుకు రూ.200 ఆదా చేస్తే చేతికి రూ.26 లక్షలు.. ఈ చిన్న సీక్రెట్ తెలిస్తే మీరే లక్షధికారులు..




పెట్టుబడికి భారీ మొత్తాలు అవసరం లేదు. క్రమశిక్షణతో రోజుకు రూ.200 డైలీ చేస్తే లక్షల సంపద సృష్టించవచ్చు. మ్యూచువల్ ఫండ్స్‌లో చిన్న మొత్తాలతో ఆర్థిక లక్ష్యలు చేరుకోవడానికి ఇది సరైన మార్గం. కాంపౌండింగ్ శక్తి, రూపీ కాస్ట్ యావరేజింగ్ ప్రయోజనాలతో తక్కువ ఆదాయం ఉన్నవారికి సైతం అద్భుత అవకాశం ఇది. పెట్టుబడి పెట్టాలంటే లక్షల రూపాయలు ఉండాలని అనుకుంటున్నారా? అయితే మీరు పొరపడినట్లే. సంపదను సృష్టించడానికి కావాల్సింది భారీ పెట్టుబడి కాదు, కేవలం క్రమశిక్షణ మాత్రమే. మీరు ప్రతిరోజూ చేసే చిన్నపాటి ఖర్చులను ఆదా చేసి, రోజుకు కేవలం రూ. 200 పెట్టుబడిగా పెడితే.. కొన్నేళ్లలో మీరు ఏకంగా రూ. 26 లక్షలకు పైగా సొమ్మును వెనకేయవచ్చు. దీనికి మార్గం డైలీ

### చిన్న మొత్తంతో పెద్ద లక్ష్యం

ప్రస్తుతం అనేక మ్యూచువల్ ఫండ్ సంస్థలు రోజుకు కేవలం రూ.100 నుండే పెట్టుబడి పెట్టే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ముఖ్యంగా తక్కువ ఆదాయం ఉన్నవారు, ఫ్రీలాన్సర్లు, చిన్న వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ఇది ఒక వరప్రసాదం. రోజువారీ ఖర్చులైన టీ, స్నాక్స్ కోసం చేసే చిల్లర ఖర్చును పక్కన పెడితే భవిష్యత్తులో అది ఒక పెద్ద మూలధనంగా మారుతుంది.

### లెక్కలు ఇలా ఉన్నాయి

మీరు ప్రతిరోజూ రూ. 200 ఆదా చేస్తే నెలకు అది దాదాపు రూ. 6,000 అవుతుంది. ఈ మొత్తాన్ని మీరు ఒక మంచి మ్యూచువల్ ఫండ్‌లో 14 ఏళ్ల పాటు పెట్టుబడి పెడితే వచ్చే లాభాలు చూడండి..

రూపీ కాస్ట్ యావరేజింగ్: మార్కెట్ పడిపోయినప్పుడు ఎక్కువ యూనిట్లు, మార్కెట్ పెరిగినప్పుడు తక్కువ యూనిట్లు కొనుగోలు చేయడం ద్వారా మీ పెట్టుబడి సగటు ధర తగ్గుతుంది. ఇది రిస్క్‌ను తగ్గిస్తుంది.

కాంపౌండింగ్ పవర్: దీనిని ప్రపంచంలోని ఎనిమిదవ వింతగా పిలుస్తారు. మీరు పెట్టిన వడ్డీ మీద కూడా వడ్డీ వస్తూ పోవడంతో కాలం గడిచేకొద్దీ మీ డబ్బు జెట్ వేగంతో పెరుగుతుంది. నెలకు ఒకేసారి పెద్ద మొత్తం చెల్లించడం కష్టంగా అనిపించే వారికి రోజుకు రూ. 200 అనేది చాలా సులభంగా అనిపిస్తుంది.

### ఇన్వెస్టర్లకు సూచన

ధనవంతులు కావడం అంటే ఒక్కసారిగా పెద్ద అదృష్టం కలిసి రావడం కాదు చిన్న మొత్తాలను తెలివిగా పెద్దవిగా మార్చుకోవడమే. మీ ఆదాయం పెరిగే కొద్దీ ఈ మొత్తాన్ని కూడా పెంచుకుంటూ వెళ్లడం ఇంకా మేలు. ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవాలంటే ఈరోజే పెట్టుబడిని ప్రారంభించడం సరైన నిర్ణయం. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోగలరు.)

# డెలివరీ బాయ్స్ ఎంత సంపాదిస్తారో తెలుసా..? జొమాటో సీఈవో లెక్కలు చూస్తే అవాక్కవ్వాల్సిందే..




మన ఇంటి డోర్ వద్దకు కేవలం పది నిమిషాల్లో వేడివేడి ఆహారాన్ని లేదా సరుకులను చేరవేసే గిగ్ వర్కర్ల పని అనుకున్నంత ఈజీ కాదు. ట్రాఫిక్, ఎండ, వానలను లెక్కచేయకుండా పని చేసే ఈ డెలివరీ పార్ట్‌నర్లు నెలకు ఎంత సంపాదిస్తారు? ఇటీవల గిగ్ వర్కర్ల సమ్మెలు చర్చనీయాంశమైన వేళ, జొమాటో, బ్లింకిట్ అధినేత దీపేంద్ర గోయల్ కీలక విషయాలను వెల్లడించారు. ఇటీవలి కాలంలో గిగ్ వర్కర్ల సమ్మెలు, వారి పని ఒత్తిడిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా పది నిమిషాల డెలివరీ సర్వీసుల వల్ల రైడర్ల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జొమాటో, బ్లింకిట్ సీఈఓ దీపేంద్ర గోయల్ డెలివరీ సంపాదన, పని గంటలు, భద్రతకు సంబంధించిన కీలక గణాంకాలను విడుదల చేశారు.

### నెలకు రూ. 25 వేలకు పైగా సంపాదన సాధ్యమేనా?

చాలా మంది సామాన్యుల మనసులో మెదిలే ప్రశ్న.. అసలు ఒక డెలివరీ బాయ్ నెలకు ఎంత సంపాదిస్తాడు? ఈ లెక్కలను దీపేంద్ర గోయల్ వెల్లడించారు. 2025లో జొమాటో డెలివరీ బాయ్ సగటు గంట సంపాదన రూ.102గా ఉంది. ఇది గత ఏడాదితో పోలిస్తే 11శాతం పెరిగింది. ఒక వ్యక్తి నెలకు 26 రోజులు, రోజుకు 10 గంటల చొప్పున పని చేస్తే అతని ఆదాయం రూ. 26,500 వరకు ఉంటుంది. పెట్రోల్, బైక్ నిర్వహణ ఖర్చుల కోసం 20శాతం మినహాయిస్తే, డెలివరీ బాయ్ చేతికి రూ.21,000 నికర ఆదాయం అందుతుంది. ఇది నేటి కాలంలో అనేక ఎంట్రీ లెవల్ ఆఫీస్ ఉద్యోగాల జీతంతో సమానం.

**పార్ట్ టైమ్ వైపే మొగ్గు.. ఏడాదికి కేవలం 38 రోజులే పని!**

డెలివరీ పనిని అందరూ పూర్తి స్థాయి కెరీర్‌గా ఎంచుకోవడం లేదని డేటా చెబుతోంది. సగటున ఒక డెలివరీ పార్ట్‌నర్ ఏడాదిలో కేవలం 38 రోజులు మాత్రమే పని చేస్తున్నారు. కేవలం 2.3శాతం మంది మాత్రమే ఏడాదికి 250 రోజుల కంటే ఎక్కువ పని చేస్తున్నారు. నిర్దిష్ట షిఫ్టులు లేదా బాస్ వేధింపులు లేకపోవడంతో యువత తమకు ఖాళీ ఉన్న సమయంలో అదనపు ఆదాయం కోసం ఈ పనిని ఎంచుకుంటున్నారని కంపెనీ తెలిపింది.

**టిప్స్ ఇవ్వడంలో పిసినారితనం**


డెలివరీ యాప్స్ టిప్స్ డబ్బును తమ వద్దే ఉంచుకుంటాయనే అపోహను గోయల్ కొట్టిపారేశారు. కస్టమర్లు ఇచ్చే టిప్ 100శాతం రైడర్‌కే చేరుతుందని స్పష్టం చేశారు. అయితే భారతీయ కస్టమర్లు టిప్స్ ఇవ్వడంలో వెనుకబడి ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. బ్లింకిట్ ఆర్డర్లలో కేవలం 2.5శాతం, జొమాటోలో కేవలం 5శాతం ఆర్డర్లకు మాత్రమే టిప్స్ అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల డెలివరీ పార్ట్‌నర్‌కు గంటకు సగటున కేవలం రూ. 2.6 మాత్రమే టిప్స్ రూపంలో వస్తోంది.

**10 నిమిషాల డెలివరీ.. ప్రాణాలకు ముప్పా?**

వేగవంతమైన డెలివరీల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయనే విమర్శలపై గోయల్ వివరణ ఇచ్చారు. 10 నిమిషాల డెలివరీ అనేది రైడర్ వేగం మీద కాకుండా స్టోర్ యొక్క స్థానం, లాజిస్టిక్స్ మీద ఆధారపడి ఉంటుందన్నారు. "బ్లింకిట్‌లో సగటు డెలివరీ దూరం కేవలం 2 కిలోమీటర్లు. దీనిని పూర్తి చేయడానికి 8 నిమిషాలు పడుతుంది.

విజేత


# విజయ్ కోసం శివకార్తికేయన్ అంత వరకు వెళ్లాడా?



ఈ వార్తలపై హీరో శివ కార్తికేయన్ తాజాగా స్పందించాడు. -పరాశక్తి- ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ క్లారిటీ ఇచ్చాడు.

ప్రతి హీరో, నిర్మాత, డైరెక్టర్ తమ సినిమాని పొంగల్ రేసులో నిలపాలని, భారీ విజయాన్ని సొంతం చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటాడు. సంక్రాంతి సెంటిమెంట్‌ని, ఆ టైమ్‌లో వచ్చే హాలీడేస్‌ని పక్కగా వాడుకుని బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆశపడుతుంటారు. కారణం ఈ సీజన్‌లో వరుస సినిమాలు రిలీజ్ అవుతుంటాయి. దీంతో సినిమాల మధ్య భారీ పోటీ ఏర్పడుతూ ఉంటుంది. కొంత మంది భారీ సినిమాల మధ్య దిగి నలిగిపోవడం ఎందుకని తప్పుకుంటుంటారు. ాశ్రీంశీ =ముఁ - 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు కొంత మంది కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో బరిలోకి దిగుతుంటారు. ఈ సంక్రాంతికి భారీ సినిమాలు పోటీపడుతున్నాయి. తెలుగు సినిమాలు -ది రాజాసాబ్-తో పాటు మన శంకర వరప్రసాద్ గారు, భక్త మహాశయులకు విజ్ఞప్తి, నారీ నారీ నడుమ మురారీ, అనగనగా ఒక రాజు-తో పాటు దళపతి విజయ్ నటిస్తున్న చివరి సినిమా -జన నాయకుడు- కూడా బరిలోకి దిగుతోంది. వీటితో పాటు శివకార్తికేయన్, సుధా కొంగర కాంబినేషన్‌లో వస్తున్న -పరాశక్తి- రాబోతోంది. ాశ్రీంశీ =ముఁ - మీా+ మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. ముందు దీన్ని జనవరి 14న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అయితే తమిళ, తెలుగు భాషల్లో విజయ్ సినిమా -జన నాయకుడు- రిలీజ్ అవుతున్న నేపథ్యంలో -పరాశక్తి-కి థియేటర్లు లభించడం ఇబ్బందిగా మారే అవకాశం ఉండటంతో మేకర్స్ రిలీజ్‌ని కాస్త ముందుకు జరిపి జనవరి 10నే విడుదలకు సిద్ధం చేస్తున్నారు. అయితే రిలీజ్ డేట్‌ని పరాశక్తి మేకర్స్ మార్చుకోవడానికి ప్రధాన కారణం విజయ్ అని. తన వల్లే శివ కార్తీకేయన్ తన మూవీ రిలీజ్ డేట్‌ని మార్చేశాడట. ాశ్రీంశీ =ముఁ - ×హీూశ ఎత్తేయడానికి అసలు కారణం ఇదేనా? ఈ వార్తలపై హీరో శివ కార్తికేయన్ తాజాగా స్పందించాడు. -పరాశక్తి- ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమాను ముందు గత ఏడాది దీపావళికి రిలీజ్ చేయాలని అనుకున్నామని, అదే సమయంలో విజయ్ -జన నాయగన్- రిలీజ్ అవుతుందని తెలియడంతో ఎందుకు క్లాష్ అని రిలీజ్ వాయిదా వేశామన్నారు. అయితే అనూహ్యంగా రెండు సినిమాలు సంక్రాంతికి విడుదలవుతుండటం చూసి నేను నిజంగానే షాక్ అయ్యానన్నాడు. అయితే -జన నాయగన్-తో క్లాష్ కాకుండా ఉండటం కోసం మరేదైనా ఆప్షన్ ఉందా అని ప్రయత్నించాను. ాశ్రీంశీ =ముఁ - పవన్ ‘దేఖ్లేంగే సాలా‘.. ఖ్రా రీక్రియేషన్ అదుర్స్.. అయితే ఫైన్షియర్స్ అందుకు అంగీకరించలేదని, అంతే కాకుండా తమిళ నాట అసెంబ్లీ ఎన్నిలు జరగనున్న కారణంగా రిలీజ్ వాయిదా వేయడం కష్టమని తెలియడంతో సంక్రాంతికే ఫిక్స్ అయ్యామన్నాడు. అంతే కాకుండా -జన నాయగన్-తో ఎలాంటి క్లాష్ ఉండకూడదని ఏకంగా విజయ్ మేనేజర్ జగదీష్‌కే ఫోన్ చేశాడట. -రెండు సినిమాల క్లాష్‌తో మీకు సమస్య ఉండకపోవచ్చు కానీ నాకు మాత్రం సమస్యే ఉంటుంది. -జన నాయగన్-ని విజయ్ సార్ చివరి సినిమాగా ప్రచారం చేస్తున్నారు. దయచేసి ఒక్కసారి ఆయన్ని అగడండి- రిలీజ్ డేట్ మార్చుకోండి అని శివ కార్తికేయన్ అడిగాడట.

# సీక్వెల్ గురించి నాగ్ అశ్విన్ ఏం చెబుతాడో?



ప్రభాస్ ప్రస్తుతం వరుసగా భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఓవైపు సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్, మరోవైపు హను రాఘవపూడితో ఫౌజి చిత్రీకరణల్లో ఉన్నాడు. ఫౌజి ఈ ఏడాది ఆగస్టులో విడుదలకు రావాల్సి ఉండగా, స్పిరిట్ ఏడాది అంతా నిరంతరాయంగా చిత్రీకరణలో ఉండనుంది. అయితే ప్రభాస్ నటించాల్సిన సీక్వెల్ సినిమాలు కల్కి 2, సలార్ 2 సంగతేంటి? అంటూ అభిమానులు ఎప్పుడూ ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఇవి రెండూ ప్రభాస్ కెరీర్ లోని బిగ్గెస్ట్ హిట్ చిత్రాల జాబితాలో చేరాయి. అందుకే సీక్వెల్స్ పైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ాశ్రీంశీ =ముఁ - విజయ్ కోసం శివకార్తికేయన్ అంత వరకు వెళ్లాడా? ఇలాంటి సమయంలో -కల్కి 2898 ఏడి- సీక్వెల్ ను నాగ్ అశ్విన్ ఈ ఫిబ్రవరిలో ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని కథనాలొస్తున్నాయి ఓవైపు స్పిరిట్ ని పూర్తి చేస్తూనే, -ఫౌజి- ఫైనల్ చిత్రీకరణలను ముగించి, అటుపై రిలీజ్ కి సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఇదే సమయంలో -కల్కి 2898 ఏడి- సీక్వెల్ షూట్ మొదలవుతుందా? అన్నదానిపై ఇంకా నాగ్ అశ్విన్ బృందం అధికారికంగా స్పందించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి ఇంకా కల్కి 2898 ఏడి కాస్టింగ్ గురించి ఎలాంటి వివరాలు వెల్లడి కాలేదు. దీపికా పదుకొణె సీక్వెల్ నుండి వైదొలిగాక కథానాయికగా ఎవరు నటిస్తారు? అన్నదానిపై స్పష్టత లేదు. ాశ్రీంశీ =ముఁ - 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు సీక్వెల్ లో దీపిక పాత్ర దైవిక రక్షకుడైన -కల్కి- తల్లిగా కనిపిస్తుంది. సుమతి లేదా సమ్-80 అనే ముఖ్యమైన పాత్ర సీక్వెల్ కథను నడిపించాల్సి ఉంది. ఇప్పుడు దీపిక స్థానంలోకి ఎవరు వస్తారు? అన్నది తెలియాల్సి ఉంది. మొదటి భాగంలో అశ్వత్థామ గర్భిణిగా ఉన్న దీపికను -ప్రాజెక్ట్ కె- చీకటి ఎజెండా నుండి రక్షించాడు. ఆ తర్వాత ప్రయాణం ఏమిటన్నది సీక్వెల్ లో చూడాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో కమల్ హాసన్ ప్రతినాయకుడి పాత్రలో తన విశ్వరూపాన్ని చూపించేందుకు సిద్ధమవుతున్నారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. -కల్కి 2898 ఏడి- సీక్వెల్ తో పాటు ప్రభాస్ కెరీర్ లో అత్యంత ముఖ్యమైన మరో సీక్వెల్ గురించిన అప్ డేట్ కూడా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందే ఈ సీక్వెల్ కి -సలార్ పార్ట్ 2: శౌర్యాంగ పర్వం- అనే టైటిల్ ని కూడా ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో డ్రాగన్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. 1000 కోట్లు ఈసారి పాజిబులే: నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన -కల్కి 2898 ాణ- 2024లో అతిపెద్ద హిట్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ సినిమా విడుదలై దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు కావస్తున్నా అభిమానుల్లో ఉత్సుకత అలానే ఉంది. రెండవ భాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి భాగం దాదాపు 800కోట్లు వసూలు చేయగా రెండో భాగం కచ్చితంగా 1000 కోట్లు అంతకుమించి వసూలు చేస్తుందని కూడా అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇటీవలి కాలంలో సీక్వెల్ సినిమాలు మినిమం 1000 కోట్లు ఆర్జిస్తున్నాయి. అందువల్ల కల్కి లాంటి క్రేజ్ ఉన్న సీక్వెల్ ఆ స్థాయి వసూళ్లను అందుకోవడం కష్టమేమీ కాదని కూడా అంచనా వేస్తున్నారు. కల్కి 2898 ఏడి సీక్వెల్ గురించి ఏదైనా కొత్త విషయం చెప్పేందుకు నాగ్ అశ్విన్ మీడియా ఎదుటకు వస్తారేమో వేచి చూడాలి.

# ఎట్టకేలకు బుట్టబొమ్మ షురూ చేసింది!




ముంబై బ్యూటీ పూజాహెగ్డే టాలీవుడ్ లో కంబ్యాక్ కోసం ఏడాదిన్నర కాలంగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ అవకాశాల్ని కాదని వెళ్లిన అమ్మడు తిరిగి కోలీవుడ్ కి వచ్చి మళ్లీ తెలుగు ప్రయత్నాలు మొదలు పెట్టినా? ఎవరూ ఛాన్స్ ఇవ్వలేదు. అప్పటి నుంచి తమిళ సినిమాలతోనే కాలం గడుపుతోంది. గత ఏడాది -దేవా-, -రెట్రో-, -కూలీ- సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చినా ఏ సినిమా సక్సెస్ ఇవ్వలేదు. ఈ క్రమంలోనే టాలీవుడ్ ప్రయత్నాలు చేసింది కానీ పలించలేదు. కానీ ఎట్టకేలకు ఓ హీరో, డైరెక్టర్ కరుణించాడు. దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న 41వ చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైంది. ాశ్రీంశీ =ముఁ - 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు ఈ సినిమాతో రవి నేలకుదిటి అనే కొత్త కుర్రాడు డైరెక్టర్ గా పరిచయమవుతున్నాడు. ఈ ఛాన్స్ కూడా ఎన్నో ప్రయత్నాల తర్వాత వచ్చింది. అయితే ఛాన్స్ ఇచ్చింది తెలుగు నటుడు కాదు. దుల్కార్ సల్మాన్ మలయాళం హీరో. తెలుగులో ఇప్పుడిప్పుడే ఫేమస్ అవుతున్నాడు. ఈ సినిమా కి పని చేస్తోన్న దర్శకుడు కూడా కొత్త వాడు. ఈ నేపథ్యంలో పూజాహెగ్డేకి ఛాన్స్ వచ్చింది. పూజా హెగ్డే మరో తెలుగు సినిమా చేస్తుందని కూడా పెద్దగా ప్రచారం జరగలేదు. మరి నాలుగేళ్ల తర్వాత నటిస్తోన్న ఈ సినిమా పూజాహెగ్డే కెరీర్ కి ఎంత వరకూ కలిసొస్తుందో చూడాలి. మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. అమ్మడు ఇప్పటికే మహేష్, ప్రభాస్, బన్నీ, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోలతో పని చేసింది. వాళ్లతో మళ్లీ ఛాన్సులు అన్నవి అంత సులభం కాదు. వాళ్లంతా పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నారు. దీంతో హీరోయిన్ల ఎంపిక విషయంలో దర్శకులు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న నటినే తీసుకుంటున్నారు. కానీ పూజాహెగ్డే బాలీవుడ్ కెరీర్ కూడా ఏమంత గొప్పగా సాగలేదు. బాలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసినా అవేవి కెరీర్ పరంగా కలిసి రాలేదు. నిజంగా అంత సక్సెస అందుకుంటే తిరిగి సౌత్ సినిమాలకు ఎందుకొస్తుంది? మరి ఇలాంటి ఫేజ్ లో కంబ్యాక్ అవుతోన్న బ్యూటీని కొత్త అవకాశాలతో ఎంత మంది ప్రోత్సహిస్తారో చూడాలి. ాశ్రీంశీ =ముఁ - ×హీూశ ఎత్తేయడానికి అసలు కారణం ఇదేనా? ఈ సంక్రాంతి కానుకగా తమిళ్ లో నటించిన జననాయగన్ తో ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఇందులో దళపతి విజయ్ కి ఓడీగా నటించింది. సినిమాపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. ఈ సినిమా విజయం సాధిస్తే కోలీవుడ్ లో బిజీ అయ్యే అవకాశాలున్నాయి. తమిళ్ లోనే హారర్ థ్రిల్లర్ -కాంచన 4- లోనూ నటిస్తోంది. ఇందులో అమ్మడు ఎలాంటి పాత్ర పోషిస్తుంది? అన్నది క్లారిటీ రావాలి. అలాగే హై జవానీతో ఇష్క్ హోనా హై అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాలన్నీ బుట్టబొమ్మకు ఎలాంటి కెరీర్ ని నిర్దేశిస్తాయి? అన్నది చూడాలి.



దళపతి విజయ్ నటించిన చివరి మూవీ -జన నాయగన్-. రాజకీయాల్లోకి అరంగేట్రం చేసి సినిమాలకు గుడ్ బై చెప్పడానికి విజయ్ అన్ని రకాలుగా సిద్ధమైన నేపథ్యంలో చేసిన సినిమా ఇది. -ఖాకీ-, నేర్కొండ పార్వై, వలిమై వంటి సినిమాలు అందించి దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న హెచ్. వినోద్ డైరెక్టర్. విజయ్ రాజకీయ అరంభానికి దిగుతున్న తరుణంలో విడుదలవుతున్న ఈ సినిమాపై సహజంగానే అందిరిలోనూ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ట్రైలర్ రిలీజ్‌తో అందరి డౌట్‌లకు ఫుల్ క్లారిటీ వచ్చేసింది. ాశ్రీంశీ =ముఁ - 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు ముందు నుంచి ఇది నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడిల కాంబినేషన్‌లో రూపొందిన -భగవంత్ కేసరి-కి రీమేక్ అని ప్రచారం జరగుతూ వస్తోంది. అయితే దీనిపై దర్శకుడు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు సరికదా, ఇది పూర్తిగా విజయ్ సినిమా అంటూ గొప్పలు చెప్పాడు. అనిల్ రావిపూడి కూడా తెలిసే ఈ విషయాన్ని దాచి హెచ్. వినోద్ తరహాలోనే స్పందించాడు. ఒక విధంగా ట్రైలర్ రిలీజ్ వరకు హైడెన్సిక్ గేమ్ ఆడారు. అయితే ట్రైలర్‌తో ఇది -భగవంత్ కేసరి- రీమేక్ అని క్లారిటీ వచ్చేసింది. అయితే సగం మాత్రమే దీని నుంచి తీసుకున్నారని స్పష్టమైంది. మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. ప్రస్తుతం రీమేక్ సినిమాలంటే ప్రేక్షకులు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించడం లేదు. ఈ విషయం తెలిసి కూడా మెగాస్టార్ -లూసీఫర్-ని -గాడ్ ఫాదర్-గా రిమేక్ చేయించి చేతులు కాల్చుకున్నారు. -జన నాయగన్- విషయంలోనూ ఇదే మిస్టేక్ జరిగినట్టుగా కనిపిస్తోంది. -భగవంత్ కేసరి- స్టోరీని యదా తదంగా తీసుకున్నా కొంత వరకు బాగుండేదేమో..బాలయ్య క్యారెక్టర్‌ని విజయ్ ఎంత స్టైలిష్‌గా చేశాడా? అని ప్రేక్షకులు, అభిమానులు ఆసక్తిగా చూసేవారేమో?.. కానీ ఈ రీమేక్ విషయంలో అది జరగలేదు. ఎత్తేయడానికి అసలు కారణం ఇదేనా? -భగవంత్ కేసరి- కథని సగం వరకు మాత్రమే తీసుకుని మిగతా సగం కొత్తగా రాసుకున్నారు. దీంతో -జన నాయగన్- సగం వండి వదిలేసిన వంటగా మారే అవకాశం కనిపిస్తోంది. అనిరుధ్ మ్యూజిక్ కానీ, విజయ్ మెరుపులు కానీ, వినోద్ టేకింగ్ గానీ చాలా ప్రెడిక్టెబుల్‌గా ఉంది. ట్రైలర్ చూసిన తరువాత విజయ్ అభిమానులు కూడా అంటున్న మాట దళపతి ఏరి కోరి చివరి సినిమా కోసం ఇలాంటి మిస్టేక్ ఎందుకు చేశాడు? అని. ఓ స్టార్ హీరో సినిమాలకు గుడ్‌బై చెబుతున్న వేళ ప్రేక్షకులు, ఓటీటీ లవర్స్ చూసి అరిగిపోయిన కథని రీమేక్‌గా ఎంచుకోవడం ఏంటని, ఇంత బ్లండర్ మిస్టేక్‌ని విజయ్ ఎందుకు చేశాడో అర్థం కావడం లేదని అభిమానులు వాపోతున్నారట. ాశ్రీంశీ =ముఁ - పవన్ ‘దేఖ్లేంగే సాలా‘.. ఖ్రా రీక్రియేషన్ అదుర్స్.. విజయ్ తలుచుకుంటే స్టార్ డైరెక్టర్లు క్యూ కడతారు. కొత్త కొత్త కథలని సిద్ధం చేసి విజయ్‌ని మరింత పవర్‌ఫుల్గా ప్రజెంట్ చేస్తారు. ఆ విషయాన్ని విజయ్ ఎందుకు మర్చిపోయాడు?.. ఎలా ఆ లాజిక్‌ని మిస్సయ్యాడు? అని ట్రైలర్ చూసిన అభిమానులు, సినీ లవర్స్ లబోదిబో మంటున్నారు. ఫేర్‌వెల్ మూవీ మెమరబుల్ గా ఉంటాలని భావిస్తే ఇలాంటి రీమేక్‌ని ఎంచుకుని దళపతి షాక్ ఇచ్చాడని, ఇది అస్సలు ఊహించలేదని, ఈ విషయాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామని అభిమానులు నెట్టింట ఫీలవుతున్నారట.



# వైబ్ ఉంది బేబీ.. వైబ్ ఉందిలే..!



పాపులర్ హీరోయిన్ మాలవిక మోహనన్ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ లో ఒక ప్రత్యేకమైన ఫోటోను షేర్ చేసింది. ఆ ఫోటోకు ఆమె “సష్ఘ్’ర్ ష్ట్రవ జఱఎవ” అనే చిన్న క్యాప్షన్ ఇచ్చింది. క్యాప్షన్ కి తగ్గట్టుగానే ఈ ఫోటోతో అందరికీ వైబ్ ఇచ్చింది ఈ హీరోయిన్. సముద్ర తీరంల..వెనుక పాత రాతి కట్టడాలతో నిలబడి ఉన్న మాలవిక ఫోటో చాలా ఎనర్జీతో కనిపిస్తోంది. ఈ ఫోటో బయటకు వచ్చిన కొద్ది సేపటికే సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మాలవిక లుక్, బ్యాక్‌గ్రౌండ్, ఆమె స్టైల్ అన్నీ కలసి ఒక పాజిటివ్ వైబ్‌ను క్రియేట్ చేశాయని.. ఆమె అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. విజయ్ కోసం శివకార్తికేయన్ అంత వరకు వెళ్లాడా? సినిమాల విషయానికి వస్తే.. మాలవిక ప్రస్తుతం తన రాబోయే తెలుగు సినిమా ది రాజా సాబ్ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. ఈ సినిమాలో ఆమె ప్రభాస్ సరసన నటిస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 9న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. పెద్ద స్టార్‌తో తొలి తెలుగు సినిమా కావడంతో ఈ చిత్రంపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఈ హీరోయిన్.. ఈ సినిమా వరకు వచ్చిన తన ప్రయాణం గురించి.. మాలవిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. ఒకప్పుడు తాను సాలార్ సినిమాలో నటించే అవకాశం వచ్చిందని.. సినిమా మాస్టర్ విడుదలైన తర్వాత, దర్శకుడు ప్రశాంత్ నీల్ తనను కలవాలని కోరినట్లు ఆమె గుర్తుచేసుకుంది. అందుకోసమే ఆమె ఆమె బెంగళూరుకు వెళ్లిందంట. 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు అక్కడ ప్రశాంత్ నీల్ స్వయంగా ఆమె ఫోటోలు కూడా తీసుకున్నారంట. ఆమె ఇండియన్ లుక్‌లో, వెస్ట్రన్ లుక్‌లో ఎలా కనిపిస్తుందో తెలుసుకోవడానికే ఆ ఫోటోలు తీశారని మాలవిక చెప్పింది. ఇక ఆ మీటింగ్ తో తనకు తప్పకుండా ఆ సినిమా ఆఫర్ వస్తుంది అని అనుకున్నట్లు తెలిపింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం కథకు రాలేద.. అప్పుడు తాను చాలా నిరాశకు గురయ్యానని మాలవిక చెప్పింది. ప్రభాస్‌తో పని చేసే అవకాశం అందరికీ రావని..అలాంటి ఛాన్స్ మిస్ కావడం బాధగా అనిపించిందని ఆమె వెల్లడించింది. ాశ్రీంశీ =ముఁ - మీా+ మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. కొంతకాలం పాటు ఆ విషయం తన మనసులోనే ఉంది పోయిందని..అయితే, కొన్ని నెలల తర్వాత ఆమెకు మరో ఫోన్ కాల్ వచ్చిందని. ఈసారి కూడా ప్రభాస్ సినిమా కోసమే అని తెలియడంతో చాలా సంతోషపడ్డాను అని తెలిపింది. మొదట ఆ ఫోన్ కాల్ వచ్చింది సలార్ సినిమా కోసమే అని అనుకున్నాను అని.. కానీ ఆ ఫోన్ కాల్ వచ్చింది ది రాజా సాబ్ సినిమా కోసమని మళ్లీ తెలిసిందని చెప్పుకొచ్చింది. “అప్పుడే అన్నీ ఒక కారణంతోనే జరుగుతాయని అనిపించింది. తెలుగు సినిమా ఎంట్రీ ప్రభాస్‌తోనే జరగాలని విధి రాసి పెట్టింది,” అంటే చెప్పుకొచ్చింది ఈ హీరోయిన్.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com